

TGTEL/25/A1713

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక :236 | పేజీలు : 14 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శనివారం 5 సెప్టెంబర్ 2026 | వెల : 4/-

## ఒవైసీ సోదరులు దేశ భక్తులు ఎలా అవుతారు..?



- భాజపా తెలంగాణ అధ్యక్షుడు రామచందర్ రావు
- 'వందేమాతరం ఆలపించని వారు దేశభక్తులు ఎలా అవుతారో ముఖ్యమంత్రి చెప్పాలి
- అసలు దేశభక్తి సర్టిఫికెట్ ఇవ్వడానికి రేవంత్‌రెడ్డి ఎవరు?
- అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీకి మద్దతునిచ్చే అసదుద్దీన్ ఒవైసీ.. కొత్తగా రేవంత్ రెడ్డికి మద్దతు ఇస్తున్నాం అనడం విడ్డూరంగా ఉంది.

హైదరాబాద్

ఒవైసీ సోదరులు దేశ భక్తులు ఎలా అవుతారని సీఎం రేవంత్ రెడ్డిని భాజపా తెలంగాణ అధ్యక్షుడు రామచందర్ రావు ప్రశ్నించారు. భాజపా జాతీయ కోఆర్డినేటర్‌గా నియమితులైన విష్ణువర్ధన్ రెడ్డి ఆత్మీయ సత్కార సభకు రామ చందర్ రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. "వందేమాతరం ఆలపించని వారు దేశభక్తులు ఎలా అవుతారో ముఖ్యమంత్రి చెప్పాలి. అసలు దేశభక్తి సర్టిఫికెట్ ఇవ్వడానికి రేవంత్‌రెడ్డి ఎవరు? అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీకి మద్దతునిచ్చే అసదుద్దీన్ ఒవైసీ.. కొత్తగా రేవంత్ రెడ్డికి మద్దతు ఇస్తున్నాం అనడం విడ్డూరంగా ఉంది. - మిగతా3లో



## జంతర్ మంతర్ నిరసనకారులపై పోలీసుల దాడి బాధాకరం

- సుప్రీంకోర్టు జడ్జి
- జంతర్ మంతర్ ఘటనపై సుప్రీంకోర్టు జడ్జి భుయాన్ స్పందన
- పోలీసుల చర్యలు దిగ్భ్రాంతి కలిగించాయని వ్యాఖ్య
- 'నిరసనకారులు, ప్రదర్శనకారులపై పోలీస్ యువ అధికారులు దాడి చేయడం బాధాకరమైన విషయం

# నిర్మాణాల నాణ్యతలో రాజీపడొద్దు

- కొడంగల్‌లో పలు అభివృద్ధి పనులు పరిశీలించిన సీఎం
- కొడంగల్ నియోజకవర్గంలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన
- మద్దూరులో, హకీంపేట, దౌల్తాబాద్‌లలో అభివృద్ధి పనుల పరిశీలన
- భవిష్యత్ అవసరాల దృష్ట్యా నిర్మాణాలు ఉండాలని సూచించిన సీఎం



హైదరాబాద్

కొడంగల్‌ను అభివృద్ధి బాట పట్టించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆ దిశగా ముందుకెళ్తున్నారు. అధికారులతో నిరంతర పర్యవేక్షణతో పాటు సీఎం సైతం వరుస పర్యటనలతో పనుల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. మొదట నారాయణపేట జిల్లా మద్దూరు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి నిర్మాణంలో ఉన్న డిగ్రీ కళాశాలను పరిశీలించారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా నిర్మాణాలు ఉండాలని అధికారులకు సూచించారు. నిర్ణీత గడువులోగా భవన నిర్మాణం పూర్తి చేయాలన్నారు. అక్కడి నుంచి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను పరిశీలించిన ముఖ్యమంత్రి నిర్మాణం - మిగతా3లో

## విద్యుత్ ఉత్పత్తి కోసమే నీటిని విడుదల చేయొద్దు


- జలాశయాల్లో తగినంత నీళ్లు లేవు, పొదుపుగా వాడుకోండి
- తెలుగు రాష్ట్రాలకు కేఆర్ఎంబీ సూచన
- పోతిరెడ్డిపాడు నుంచి నీటి విడుదల నియంత్రించాలన్న కేఆర్ఎంబీ
- రెండు రాష్ట్రాల తాగునీటి అవసరాలను పరిగణలోకి తీసుకోవాలన్న కేఆర్ఎం




## నేపాల్ వరద బాధితులకు అండగా కేంద్రం



- మృతదేహాల గుర్తింపునకు డీఎన్ఏ పరీక్షల సాయం
- నేపాల్ వరదల్లో గల్లంతైన వారి కోసం భారత్ కీలక నిర్ణయం
- బాధితుల సమీప బంధువులకు ఉచితంగా డీఎన్ఏ ప్రొఫైలింగ్
- కేంద్ర, రాష్ట్ర ఫోరెన్సిక్ ల్యాబ్‌ల సేవలు అందుబాటులోకి
- గుర్తుతెలియని మృతదేహాలతో డీఎన్ఏ సరిపోల్చే అవకాశం



## జీఎస్ఎల్వీ-ఎఫ్17 రాకెట్ ప్రయోగం విజయవంతం

- జియోసింక్రోనస్ కక్ష్యలోకి దేశ మొట్టమొదటి ఇమేజింగ్ శాటిలైట్
- ఈవోఎస్-05 ఉపగ్రహాన్ని నింగిలోకి ప్రవేశపెట్టిన జీఎస్ఎల్వీ-ఎఫ్17 రాకెట్
- ఈవోఎస్-05ను జియోసింక్రోనస్ కక్ష్యలోకి ప్రవేశపెట్టిన ఇస్రో
- శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం రెండో లాంచ్ ప్యాడ్ నుంచి ప్రయోగం

# మంత్రుల్లో కొత్త టెన్షన్!

- మంత్రిమండలి మార్పులు, చేర్పులపై ఉత్కంఠ
- మరోసారి ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ అధిష్ఠానంతో చర్చించనున్నట్లు సమాచారం
- జరగబోయేది కేబినెట్ విస్తరణా? శాఖల మార్పులా? లేదంటే మొత్తం ప్రక్షాళనా?
- కొండా సురేఖ బర్తరఫ్ నేపథ్యంలో కాంగ్రెస్ రాజకీయం మరింత వేడెక్కింది.
- కొందరు మంత్రుల శాఖలు మార్చే అవకాశం ఉందన్న ప్రచారం జోరందుకుంది.



హైదరాబాద్

తెలంగాణ మంత్రిమండలి మార్పులు, చేర్పులపై ఉత్కంఠ కొనసాగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ అధిష్ఠానంతో చర్చించనున్నట్లు సమాచారం. దీంతో జరగబోయేది కేబినెట్ విస్తరణా? శాఖల మార్పులా? లేదంటే మొత్తం ప్రక్షాళనా? అనే ఉత్కంఠ మొదలైంది. ఏ క్షణం ఏం జరుగుతుందోననే టెన్షన్‌లో ఇటు మంత్రులు.. అటు ఆశావహులు కనిపిస్తున్నారు. కొండా సురేఖ బర్తరఫ్ నేపథ్యంలో కాంగ్రెస్ రాజకీయం మరింత వేడెక్కింది. ఈ ఎపిసోడ్‌పై మూడ్ ఆఫ్ ఎమ్మెల్యేల నివేదికకు సీఎం రేవంత్ - మిగతా3లో



## ఢిల్లీని ముంచెత్తిన కుండపోత వర్షం..

- జలదిగ్బంధంలో ఎయిర్‌పోర్ట్
- దేశ రాజధానిలో భారీ వర్షపాతం నమోదు
- విమాన సేవలకు తీవ్ర అంతరాయం, 400కు పైగా ఫ్లైట్స్ ఆలస్యం
- 9 విమానాలను జైపూర్, లక్నో, అహ్మదాబాద్‌కు దారి మళ్లింపు
- ప్రయాణికులకు హెచ్చరికలు జారీ చేసిన ఇండిగో, ఎయిర్ ఇండియా
- ఢిల్లీకి రెడ్ అలర్ట్ ప్రకటించిన భారత వాతావరణ శాఖ

# నేపాల్ వరద బాధితులకు అండగా కేంద్రం

నేపాల్‌ను అతలాకుతలం చేసిన ఆకస్మిక వరద ఊళ్లకు ఊళ్లను ఊడ్చేసింది. ఈ పెను విపత్తులో భారతీయులు కూడా మరణించారు. ఈ క్రమంలో తమ ఆత్మీయుల జాడ తెలియక దేశంలోని అనేక కుటుంబాలు కన్నీరుమున్నీరవుతున్నాయి. బురద, శిథిలాల నుంచి వెలికితీస్తున్న మృతదేహాలను గుర్తించడం నేపాల్ అధికారులకు పెద్ద సవాల్‌గా మారిన తరుణంలో కేంద్రం? కీలక నిర్ణయం తీసుకుంది. గల్లంతు అయిన వారి ఆచూకీ కోసం, దొరికిన మృతదేహాల గుర్తింపు కోసం సాయం చేయాలని కేంద్ర విదేశాంగ శాఖ నిర్ణయించింది. వరదల్లో చనిపోయిన వారి మృతదేహాలను గుర్తించేందుకు డీఎన్‌ఏ పరీక్షలు కీలకంగా మారాయి.

దేశంలోని కేంద్ర, రాష్ట్ర స్థాయి ఫోరెన్సిక్ ల్యాబ్‌ల ద్వారా డీఎన్‌ఏ ప్రొఫైలింగ్ సేవలను ఉచితంగా అందుబాటులోకి తెస్తున్నట్లు ఎంఈఏ పేర్కొంది. నేపాల్‌లో గల్లంతైన వారి బంధువులు అంటే తండ్రి, తల్లి, కుమారుడు, కుమార్తె లేదా తోబుట్టువులు ప్రస్తుతం భారత్?లో నివసిస్తుంటే, వారు ఈ సేవలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపింది. సమీప బంధువుల నుంచి డీఎన్?ఏ నమూనాలను సేకరించి, వాటి ఆధారంగా డీఎన్‌ఏ ప్రొఫైల్‌ను సిద్ధం చేయాలని వెల్లడించింది. అలా నేపాల్లో గుర్తుతెలియని మృతదేహాలను డీఎన్‌ఏతో పోల్చడం ద్వారా వారి గుర్తింపు నిర్ధారించే అవకాశం ఉంటుందని స్పష్టం చేసింది.

**ఫోరెన్సిక్ ల్యాబ్‌ల సేవలు**

ఈ డీఎన్‌ఏ ప్రొఫైలింగ్ కోసం దేశంలోని వివిధ ఫోరెన్సిక్ సంస్థల సేవలను కేంద్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీస్ (సీఎఫ్?ఎస్?ఎల్?), స్టేట్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీస్ (ఎస్?ఎఫ్?ఎస్?ఎల్?), నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీ (ఎన్?ఎఫ్?ఎస్?యూ) ప్రయోగశాలల్లో ఈ సేవలు పొందవచ్చని విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అలాగే డీఎన్‌ఏ ప్రొఫైలింగ్ సామర్థ్యం కలిగిన ఎన్?ఏబీఎల్? గుర్తింపు పొందిన ప్రయోగశాలల్లోనూ ఈ పరీక్షలు నిర్వహించవచ్చని తెలిపింది. వరదల్లో గల్లంతైన తమ కుటుంబ సభ్యుల ఆచూకీ కోసం ఎదురుచూస్తున్న వారికి ఈ సదుపాయం ఎంతో ఉపయోగపడనుంది.



**ఆటోసోమల్ ఎస్‌టీఆర్ డీఎన్‌ఏ ప్రొఫైలింగ్**

నేపాల్ పోలీసుల సూచనల మేరకు, అక్కడ అమలులో ఉన్న నిబంధనలకు అనుగుణంగా 'ఆటోసోమల్ ఎస్‌టీఆర్ డీఎన్‌ఏ ప్రొఫైలింగ్' విధానాన్ని ఇక్కడ అనుసరిస్తున్నారు. దీని ద్వారా తీసిన ప్రొఫైల్స్ అత్యంత కచ్చితమైన ఫలితాలను ఇస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఈ మొత్తం ప్రక్రియను సులువు చేయడానికి, ఏవైనా సందేహాలుంటే నివృత్తి చేయడానికి నేపాల్ ప్రభుత్వం ప్రత్యేకంగా ం977 9841 6160 95 హెల్ప్‌లైన్ నంబర్‌ను అందుబాటులో ఉంచింది.

భారత్‌లోని ల్యాబ్‌లలో రూపొందించిన డీఎన్‌ఏ ప్రొఫైల్స్‌ను, నేపాల్ అధికారులు కోరిన విధంగా ఎఱఖఎశీఎఱంఏఅవజూఖశ్రీజూశీశ్రీఱషెవ.స్త్రశీజ.అజూ ఈమెయిల్ ఐడీకి పంపాల్సి ఉంటుంది. అక్కడ లభ్యమైన మృతదేహాల డీఎన్‌ఏ నమూనాలతో వీటిని సరిపోల్చి చూస్తారు. అలాగే, నేపాల్?లోని భారత రాయబార కార్యాలయం ఈ మొత్తం ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తుంది. డీఎన్‌ఏ ప్రొఫైల్ కాపీని ఈమెయిల్‌కు కూడా పంపాలని ఎంఈఏ స్పష్టం చేసింది.

**1,259కు చేరిన మృతుల సంఖ్య**


ఇదిలా ఉండగా నేపాల్‌లో గత వారం సంభవించిన ఆకస్మిక వరదల కారణంగా మృతుల సంఖ్య భారీగా పెరిగింది. ప్రభావిత ప్రాంతాల నుంచి సహాయక బృందాలు మరిన్ని మృతదేహాలను వెలికితీస్తుండటంతో, మృతుల సంఖ్య కనీసం 1,259కు చేరినట్లు నేపాల్ అధికారులు తెలిపారు. అత్యవసర సహాయక బృందాలు ఇప్పటివరకు 12 వేల మందికిపైగా ప్రజలను రక్షించినట్లు సమాచారం. అయినప్పటికీ గాలింపు, సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి. సుమారు 5 వేల మంది ఆచూకీ ఇప్పటికీ తెలియలేదు.

# జీఎస్‌ఎల్‌వీ-ఎఫ్17 రాకెట్ ప్రయోగం విజయవంతం

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ-ఇస్రో అద్భుత విజయాన్ని నమోదు చేసింది. శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి ఇస్రో ప్రయోగించిన జీఎస్ఎల్వీ-ఎఫ్17 రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. దేశంలోనే తొలిసారి జియో-ఆర్బిట్ కోసం ఉద్దేశించిన అత్యాధునిక ఎర్త్ అబ్జర్వేషన్ ఉపగ్రహం ఈవోఎస్-05ను కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. వ్యవసాయం, విపత్తు నిర్వహణ వంటి రంగాల్లో రియల్ టైమ్ ఇమేజరీ అందించడంలో ఈ ఉపగ్రహం ఎంతో కీలకం కానుంది.

రెండో లాంచ్ ప్యాడ్ నుంచి వేకువజామున 2గంటల 55నిమిషాలకు జీఎస్‌ఎల్‌వీ-ఎఫ్17 రాకెట్ అత్యాధునిక భూ పరిశీలన ఉపగ్రహం ఈవోఎస్-05ను నింగిలోకి మోసుకెళ్లింది. సబ్-జియోసింక్రనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టింది. సుమారు 8నెలల విరామం తర్వాత ఇస్రో ఈ మిషన్‌ను చేపట్టింది. జీఎస్‌ఎల్‌వీ సిరీస్‌లో ఇది 19వ రాకెట్ ప్రయోగం. 2,268 కిలోల బరువు ఉన్న ఈవోఎస్-05 ఉపగ్రహం సరిహద్దు ప్రాంతాలను వేగంగా, స్పష్టంగా కెమెరాలతో పరిశీలించనుంది. తుపానులు వరదలు, భూకంపాలను నిమిషాల వ్యవధిలోనే గుర్తించనుంది. ప్రకృతి విపత్తులపై ముందస్తు హెచ్చరికలను జారీ చేయనుంది. పంటల ఆరోగ్యం, భూ వినియోగంలో మార్పులను పరిశీలించనుంది. దేశ రక్షణరంగంలో ఈ ఉపగ్రహం కీలకం కానుంది. సరిహద్దుల సమాచారాన్ని రియల్ టైమ్‌లో సేకరించనుంది.

వరుసగా ఎదురైన వైఫల్యాల తర్వాత ఇస్రో సాధించిన ఈ విజయం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. ఇప్పటివరకు చేపట్టిన 18 ప్రయోగాల్లో ఈ రాకెట్ 6సార్లు పూర్తిస్థాయి విజయాన్ని నమోదుచేయలేకపోయింది. 2021లో మిషన్ ప్రయోగం 307సెకన్ల తర్వాత క్రయోజెనిక్ అప్పర్ స్టేజ్‌లో తలెత్తిన సాంకేతిక లోపంతో విఫలమైంది. దానికి ప్రత్యామ్నాయంగా ఈ మిషన్‌ను విజయవంతంగా చేపట్టారు. అంతకుముందు ఈ ఏడాది జనవరి 12న 16ఉపగ్రహాలతో ప్రయోగించిన ూూూం-జ62 రాకెట్ కీలకమైన మూడోదశలో తలెత్తిన లోపం కారణంగా నిర్దేశిత కక్ష్యలోకి చేరలేకపోయింది. 2025 మే నెలలో చేసిన ూూూం-జ 61 ప్రయోగం కూడా మోటార్ కేస్‌లో ప్రెజర్ సమస్యల వల్ల సక్సెస్ కాలేదు. ఈ నేపథ్యంలో ఇస్రో సుదీర్ఘ విరామం తర్వాత +ూూం-ఖీ17 రాకెట్ ప్రయోగం విజయవంతం



చేసింది.

**తొలి మానవరహిత మిషన్‌ను ఈ ఆర్థిక సంవత్సరంలోనే**

మరోవైపు ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్ ప్రాజెక్టులో భాగంగా తొలి మానవరహిత మిషన్‌ను ఈ ఆర్థిక సంవత్సరంలోనే ప్రయోగించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఇస్రో ఛైర్మన్ ఎ.నారాయణన్ వెల్లడించారు. దీనికోసం వివిధ పరిశ్రమలు, ఇతర సంస్థలతో కలిసి ఇస్రో బృందం అత్యంత ప్రణాళికాబద్ధంగా, ముమ్మరంగా పనిచేస్తోందని తెలిపారు. ఈఓఎస్-05 ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టాక ఇస్రో ఛైర్మన్ శాస్త్రవేత్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఈఓఎస్-05 ప్రయోగం ద్వారా ఇస్రో తొలి విజయాన్ని నమోదు చేసిందని పేర్కొన్న ఆయన, కష్టానికి దక్కే ప్రతిఫలం మరింత కష్టపడటమేనని ఉద్ఘాటించారు. దేశ బహుళ అవసరాల నిమిత్తం భూమిని నిశితంగా పరిశీలించేందుకు 36,000 కి.మీ.లు జియో సింక్రనస్ ప్లాట్‌ఫారమ్‌లో ఉంచుతున్న మొట్టమొదటి ఉపగ్రహం ఇదే కావడం విశేషమని అన్నారు.

"ఈ ఏడాది మేం మరో 6ప్రయోగాలను లక్ష్యంగా పెట్టుకున్నాం. అలాగే ఎన్‌వీఎస్-03 నావిగేషన్ ఉపగ్రహ ప్రయోగాన్ని కూడా చేపట్టాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. దీనితోపాటు ఇదే క్యాలెండర్ సంవత్సరంలో గగన్‌యాన్ మానవరహిత వాహకనౌక ప్రయోగాన్ని పూర్తి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. ప్రధానమంత్రి మార్గదర్శకత్వంలో ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తంగా 6ప్రయోగాలను లక్ష్యంగా పెట్టుకున్నాం."

**ఇస్రో శాస్త్రవేత్తలకు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ అభినందనలు**

జీఎస్‌ఎల్‌వీ-ఎఫ్17 రాకెట్ ద్వారా ఈఓఎస్-05 ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించడంపై కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ 'ఎక్స్' వేదికగా ఇస్రో బృందానికి అభినందనలు తెలిపారు. 'అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన మరో అతిపెద్ద పేలోడ్ ఇది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో భారతదేశ అంతరిక్ష సామర్థ్యాలు సరికొత్త శిఖరాలకు చేరుకుంటున్నాయి. ప్రపంచ అంతరిక్ష శక్తిగా మన దేశం బలపడుతోంది' అని ఎక్స్‌లో రాసుకొచ్చారు.

# ఇండిగో విమానానికి తప్పిన పెను ప్రమాదం

శ్రీనగర్ విమానాశ్రయంలో ఒక ఇండిగో విమానానికి పెను ప్రమాదం తప్పింది. ఆరో నంబరు బే పై విమానాన్ని పార్కింగ్ చేస్తుండగా అది ప్రమాదవశాత్తూ ఒక సాంకేతిక స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అదృష్టవశాత్తూ విమానంలోని ప్రయాణికులకు, సిబ్బందికి ఎలాంటి గాయాలు కాలేదు. అయితే విమానం ముందు భాగం దెబ్బతిన్నట్లు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ూూ×) తెలిపింది. ఆ విమానం ఈ ఉదయం ముంబయి నుంచి శ్రీనగర్‌కు ప్రయాణించినట్లు పేర్కొంది. ఈ ఘటన తర్వాత విమానం మాన్యువల్ మెట్లపై నుంచి ప్రయాణికులను విమానాశ్రయ సిబ్బంది సురక్షితంగా కిందకు దించారు. అనంతరం విమానాశ్రయంలో విమాన రాకపోకలను అనుమతించారు. ఈ ఘటనపై ఇంకా విచారణ జరుగుతోందని, ప్రమాద కారణాలను విశ్లేషిస్తున్నట్లు ఏఏఐ వెల్లడించింది. "2026 సెప్టెంబర్ 4న నవీ ముంబయి నుంచి శ్రీనగర్‌కు వెళ్తున్న ఇండిగో విమానం 6జు 225 శ్రీనగర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ అయిన తర్వాత పార్కింగ్ సమయంలో ఒక స్తంభాన్ని ఢీకొట్టింది. ఇందులో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. ప్రయాణికులు, సిబ్బంది అందరూ సురక్షితంగా విమానం నుంచి దిగిపోయారు. నిర్దేశిత నిబంధనల ప్రకారం సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం అందించాం. ఈ విషయంపై దర్యాప్తు చేపట్టాం. అవసరమైన మరమ్మతుల కోసం విమానాన్ని నిలిపివేశాం. అవసరమైన అనుమతులు పొందిన తర్వాత కార్యకలాపాలను తిరిగి ప్రారంభిస్తాం." అని ప్రతినిధి తెలిపారు. షెడ్యూల్ ప్రకారమే విమానాల రాకపోకలు కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రయాణీకులం దరికీ సురక్షితమైన, భద్రమైన, సమర్థమంతమైన కార్యకలాపాలను అందించడానికి శ్రీనగర్ విమానాశ్రయం కట్టుబడి ఉందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అంతకుముందు మంగళవారం గాల్లో ఉన్న సమయంలో ఇండిగో విమానం ఇంజిన్‌లో సమస్య తలెత్తింది. ఫలితంగా గోవా నుంచి దిల్లీ బయలుదేరిన విమానాన్ని అత్యవసర ల్యాండింగ్ చేశారు. ఆ సమయంలో విమానంలో 220 మంది ప్రయాణికులు ఉన్నారు. ఉదయం 9:16 గంటలకు ఇండిగో విమానం గోవా నుంచి దిల్లీ వెళు_న్న సమయంలో ఓ ఇంజిన్‌లో సమస్య తలెత్తినట్లు గుర్తించిన పైలట్లు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ూుజ)కు సమాచారం ఇచ్చారు. దీంతో గోవా ఎయిర్‌పోర్టులో అధికారులు అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. విమానాన్ని వెనక్కి మళ్లించిన పైలట్లు విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ చేశారు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం మరో విమానంలో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చారు.

ఇదిలా ఉండగా, ఆగస్టు 31న సౌదీ అరేబియాలోని దమామ్ నుంచి దిల్లీకి వస్తున్న ఎయిర్?ఇండియా విమానం అహ్మదాబాద్‌లో అత్యవసరంగా దిగింది. విమానంలో బాంబు ఉందంటూ రాసి ఉన్న ఓ టిష్యూ పేపర్‌ను విమాన సిబ్బంది గుర్తించారు. దీంతో అప్రమత్తమైన పైలట్లు విమానాన్ని అహ్మదాబాద్‌కు మళ్లించారు. ఆ సమయంలో విమానంలో 32 మంది ఉన్నారు. భద్రతా సంస్థలు విమానాన్ని తనిఖీ చేశాయని, అనుమానాస్పదంగా ఏమీ కనిపించలేదని పోలీసులు తెలిపారు. తాజాగా దీనిపై ఎయిర్ఇండియా ఎక్స్?ప్రెస్? గురువారం ప్రకటన విడుదల చేసింది. విమానానికి సంబంధించిన భద్రతాపరమైన సంఘటనపై చట్ట అమలు సంస్థలు దర్యాప్తు చేస్తున్నాయని తెలిపింది. ఈ దర్యాప్తులో సంబంధిత సంస్థలకు తాము పూర్తి సహకారం అందిస్తున్నామని చెప్పింది. ప్రయాణికులు, సిబ్బంది, కార్యకలాపాల భద్రతకు భంగం కలిగించే అవకాశం ఉన్న ఎలాంటి ప్రవర్తననైనా ఖండిస్తున్నామని పేర్కొంది. "మేము చేసిన ఫిర్యాదు మేరకు 2026 ఆగస్టు 31న దమ్మామ్ నుంచి దిల్లీకి వెళ్తున్న మా విమానానికి సంబంధించిన భద్రతా పరమైన ఘటనపై భద్రతా సంస్థలు దర్యాప్తు చేస్తున్నారు.

## ఢిల్లీని ముంచెత్తిన కుండపోత వర్షం..



దేశ రాజధాని ఢిల్లీని శుక్రవారం భారీ వర్షం ముంచెత్తింది. ఈ కుండపోత వర్షం కారణంగా ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం జలమయమైంది. దీంతో విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వందలాది విమానాలు ఆలస్యంగా నడుస్తుండగా, పలు విమానాలను ఇతర నగరాలకు దారి మళ్లించారు. వివరాల్లోకి వెళితే, శుక్రవారం మధ్యాహ్నం నుంచి ఢిల్లీలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో ఎయిర్‌పోర్ట్ ప్రాంగణంలోని పలు ప్రాంతాలు నీటితో నిండిపోయాయి. ఈ ప్రభావంతో మధ్యాహ్నం 3:30 నుంచి 4:30 గంటల మధ్యలో దాదాపు తొమ్మిది విమానాలను దారి మళ్లించారు. వీటిలో నాలుగు విమానాలను జైపూర్‌కు, మరో నాలుగు లక్నోకు, ఒకటి అహ్మదాబాద్‌కు మళ్లించినట్లు అధికారులు తెలిపారు. ఫ్లైట్‌రాడార్24 డేటా ప్రకారం, 400కు పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. దేశంలోనే అత్యంత రద్దీగా ఉండే ఈ విమానాశ్రయంలో రోజుకు 1,300కు పైగా విమానాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ప్రతికూల వాతావరణం కారణంగా ఢిల్లీ విమాన సర్వీసులపై ప్రభావం పడిందని ఇండిగో, ఎయిర్ ఇండియా సంస్థలు వేర్వేరుగా ప్రకటించాయి. ప్రయాణికులు ఎయిర్‌పోర్ట్‌కు బయలుదేరే ముందు తమ ఫ్లైట్ స్టేటస్‌ను తప్పనిసరిగా చెక్ చేసుకోవాలని సూచించాయి. రోడ్లపై నెమ్మదిగా ప్రయాణం సాగుతున్నందున, ప్రయాణానికి అదనపు సమయం కేటాయించుకోవాలని ఇండిగో కోరింది. ఎయిర్‌పోర్ట్‌లో కార్యకలాపాలపై ప్రభావం పడిందని, తాజా సమాచారం కోసం ప్రయాణికులు సంబంధిత విమానయాన సంస్థలను సంప్రదించాలని ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ యాజమాన్యం విజ్ఞప్తి (జీఎంఆర్) చేసింది. నీటిని తొలగించడానికి తమ సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపింది. మరోవైపు, భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఢిల్లీకి 'రెడ్ అలర్ట్' జారీ చేసింది. సాయంత్రం వరకు ఉరుములు, మెరుపులతో కూడిన తీవ్ర వర్షపాతం నమోదవుతుందని హెచ్చరించింది. ఈ ఆకస్మిక పరిణామంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## జంతర్ మంతర్ నిరసనకారులపై పోలీసుల దాడి బాధాకరం

కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఇటీవల దిల్లీ జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల నిరసనపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. విద్యార్థులు, నిరసనకారులపై పోలీసులు దాడి చేయడం బాధాకరం అని, ఈ ఘటన ఆయనకు తీవ్ర ఆందోళన కలిగించిందని అన్నారు. దిల్లీ వైస్రాయ్ హాల్‌లో మాజీ కార్యదర్శి యశోవర్ధన్ ఆజాద్ రచించిన 'పోలీసింగ్ ది రిపబ్లిక్' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న జస్టిస్ భుయాన్ ఈ వ్యాఖ్యలు చేశారు.

'నిరసనకారులు, ప్రదర్శనకారులపై పోలీస్ యువ అధికారులు దాడి చేయడం బాధాకరమైన విషయం. అది మనందరినీ దిగ్భ్రాంతికి గురి చేస్తుంది' అని భుయాన్ అన్నారు. కాగా, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపీ పి. చిదంబరం, మహారాష్ట్ర మాజీ డీజీపీ డి. శివానందన్ తదితరులు పాల్గొన్నారు.

**ఇన్‌ఫ్లుయెన్సర్ అరెస్ట్**

మరోవైపు, ఇదే నిరసనల సమయంలో ఓ విద్యార్థిని తండ్రిపై దాడికి పాల్పడినట్లు ప్రకటించుకున్న ఇన్‌ఫ్లుయెన్సర్ స్వతంత్ర భరద్వాజ్‌ను దిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని బులందర్‌షాలో అతడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిపై హత్యాయత్నం, ూజ, ూ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు తెలిసింది. అంతకుముందు భరద్వాజ్‌పై చర్యలు తీసుకోవాలంటూ కాక్రోచ్ జనతా పార్టీ ప్రతినిధులు నిరసనకు దిగారు. పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్ బయట కూర్చొని దిల్లీ పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ నిరసనలో జబ్పీ కన్వీనర్లు సౌరవ్ దాస్, అశుతోష్ రంకా, ఆజాద్ సమాజ్ పార్టీ చీఫ్, వ్రీూ చంద్రశేఖర్ ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

జులై 20న జంతర్ మంతర్ వద్ద సీజేపీ నిరసన చేపట్టగా విద్యార్థిని నిషు ఆజాద్ తండ్రి సంజయ్ కుమార్‌పై దుండగులు దాడి చేశారు. ఈ ఘటనలో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. సంజయ్ కుమార్ పై తానే దాడి చేసి తల పగలగొట్టినట్టు ఇన్ ఫ్లుయెన్సర్ భరద్వాజ్ ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. పలువురు రాజకీయ నాయకులతో తనకు సంబంధాలున్నందునే తాను జైలుకు వెళ్లకుండా బయట ఉన్నట్టు చెప్పుకొచ్చారు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కాగా ఇన్ ఫ్లుయెన్సర్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని సీజేపీ ప్రతినిధులు నిరసనకు దిగారు.

## 'నేరస్థులు బహిరంగంగా ఎలా తిరుగుతున్నారు?'

ఒక వీడియో, దానిపై మొదలైన వివాదం, ఆ తర్వాత ఆరోపణలు- ప్రత్యారోపణలు ఇప్పుడు అదే వ్యవహారం పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళనకు దారితీసింది. దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జరిగిన నిరసనలో కార్యకర్త నిషు ఆజాద్ తండ్రి సంజయ్‌పై దాడి జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో స్వతంత్ర భారద్వాజ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ కాక్రోచ్ జనతా పార్టీ నేతలు పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకోవడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. నిషు ఆజాద్‌కు, ఆమె తండ్రి సంజయ్‌కు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ జబ్పీ ప్రతినిధులు పోలీసులను కలిశారు. పార్టీ అధికార ప్రతినిధులు సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకా పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన చేపట్టారు. పరిస్థితి తీవ్రత దృష్ట్యా పోలీసులు భారీగా మోహరించారు. ఈ ఘటనకు సంబంధించి కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జబ్పీ నేతలు డిమాండ్ చేశారు.

**'నేరస్థులు బహిరంగంగా ఎలా తిరుగుతున్నారు?'**

పోలీస్ స్టేషన్ వద్ద మాట్లాడిన ఆశుతోష్ రంకా, జంతర్‌మంతర్ వద్ద జరిగిన ఘటనలో సంజయ్‌పై దాడి జరిగిందని ఆరోపించారు. న్యాయం కోసం చాలా కాలంగా ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఇప్పుడు నేరానికి సంబంధించిన విషయాలను బహిరంగంగా చెబుతున్న పరిస్థితి వచ్చిందని విమర్శించారు. సంజయ్‌పై దాడి ఘటనలో హత్యాయత్నం కేసు నమోదు చేయాలని పోలీసులను డిమాండ్ చేశారు. సౌరవ్ దాస్ కూడా దిల్లీ పోలీసుల తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. నేరస్థులు దిల్లీలో బహిరంగంగా ఎందుకు తిరుగుతున్నారంటూ ప్రశ్నించారు. జబ్పీ నిరసన సందర్భంగా కొంతమందిపై దాడి చేశామని కొందరు బహిరంగంగానే చెబుతున్నారని ఆరోపించారు. అమ్మాయిలను కూడా బెదిరిస్తున్నారని అన్నారు. ఈ వ్యవహారంలో పోలీసులు సమాధానం చెప్పాల్సి ఉంటుందని, తాము వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. ఈ ఆందోళనకు ఆజాద్ సమాజ్ పార్టీ (కాన్షీరామ్) ఎంపీ చంద్రశేఖర్ ఆజాద్ కూడా మద్దతు తెలిపారు.

**వైరల్ వీడియోతో మొదలైన వివాదం**

మొత్తం వ్యవహారానికి కారణం ఓ వైరల్ పాడ్‌కాస్ట్ వీడియో. జంతర్‌మంతర్‌లో జరిగిన ఘటన గురించి స్వతంత్ర భారద్వాజ్ మాట్లాడినట్లు చెబుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. సంజయ్‌పై దాడి చేసినప్పటికీ రాజకీయ పలుకుబడితో జైలుకు వెళ్లలేదన్న భావన కలిగించే వ్యాఖ్యలు అందులో ఉన్నాయని జబ్పీ నేతలు ఆరోపిస్తున్నారు. వీడియో వైరల్ కావడంతో వివాదం మరింత ముదిరింది. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సహా పలువురు ప్రతిపక్ష నేతలు ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ నిషు ఆజాద్‌కు మద్దతుగా నిలిచారు. దిల్లీ పోలీసుల తీరుపై కూడా ప్రశ్నలు సంధించారు. అయితే వైరల్ వీడియోపై స్వతంత్ర భారద్వాజ్ మరో విధంగా స్పందించారు. తాను సంజయ్‌పై దాడి చేయలేదని, ఆ సమయంలో ఆత్మరక్షణ కోసం మాత్రమే చర్య తీసుకున్నానని వివరణ ఇచ్చారు. తనను 10 నుంచి 15 మంది చుట్టుముట్టారని, అక్కడి నుంచి బయటపడేందుకు ఆత్మరక్షణకు పాల్పడినట్లు చెప్పారు. తాను అలా చేయకపోతే మూక దాడికి గురయ్యే పరిస్థితి ఉండేదని పేర్కొన్నారు.

# విద్యుత్ ఉత్పత్తి కోసమే నీటిని విడుదల చేయొద్దు

తెలుగురాష్ట్రాలకు కేఆర్ఎంబీ కీలక సూచనలు చేసింది. విద్యుత్ ఉత్పత్తి కోసమే నీటిని ప్రాజెక్టుల నుంచి దిగువకు విడుదల చేయొద్దని పేర్కొంది. పోతిరెడ్డిపాడు నుంచి నీటి విడుదలను నియంత్రించాలంది. రెండు రాష్ట్రాల(ఏపీ, తెలంగాణ) నీటి అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని, ఉమ్మడి జలాశయాల్లో నీరు తక్కువగా ఉన్నందువల్ల పొదుపుగా వాడుకోవాలని సూచన చేసింది. కష్టకాలంలో తాగునీటికే ప్రాధాన్యం ఇవ్వాలని విభజన చట్టం నిర్దేశిస్తోందని కేఆర్ఎంబీ స్పష్టం చేసింది.

కృష్ణా జలాల అంశంపై ప్రతిష్టంభన వీడలేదు. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశంలో ఏకాభిప్రాయం కుదరకపోవడంతో పూర్తి స్థాయి బోర్డు సమావేశంలో తేల్చాలని నిర్ణయించారు. రెండు రాష్ట్రాల తాగునీటి అవసరాలు, శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాల్లోని నీటి నిల్వలపై చర్చించేందుకు హైదరాబాద్ జలసౌధలో జరిగిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోయారు.




**కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేసిన ఏపీ :**

శ్రీశైలం నుంచి తెలంగాణ విద్యుదుత్పత్తిపై కృష్ణా బోర్డుకు ఆంధ్రప్రదేశ్ ఫిర్యాదు చేసింది. విద్యుదుత్పత్తికి వాడటం వల్ల నిల్వలు వేగంగా తగ్గుతున్నాయని ఫిర్యాదులో పేర్కొంది. దీనిపై కేఆర్ఎంబీ స్పందించి తెలంగాణ నీటిపారుదలశాఖ ముఖ్య కార్యదర్శికి కృష్ణా బోర్డు లేఖ రాసింది. విభజన చట్టంలోని నిబంధనలు ప్రస్తావించింది. విద్యుత్ అవసరాలతో పోలిస్తే సాగునీటికే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించింది. సాగునీటి అవసరాల కంటే తాగునీటికే ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపింది. విభజన చట్టం నిబంధనలను గౌరవించి, అమలుచేయాలంది. ముఖ్యంగా తాగునీటి అవసరాలు కాపాడాలని తెలంగాణను కోరింది. తాగునీటి అవసరాలు రక్షించాలని ఇప్పటికే పలుసార్లు చెప్పామని లేఖలో పేర్కొంది.

**మరోసారి భిన్నాభిప్రాయాలు :**

కేఆర్ఎంబీ సభ్య కార్యదర్శి సతీశ్ కాంబోజు అధ్యక్షతన జరిగిన సమావేశానికి తెలంగాణ ఇంజినీర్ ఇన్ చీఫ్ రమేశ్ బాబు, ఆంధ్రప్రదేశ్ ఈఎన్సీ నరసింహమూర్తితో పాటు రెండు రాష్ట్రాలకు చెందిన ఇంజినీర్లు హాజరయ్యారు. ప్రస్తుత నీటి లభ్యత, తాగునీటి అవసరాలు, శ్రీశైలం--నాగార్జునసాగర్ జలాశయాల పరిస్థితి, నీటి విడుదలపై సమావేశంలో చర్చ జరిగింది. కృష్ణా జలాల పంపిణీపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య మరోసారి భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.

**వాడీవేడిగా కేఆర్ఎంబీ సమావేశం :**

రెండు రాష్ట్రాలు తమ వాదనలు బలంగా వినిపించడంతో సమావేశాలు వాడివేడిగా సాగింది. పోతిరెడ్డిపాడు, వెలిగొండ సహా ఇతర మార్గాల ద్వారా ఎక్కువ నీటిని తరలించుకుంటున్నారని తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేసింది. శ్రీశైలం వద్ద తెలంగాణ జలవిద్యుత్ ఉత్పత్తి చేసి దిగువకు నీటిని వాడుకుంటున్నారని ఏపీ అభ్యంతరం వ్యక్తం చేసింది. నీటి వాటా విషయంలో ఇరు రాష్ట్రాలు తమ తమ వాదనలకే కట్టుబడటంతో ఏకాభిప్రాయం కుదరలేదు. దీంతో ఈ అంశాలను సెప్టెంబర్ నాలుగో వారంలో నిర్వహించే బోర్డు పూర్తి స్థాయి సమావేశంలో విస్తృతంగా చర్చించి నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించారు.

**పాత నిష్పత్తి సరికాదని వాదన :**

ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి అవసరాల కోసం కృష్ణా జలాలను 50:50 నిష్పత్తిలో పంచాలని తెలంగాణ కోరింది. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్నందున తాగునీటికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ ఈఎన్సీ రమేశ్ బాబు పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో పాత 66:34 నిష్పత్తిని అమలు చేయడం సరికాదని తెలంగాణ వాదించింది. రాష్ట్ర అవసరాల దృష్ట్యా తెలంగాణకు మొత్తం 200 టీఎంసీల నీరు అవసరమని, అందుకు అనుగుణంగా నీటి కేటాయింపులు చేయాలని కోరినట్లు రమేశ్ బాబు తెలిపారు. 66:34 నిష్పత్తిని గత మూడేళ్లుగా తెలంగాణ అంగీకరించడం లేదు. పోతిరెడ్డిపాడు నుంచి నిబంధనలకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ నీటిని తరలిస్తోంది, ప్రస్తుతం వెలిగొండ నుంచి కూడా నీటిని తీసుకుంటోంది. ఈ అంశాలన్నింటినీ సెప్టెంబర్ నాలుగో వారంలో జరిగే కేఆర్ఎంబీ పూర్తి స్థాయి సమావేశంలో సమగ్రంగా చర్చిస్తాం - రమేశ్ బాబు, తెలంగాణ ఇంజినీర్ ఇన్ చీఫ్

**ఆ ప్రతిపాదన సహేతుకంగా లేదు :**

త్రిసభ్య కమిటీ సమావేశంలో ఏకాభిప్రాయం రాలేదని ఏపీ ఈఎన్సీ నరసింహమూర్తి తెలిపారు. 66:34 నిష్పత్తి ప్రకారం తెలంగాణ, ఏపీకి నీటి విడుదలకు ఉత్తర్వులు ఇవ్వాలని తాము కోరినట్లు చెప్పారు. వచ్చే ఆగస్టు వరకు తమ రాష్ట్ర తాగునీటి అవసరాల కోసం 104 టీఎంసీల నీరు అవసరమని కోరినట్లు వెల్లడించారు.

తెలంగాణ 200 టీఎంసీల నీటిని కోరింది, ఆ ప్రతిపాదన సహేతుకంగా లేదు. తెలంగాణకు అవసరం లేకున్నా శ్రీశైలం వద్ద విద్యుత్ ఉత్పత్తి చేస్తోంది. పోతిరెడ్డిపాడు, వెలిగొండ ద్వారా తీసుకుంటున్న నీరు మా రాష్ట్ర వాటా నుంచే తీసుకుంటున్నాం, ఎవరి వాటాను అడగడం లేదు - నరసింహమూర్తి, ఏపీ ఇంజినీర్ ఇన్ చీఫ్

# కొండా రాజకీయం... ఇప్పుడే మొదలు

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు కొండా సురేఖ వ్యవహారం పెద్ద చర్చగా మారింది. మంత్రి పదవిలో ఉన్న సురేఖను సీఎం రేవంత్‌రెడ్డి కేబినెట్ నుంచి తప్పించారు. గవర్నర్ కూడా దీనికి ఆమోదం తెలిపారు. ఆ తర్వాత కొండా సురేఖ శాఖలు సీఎం దగ్గరకు చేరాయి. విమర్శలు, వివరణలు, రిపోర్టుల తర్జనభర్జన తర్వాత.. కొండా సురేఖ ఎపిసోడ్‌కు ఎండ్ కార్డ్ పడింది.. దీంతో ఒక్కసారిగా కొండా కుటుంబం రాజకీయ భవిష్యత్తుపై చర్చ మొదలైంది. ఈ గొడవ ఒక్కరోజులో మొదలైంది కాదు. కొండా సురేఖ కూతురు సుష్మిత పటేల్ సీఎం రేవంత్‌రెడ్డిపై బహిరంగంగా విమర్శలు చేయడంతో అసలు గొడవ మొదలైంది. ముఖ్యంగా పరకాల సీటు విషయంలోనే కొండా కుటుంబానికి, రేవంత్‌రెడ్డి వర్గానికి మధ్య దూరం పెరిగిందనే చర్చ ఉందిపరకాల సీటు విషయంలో సుష్మితకు ఆసక్తి ఉందనే వార్తలు వచ్చాయి. కానీ అక్కడి సిట్టింగ్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డినే మళ్లీ ముందుకు తీసుకెళ్తామని రేవంత్‌రెడ్డి చెప్పడంతో సమస్య మరింత పెరిగింది. సురేఖ మాత్రం కూతురు చేసిన మాటలకు తనను బాధ్యురాలిని చేయడం సరికాదని చెబుతున్నారు. కూతురు పెద్దదైందని, ఆమె మాటలకు తాను బాధ్యత వహించాల్సిన అవసరం లేదని ఆమె వాదిస్తున్నారు. కానీ కాంగ్రెస్ పెద్దలు మాత్రం పార్టీ విషయంలో క్రమశిక్షణ తప్పక పాటించాల్సిందే అన్న చందంగా వ్యవహరించారు. పరకాల పేరు ఈ గొడవలో పదేపదే వినిపించడం వెనుక రాజకీయ లెక్క ఉంది. కొండా కుటుంబానికి వరంగల్ ప్రాంతంలో చాలా ఏళ్లుగా రాజకీయ పరిచయాలు ఉన్నాయి. అదే సమయంలో రేవంత్‌రెడ్డి అక్కడ తనకు నమ్మకమైన నాయకులను ముందుకు తీసుకెళ్లాలని చూస్తున్నారు. ఇద్దరి దారులు వేర్వేరుగా కనిపించడంతో దూరం పెరిగిందనే మాట వినిపిస్తోంది. సురేఖ కూడా తనను ప్రభుత్వం పక్కన పెడుతోందని గతంలో కొన్ని సందర్భాల్లో అసంతృప్తి వ్యక్తం చేశారనే వార్తలు వచ్చాయి. అందుకే కూతురు చేసిన వ్యాఖ్యలు ఒక్కటే కారణం కాదని, ముందే కొంత దూరం పెరిగి ఉండొచ్చని రాజకీయంగా చర్చ జరుగుతోంది. అయితే ఇది రాజకీయ అంచనా మాత్రమే. కొండా సురేఖ కూడా మౌనంగా ఉండలేదు. తనను కావాలనే పక్కన పెట్టారని, తనపై కుట్ర జరిగిందని ఆమె ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి సోదరులు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులపై కూడా ఆమె ఆరోపణలు చేశారు. అయితే ఇవన్నీ సురేఖ చేసిన ఆరోపణలే. వాటిని నిజమని నిర్ధారించే ఆధారాలు బయటకు రాలేదు. కాంగ్రెస్ మాత్రం పార్టీ నిర్ణయానికి కట్టుబడి ముందుకు వెళ్లింది. దీంతో మంత్రి పదవి పోయింది. ఇక్కడే అసలు రాజకీయం కనిపిస్తోంది. ఇది కేవలం ఒక మంత్రి పదవి పోయిన వ్యవహారం మాత్రమే కాదు. పార్టీలో ఎవరికి ఎంత బలం ఉంది, ఎవరితో ఎవరు కలిసి నడుస్తున్నారు, వచ్చే ఎన్నికల నాటికి ఎవరి మాట ఎంత వరకు చెల్లుతుంది అన్న లెక్కలు కూడా ఇందులో ఉన్నాయి. ఈ వ్యవహారంలో బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన ఆరోపణలు కూడా కలకలం రేపాయి. డబ్బుల పంపకానికి సంబంధించిన



గొడవ వల్లే సురేఖను మంత్రి పదవి నుంచి తప్పించారని ఆయన ఆరోపించారు. అవినీతి కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నారని కూడా ఆయన అన్నారు. అయితే రాజాసింగ్ చెప్పింది ఆరోపణ మాత్రమే. దానికి ఇప్పటివరకు బలమైన ఆధారం బయటకు రాలేదు. సురేఖ కూడా తనపై అలాంటి ఆరోపణలు లేవని చెబుతున్నారు. కాబట్టి ఈ మాటలను రాజకీయ ఆరోపణలుగానే చూడాలి. సురేఖను తప్పించిన తర్వాత ప్రభుత్వం కొన్ని ముఖ్యమైన పదవుల్లో బీసీ మహిళలకు చోటు కల్పించింది. గద్వాల్ విజయలక్ష్మి, నేరెళ్ల శారద, జీ. సుధారాణిలకు కీలక బాధ్యతలు ఇచ్చారు. ఈ మార్పులను కొందరు రాజకీయంగా చూస్తున్నారు. బీసీ వర్గాలకు మరింత ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ఏర్పడే ప్రభావాన్ని సర్దుబాటు చేసే ప్రయత్నంగా కొందరు భావిస్తున్నారు. అయితే ప్రభుత్వం మాత్రం ఇదే కారణంతో ఈ నియామకాలు చేసిందని అధికారికంగా చెప్పలేదు. తెలంగాణలో మంత్రి పదవిలో ఉండగానే బయటకు వెళ్లాల్సి వచ్చిన సందర్భాలు గతంలోను ఉన్నాయి. కేసీఆర్ ప్రభుత్వంలో 2015లో తాటికొండ రాజయ్యను మంత్రి పదవి నుంచి తప్పించారు. ఆ తర్వాత 2021లో ఈటల రాజేందర్‌ను కూడా కేబినెట్ నుంచి తొలగించారు. ఈటలపై భూముల విషయంలో ఆరోపణలు రావడంతో ఆయన శాఖను తీసుకుని, ఆ తర్వాత కేబినెట్ నుంచి బయటకు పంపారు. ఈ ఆరోపణలను ఈటల ఖండించారు. తనకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని కూడా ఆయన అప్పట్లో చెప్పారు. ఇప్పుడు కొండా సురేఖ వ్యవహారం కూడా అదే వరుసలో మరో రాజకీయ ఘటనగా మారింది. అయితే మూడు ఘటనలకు మూడు వేర్వేరు కారణాలు ఉన్నాయి. అందుకే వాటిని ఒకే గాటన కట్టడం సరికాదు. మంత్రి పదవి పోయిందంటే కొండా కుటుంబం రాజకీయంగా అయిపోయిందని చెప్పలేం. వరంగల్ ప్రాంతంలో కొండా కుటుంబానికి ఇంకా పరిచయాలు, అనుచరులు ఉన్నారు. సురేఖకు కూడా తనకంటూ రాజకీయ బలం ఉంది. అందుకే ఇప్పుడు అందరి చూపు కొండా కుటుంబం తర్వాత ఏం చేస్తుందనే దానిపైనే ఉంది. కాంగ్రెస్‌లోనే ఉండి ముందుకు వెళ్తారా, కొంతకాలం మౌనంగా ఉంటారా, లేక మరో దారి చూసుకుంటారా అన్నది కాలమే చెప్పాలి. మొత్తానికి కూతురు చేసిన వ్యాఖ్యలతో మొదలైన గొడవ, పరకాల సీటు దగ్గర పెరిగిన దూరం, పార్టీలో పెరిగిన గ్యాప్, చివరకు మంత్రి పదవి పోయే వరకు వెళ్లింది. కానీ ఇంతటితో కొండా సురేఖ రాజకీయ కథ ముగియలేదు. కుర్చీ పోయింది. ఇక కొండా కుటుంబం వేసే తర్వాతి అడుగే తెలంగాణ రాజకీయాల్లో అసలు ఆసక్తికరమైన అంశంగా మారనుంది.

## నిర్మాణాల నాణ్యతలో రాజీపడొద్దు

-మొదటిపేజీ తరువాయి

పురోగతిని అడిగి తెలుసుకున్నారు.

**ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ఆదేశం**

అనంతరం మద్దూరులోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. పదేళ్ల క్రితం ప్రజల అవసరాల కోసం తన సొంత డబ్బులతో భూమిని సీఎం కొనుగోలు చేశారు. అదే స్థలంలో ఇప్పుడు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నారు. ఆనాడు ముందుకొచ్చి భూములు ఇచ్చిన రైతులను గుర్తించి ప్రతీ కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు.

**హకీంపేట్ ఎడ్యుకేషన్ పనులపై ఆరా**

దౌలతాబాద్ మండలం గోకఫసల్వాద్ చేరుకున్న సీఎం నిర్మాణంలో ఉన్న బీసీ వెల్ఫేర్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణ పనులపై అధికారులను ఆరా తీశారు. అనంతరం వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం హకీంపేట్‌లో ఎడ్యుకేషన్ హబ్‌కు సీఎం వెళ్లారు. ఒక్కో ప్రాజెక్టు పనుల్లో పురోగతిపై ఆరా తీశారు. యంగ్ ఇండియా స్కూల్, ప్రభుత్వ మెడికల్ నర్సింగ్ స్కూల్ ఫిజియో థెరపీ, పారామెడికల్ కాలేజీల నిర్మాణాల వద్ద కలియ తిరుగుతూ వివరాలు తెలుసుకున్నారు. వర్షాల సమయంలో నీరు నిలవకుండా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్?ను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి ల్యాండ్ స్కేపింగ్ పనులకు వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.

**అధికారులకు దిశానిర్దేశం**

430 పడకల ఆస్పత్రి పనులపై అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. సమన్వయంతో పనులు చేయించాలని నాణ్యత, సాంకేతిక అంశాలు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. వర్షపు నీరు నిల్వకుండా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేయాలని ల్యాండ్ స్కేపింగ్ పనులకు వాడాలని సీఎం సూచించారు. అనంతరం కొండగల్ నియోజవర్గ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.

నారాయణపేట, వికారాబాద్ జిల్లాల్లో పర్యటనల అనంతరం రోడ్డు మార్గాన కొడంగల్ నివాసానికి చేరుకుని రాత్రికి అక్కడే సీఎం బస చేయనున్నారు. రేపు కొడంగల్‌లో ప్రభుత్వాసుపత్రి ఆర్? అండ్ బీ గెస్ట్ హౌస్‌ను ప్రారంభించనున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఒవైసీ సోదరులు దేశ భక్తులు ఎలా అవుతారు..?



-మొదటిపేజీ తరువాయి

అధికార పార్టీలకు మద్దతునిస్తూ ఒవైసీ సోదరులు బాగుపడుతున్నారే తప్పితే.. వాళ్ల వల్ల ఏ ఒక్క ముస్లిం జీవితం బాగుపడలేదు. బెంగాల్‌లో మమతా బెనర్జీ దేశ వ్యతిరేక శక్తులను ప్రోత్సహించినట్లే.. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణలోకి చొరబాటుదారులను, రోహింగ్యాలను తీసుకొస్తున్నారు. బీఆర్ఎస్ పాలనలో కూడా ఏ స్థాయిలో దోచుకున్నారో వారి కుటుంబసభ్యులే చెబుతున్నారు. బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ ఫ్యామిలీ, కాంగ్రెస్ పాలనలో రేవంత్ రెడ్డి బ్రదర్స్ రాష్ట్రాన్ని దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారు" అని రామచందర్‌రావు అన్నారు.

## మంత్రుల్లో కొత్త టెన్షన్!

-మొదటిపేజీ తరువాయి

ఆదేశించారు. అలాగే ఆమెను తొలగించడంతో కేబినెట్‌లో ముగ్గురికి అవకాశం లభించనుంది. అయితే సురేఖ స్థానంలో మహిళకే చాన్స్ ఇవ్వాలని రేవంత్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే పలువురి పేర్లు తెర మీదకు వస్తున్నాయి. అయితే కేబినెట్‌లో ఖాళీగా ఉన్న స్థానాలను భర్తీ చేయడంతోపాటు.. కొందరు మంత్రుల శాఖలు మార్చే అవకాశం ఉందన్న ప్రచారం జోరందుకుంది. మంత్రుల్లో మరికొందరిని తప్పించి కొత్తవారికి అవకాశం కల్పించే అంశంపైనా అధిష్ఠానం, సీఎం మధ్య చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే అధిష్ఠాన నేతలతో భేటీల సందర్భంగా ఆయా అంశాలపై ఆయన, సీనియర్ మంత్రులు చర్చించినట్లు సమాచారం. రెండ్రోజుల పాటు సొంతూరిలో పర్యటించనున్న సీఎం రేవంత్.. సీనియర్ మంత్రులతో మరోసారి ఢిల్లీకి వెళ్లనున్నారు. దీంతో ప్రస్తుత మంత్రుల్లో ఎవరికి పదవులు ఉంటాయో.. ఎవరికి శాఖలు మారతాయోనన్న టెన్షన్ నెలకొంది. మరోవైపు మంత్రి పదవుల కోసం పలువురు ఆశావహ ఎమ్మెల్యేలు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు సమాచారం. కొత్తగా ఎవరికి అవకాశం ఇవ్వాలి? సామాజిక, ప్రాంతీయ సమీకరణాలను ఎలా సర్దుబాటు చేయాలి? అనే అంశాలపైనా కసరత్తు జరుగుతున్నట్లు తెలుస్తోంది. దీంతో కేబినెట్ విస్తరణా.. పూర్తిస్థాయి ప్రక్షాళనా.. లేక రెండూ కలిపి చేస్తారా? అన్నదే ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్‌లో హాట్‌టాపిక్‌గా మారింది.

## కల చెదిరింది...

**వరంగల్ :** మంత్రివర్గం నుంచి కొండా సురేఖను బర్తరఫ్ చేయడంతో తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త సమీకరణాలు ప్రారంభం కానున్నాయి. రాజీనామా చేసి ఉంటే పార్టీలో పరిస్థితులు మారాకా మంచి రోజులు వస్తాయని అనుకునేవారు. కానీ హైకమండ్ ను సైతం ధిక్కరించడంతో ఉద్వాసన తప్పలేదు. స్వయంగా ముఖ్యమంత్రి కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేయడం, పార్టీ క్రమశిక్షణను ఖాతరు చేయకపోవడం వల్లనే ఈ పరిస్థితి వచ్చింది. బర్తరఫ్ తర్వాత ఇక కాంగ్రెస్ గూటిలో ఆత్మాభిమానంతో కొనసాగడం కొండా కుటుంబానికి ఏమాత్రం సాధ్యం కాదనే భావన రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. హైకమాండ్ వద్ద తమ వాదనను వినిపించేందుకు ఢిల్లీకి వెళ్లి ఎంతగా ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. క్రమశిక్షణా ఉల్లంఘనను తీవ్రంగా పరిగణించిన ఏఐసీసీ పెద్దలు సైతం వీరి విషయంలో ఎలాంటి ఉపశమనం ఇవ్వడానికి నిరాకరించారు. సంక్షోభం తలెత్తిన ప్రారంభ దశలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కొండా సురేఖ స్వయంగా రాఖీ కట్టి వివాదానికి తెరదించే అవకాశాన్ని అందిపుచ్చుకున్నప్పటికీ, ఆ తర్వాత కూడా ఆమె శైలిలో మార్పు రాలేదు. ఏ దశలోనూ పరిస్థితిని చక్కదిద్దుకునేందుకు, డ్యామేజ్ కంట్రోల్ చేసేందుకు కొండా దంపతులు ప్రయత్నించకపోగా.. రోజురోజుకూ ఘర్షణాత్మక వైఖరిని ప్రదర్శిస్తూ పార్టీ అధినాయకత్వంతోనే తెగతెంపులు చేసుకునే స్థాయికి వివాదాన్ని తెచ్చుకున్నారు. కొండా దంపతుల రాజకీయ గతాన్ని పరిశీలిస్తే ఎక్కడా కూడా రాజీపడే తత్వం వారికి కనిపించదు. గతంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోనూ, ఆ తర్వాత బీఆర్ఎస్‌లోనూ అధిష్ఠానాలతో విభేదించే బయటకు వచ్చారు. తాజాగా కాంగ్రెస్‌లో కూడా తమ పాత ధోరణినే కొనసాగించి సొంత కాళ్లపై గొడ్డలి వేసుకున్నారు. కేబినెట్ నుంచి తప్పించిన వెంటనే వరంగల్ జిల్లాలో ప్రత్యామ్నాయంగా గుండు సుధారాణి, ఇతర బీసీ నేతలను రేవంత్ రెడ్డి తెరపైకి తీసుకురావడంతో క్షేత్రస్థాయిలోనూ కొండా కుటుంబానికి పట్టు సడలే ప్రమాదం ఏర్పడింది. దీంతో సొంత పార్టీలోనే ఉంటూ రాజకీయంగా మనుగడ సాగించడం వారికి దాదాపు అసాధ్యంగా మారింది. ఈ పరిస్థితుల్లో తమ రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి, వరంగల్ కోటపై పట్టు నిలుపుకోవడానికి కొండా దంపతులు కొత్త రాజకీయ గమ్యాన్ని వెతుక్కోక తప్పని పరిస్థితి ఏర్పడింది. వారి ఎదుట మిగిలి ఉన్న ఏకైక బలమైన ప్రత్యామ్నాయం భారతీయ జనతా పార్టీ మాత్రమే. తెలంగాణలో దూకుడుగా వెళ్తున్న బీజేపీ కూడా ఉమ్మడి వరంగల్‌లో బలమైన మాస్ లీడర్ల కోసం చూస్తున్న వేళ.. కొండా మురళి, సురేఖల చేరిక వైపు అడుగులు పడే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కాంగ్రెస్‌కు రాంరాం చెప్పి కాషాయ కండువా కప్పుకోవడమే వారి తదుపరి రాజకీయ అస్త్రం అవుతుందన్న చర్చలు జోరందుకున్నాయి

# సంపాదకీయం

## సుభాష్ చంద్ర కేసులో ఏం జరుగుతోంది

మీడియా దిగ్గజం, ఎస్సెల్ గ్రూప్ వ్యవస్థాపకులు సుభాష్ చంద్ర వ్యక్తిగత దివాలా పరిష్కార ప్రక్రియలో కీలక పరిణామం చోటు చేసుకుంది.రూ.22006.57 కోట్ల క్లెయిమ్‌లకు గాను కేవలం రూ.6.5 కోట్ల చెల్లింపు ప్రణాళికకు తాత్కాలిక బ్రేక్ పడింది. ఈ దివాలా ప్రణాళికకు డివిజన్ బెంచ్‌లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవడంతో ఎన్ సీ ఎల్ టీ ప్రెసిడెంట్ జస్టిస్ అనుపిందర్ సింగ్ గ్రేవాల్ నేతృత్వంలో 5 మంది సభ్యుల ప్రత్యేక రాజ్యాంగ బెంచ్ ఏర్పాటు చేశారు. ఎన్‌సీఎల్‌టీ చరిత్రలోనే ప్రత్యేక బెంచ్ ఏర్పాటు చేయడం ఇదే తొలిసారి ఐదుగురు సభ్యుల ప్రత్యేక బెంచ్ సెప్టెంబర్ 1, 2026న ఈ కేసులో నోటీసులు జారీ చేసింది. అశోక్ కుమార్ భరద్వాజ్, రీనా సిన్హాలతో కూడిన రెండవ నంబర్ ఎన్‌సీఎల్‌టీ డివిజన్ బెంచ్ ఈ దివాలా ప్రణాళికపై ఏకాభిప్రాయానికి రాలేకపోయింది. మూడో సభ్యుడైన నిలేశ్ శర్మ ఇచ్చిన స్వతంత్ర ఉత్తర్వు సైతం డివిజన్ బెంచ్‌లోని ఇద్దరితో విభేదించడంతో మేజారిటీ తీర్పు లేనందున ఎటువంటి తుది ఉత్తర్వులు ఇవ్వలేమని ట్రిబ్యునల్ స్పష్టం చేసింది. మెజారిటీ అభిప్రాయం రాకపోవడంతో కేసును ఎన్ సీ ఎల్ టీ ప్రెసిడెంట్‌కు పంపారు.కంపెనీల చట్టం 2013లోని సెక్షన్ 419 (5) ప్రకారం చరిత్రలోనే మొదటిసారిగా 5 మంది సభ్యుల ప్రత్యేక బెంచ్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో జస్టిస్ అనుపిందర్ సింగ్ గ్రేవాల్, జ్యుడీషిల్ సభ్యులు బచు వెంకట్ బలరామ్ దాస్, మహేంద్ర ఖండేల్వాల్, టెక్నికల్ మెంబర్స్ అతుల్ చతుర్వేది, రవీంద్ర చతుర్వేదిలు ఉన్నారు. సుభాష్ చంద్ర వ్యక్తిగత హామీలపై రూ.22,006.57 కోట్ల రుణాలకు సంబంధించి రుణ దాతల క్లెయిమ్‌లపై ఆయన దివాలా పరిష్కార ప్రణాళికకు వెళ్లారు. ఈ క్రమంలో కేవలం రూ.6.5 కోట్లు చెల్లించేందుకు ఎన్‌సీఎల్‌టీ ఆమోదం తెలిపినట్లు వార్తలు వచ్చాయి. రూ.22 వేల కోట్లకు పైగా అప్పును రూ.6.5 కోట్లతో సెటిల్ చేసేందుకు 80.81 శాతం ఓటింగ్ ఉన్న రుణదాతలు ఆమోదం తెలిపారు. అయితే ఇది దాదాపు 99.97 శాతం రుణాల రద్దుకు దారితీస్తోంది.ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వంటి 19.19 శాతం ఓటింగ్ కలిగిన సంస్థలు ఈ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఈ క్రమంలో ఇన్సాల్వెన్సీ అప్పీలేట్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించాయి. సుభాష్ చంద్ర, అతని గ్రూప్ చాలా ఏళ్లుగా ఆర్థిక సంక్షోభంతో ఇబ్బంది పడుతోంది. వారి రుణ భారం క్రమంగా పెరుగుతూ వస్తోంది. కంపెనీలు తమ రుణాలను తిరిగి చెల్లించలేకపోయినప్పుడు విషయం కోర్టుకు చేరింది. నివేదికల ప్రకారం, ఎస్సెల్ గ్రూప్‌కు సుమారు ?22,006 కోట్ల భారీ అప్పు ఉంది. దీన్ని పరిష్కరించడానికి, సుభాష్ చంద్ర కేవలం ?6.5 కోట్ల తిరిగి చెల్లింపు ప్లాన్ ఇచ్చారు. దీనిని ట్రైబ్యునల్ ఆమోదించింది. అంటే రుణాలు ఇచ్చిన బ్యాంకులు తమ రుణాలపై భారీగా నష్టపోవాల్సి ఉంటుంది. ఈ కీలక నిర్ణయం ఆమోదానికి దారితీసిన న్యాయ ప్రక్రియ కూడా చాలా ఆసక్తికరంగా ఉంది. సెప్టెంబర్ 2025లో, ఎన్ సీ ఎల్ టీ కి చెందిన ఇద్దరు సభ్యుల ధర్మాసనం మధ్య రెండు విభిన్న అభిప్రాయాలు వెలువడ్డాయి. తదనంతరం, ఫిబ్రవరి 2026లో, ఈ విషయాన్ని ట్రైబ్యునల్ మూడో న్యాయ సభ్యుడైన నిలేష్ శర్మకు నివేదించారు. ఆయన ఈ ప్రణాళికను ఆమోదిస్తూ తన నిర్ణయాత్మక తీర్పును వెలువరించారు. అంతకుముందు, నవంబర్ 2024లో, రుణదాతల కమిటీ 80.814 శాతం ఓట్లతో ఈ ప్రణాళికను ఆమోదించింది. దివాలా, బ్యాంక్రప్టసీ కోడ్ ప్రకారం, ఏ ప్రణాళిక ఆమోదానికైనా 75 శాతం మెజారిటీ అవసరం,ప్రజలు తరచుగా ఎన్‌సిఎల్‌టిని ఒక కంపెనీగా భావిస్తుంటారు. కానీ వాస్తవానికి ఇది ఒక ప్రత్యేకమైన పాక్షిక-న్యాయ సంస్థ. దీని పూర్తి పేరు నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్. దీనిని కేంద్ర ప్రభుత్వం, కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 408 కింద, 2016 జూన్ 1న అధికారికంగా ఏర్పాటు చేసింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి నేతృత్వంలోని జస్టిస్ వి. బాలకృష్ణ ఎరాడి కమిటీ సిఫార్సుల ఆధారంగా ఈ సంస్థను ఏర్పాటు చేశారు. సాధారణ కోర్టుల ద్వారా కాకుండా, ఒక ప్రత్యేక వేదిక ద్వారా భారత్‌లో వ్యాపార, కార్పొరేట్ వివాదాల పరిష్కారాన్ని వేగవంతం చేయడమే దీని ప్రాథమిక ఉద్దేశ్యం.కార్పొరేట్ ప్రపంచానికి సంబంధించి ఎన్‌సిఎల్‌టి కి విస్తృత శ్రేణి అధికారాలు, బాధ్యతలు ఉన్నాయి. ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్ (ఐః‌అ, 2016) ప్రకారం, కంపెనీలను దివాలా తీసినట్లు ప్రకటించడం లేదా వాటి రుణాలను పరిష్కరించడం వంటి విషయాలను ఇది విచారిస్తుంది. అంతేకాకుండా, రెండు లేదా అంతకంటే ఎక్కువ కంపెనీల మధ్య విలీనాలు, ఒక కంపెనీని విభజించడం లేదా కార్పొరేట్ పునర్నిర్మాణానికి సంబంధించిన నిర్ణయాలను కూడా ఇది ఆమోదిస్తుంది. వాటాదారులు, కంపెనీ యాజమాన్యం మధ్య వివాదాలను, లేదా నష్టాల్లో ఉన్న కంపెనీ చట్టపరమైన లిక్విడేషన్‌ను కూడా ఎన్‌సిఎల్‌టి పర్యవేక్షిస్తుంది.క్లెయిమ్‌లోని ప్రతి ?100కి రికవరీ మొత్తం కేవలం మూడు పైసలు మాత్రమే. ఈ కేసు ఒక ముఖ్యమైన ప్రశ్నను లేవనెత్తుతోంది..దివాలాలను పరిష్కరించడానికి, రుణాలను వసూలు చేయడానికి ఒక ఆధునిక చట్రాన్ని సృష్టించేందుకు దివాలా, బ్యాంక్రప్టసీ కోడ్, 2016ను రూపొందించారు. ఈ చట్టం కంపెనీలకు, కార్పొరేట్ రుణగ్రహీతలకు పూర్తిగా వర్తిస్తుంది. అయితే, వ్యక్తులు, భాగస్వామ్య సంస్థల దివాలా, బ్యాంక్రప్టసీకి సంబంధించిన ఐబిసిలోని పార్ట్ 3, సాధారణ ప్రజల కోసం ఇంకా పూర్తిగా అమలు కాలేదు.ఒక ముఖ్యమైన మినహాయింపు ఉంది. ఐబిసి ??ప్రకారం, ఒక కంపెనీ లేదా భాగస్వామ్య సంస్థ తీసుకున్న కార్పొరేట్ రుణానికి ఒక వ్యక్తి వ్యక్తిగత హామీ ఇచ్చి, ఆ తర్వాత రుణగ్రహీత చెల్లింపులో విఫలమైతే, ఆ వ్యక్తి దివాలా ప్రక్రియను ఎదుర్కోవలసి వస్తుంది. అందుకే పెద్ద కార్పొరేట్ రుణాలకు సంబంధించిన కేసులలో వ్యక్తిగత దివాలా ప్రక్రియలను ప్రారంభించవచ్చు. అప్పుల్లో ఉన్న వ్యక్తి కేవలం ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లి దివాలా ప్రకటించుకోలేరు. వారు సాధారణంగా సంబంధిత న్యాయస్థానానికి వెళ్లి, అధికారిక న్యాయ ప్రక్రియను అనుసరించాల్సి ఉంటుంది. అప్పులు తీసుకున్న వ్యక్తి ఒక న్యాయవాది సహాయంతో దివాలా కోసం దరఖాస్తు చేసుకోవాలి. అప్పులు ఇచ్చిన సంస్థలు, చెల్లించాల్సిన అప్పులు, ఆస్తులు, ఆదాయంతో సహా తమ ఆర్థిక పరిస్థితికి సంబంధించిన సమాచారాన్ని అందించాలి. ఆ వ్యక్తి తాము నిజంగా తమ ఆర్థిక బాధ్యతలను నెరవేర్చలేకపోతున్నామని, తమ అప్పులు చెల్లించే సామర్థ్యానికి మించి ఉన్నాయని నిరూపించుకోవాలి. ఆ తర్వాత న్యాయస్థానం కేసును విచారిస్తుంది, సంబంధిత పార్టీల వాదనలు వింటుంది. అవసరమైన విచారణలు జరుపుతుంది.దివాలా ప్రకటించడం అంటే కేవలం అప్పుల నుంచి విముక్తి పొందడం మాత్రమే కాదు. ఇది ఒక వ్యక్తి ఆస్తులు, ఆర్థిక పరిస్థితులు, భవిష్యత్ అవకాశాలపై తీవ్రమైన ప్రభావం చూపుతుంది. ఇందులో అత్యంత ముఖ్యమైన పరిణామం వ్యక్తిగత ఆస్తుల అమ్మకం. అప్పటి పరిస్థితులు, వర్తించే చట్టాలను బట్టి, ఇల్లు, కారు లేదా ఆభరణాలు వంటి ఆస్తులను దివాలా ప్రక్రియలో చేర్చి, రుణదాతలకు చెల్లించడానికి ఉపయోగించవచ్చు. కొన్ని ముఖ్యమైన వస్తువులను కాపాడుకోగలిగినప్పటికీ, దివాలా అంటే ఒక వ్యక్తి తన ఆస్తులన్నింటినీ ఉంచుకొని, అప్పులన్నీ తీరిపోతాయని కాదు. ఒక వ్యక్తి ఆర్థిక ప్రతిష్ట కూడా తీవ్రంగా దెబ్బ తింటుంది. ఫలితంగా భవిష్యత్తులో రుణాలు పొందే సామర్థ్యంపై తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. దీనివల్ల సాంప్రదాయ బ్యాంకింగ్ క్రెడిట్ సేవలను పొందడం కష్టమవుతుంది.

# కులగణనపై అనుమానాలెన్నో!?




దేశంలో కులగణన నిజంగా జరిగితే స్వతంత్ర భారతదేశంలో మొట్టమొదటి కులగణనగా చరిత్రలో నిలువబోతున్నది. మెజారిటీగా ఉన్న బీసీ సామాజిక వర్గాల ప్రజలు జనగణనలో భాగంగా సాగుతున్న కులగణనపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. 96 ఏండ్లుగా ఎదురుచూస్తున్న కులగణనను సక్రమంగా పూర్తిచేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు కోరుతున్నారు. ఆ కులగణన అందించే గణాంకాల వెలుగులో ఏండ్ల తరబడి నిర్లక్ష్యానికి గురైన బీసీ సామాజిక వర్గాల ప్రజల సంక్షేమం గురించి ప్రభుత్వాలు నిర్దిష్ట చర్యలు చేపట్టాలని ఆశిస్తున్నారు. అయితే, కులగణన కోసం కేంద్రం అమలు చేస్తున్న చర్యలు మాత్రం..బీసీ సామాజిక వర్గాల ఆశలపై నీళ్లు చల్లే విధంగా ఉన్నదన్న అనుమానంతో ఆవేదన చెందుతున్నారు.సామాజిక సేవలు అన్వేషించండి 2011లో నాటి కేంద్ర ప్రభుత్వం కులాల సర్వే చేసి అందించిన కులగణన వివరాలు ప్రామాణికంగా లేవని సుప్రీంకోర్టు చెత్తబుట్టలో వేచింది. 2027 కులగణన అందించే లెక్కలు కూడా అదేవిధంగా ఉండబోతున్నాయా అనే అనుమానం మళ్లీ తలెత్తుతున్నది. దేశవ్యాప్తంగా జనగణన మొదటి దశ ప్రారంభమైంది. ఏప్రిల్ 2026లో మొదలైన ఈ ప్రక్రియ ఈ యేడాది సెప్టెంబర్‌లో ముగియనున్నది. దేశ ప్రజలకు హామీ ఇచ్చిన విధంగా కులగణన వివరాలను మొదటి దశలోనే సేకరించాలని బీసీ సంఘాలు, మేధావులు విన్నవించగా..మొదటి దశలో ఎస్సీ, ఎస్టీ వర్గాల వివరాలకే పరిమితం చేశారు. బీసీ వర్గాలకు హామీ ఇచ్చిన సమగ్ర కులగణన సంగతేందని అడిగితే.. రెండవ దశలో తప్పకుండా చేపడుతామని మళ్లీ హామీ ఇచ్చారు. ఇప్పుడు.. మొత్తం 16 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో రెండవ దశ జనగణనలో సేకరించనున్న వివరాల నమూనా పత్రాలను కేంద్ర హోంశాఖ ఈ ఏడాది జూన్ 27న విడుదల చేసింది.ప్రభుత్వ సేవలు పొందండి డిజిటల్ పద్ధతిలో జరుగనున్న జనగణనలో భాగంగా..ప్రజలు స్వచ్ఛందంగా తమ కులాన్ని తామే నమోదు చేసుకోవడానికి ప్రత్యేక కాలమ్‌ను సర్వే కాలమ్‌లో చేర్చారు. కుటుంబ పెద్ద తమ కులం ఇదని తానే స్వయంగా తెలిపితే దానిని ఎన్యుమరేటర్ రికార్డ్ చేస్తారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల వారికి ముందే నోటిఫై చేసిన కమ్యూనిటీ కోడ్ నంబర్లను వాడుతారు. మిగతా కులాల వారు మాత్రం తమ కులం ఇది అని చెప్పడం కోసం ప్రత్యేక కాలమ్‌ను ఏర్పాటు చేశారు. కులగణనకు కట్టుబడి ఉన్నామని ప్రకటించిన కేంద్రం ఇందుకోసం ప్రతికులానికీ ఒక యూనిక్ ఐడెంటిఫికేషన్ నెంబర్‌ను కేటాయిస్తుందని సామాజిక శాస్త్రవేత్తలు, బీసీ సామాజిక వర్గాల ప్రజలు ఎదురుచూస్తున్న సమయంలో తీసుకున్న ఈ నిర్ణయం అందరినీ ఆందోళనకు గురిచేస్తున్నది. 1931లో జరిగిన చివరి కులగణనలో తేలిన కులాల సంఖ్య సైతం 4,147 మాత్రమేనని తెలిసి కూడా తప్పుడు పద్ధతిలో గణాంకాలను చేసి విశ్వాసం లేకుండా చేశారని సుప్రీంకోర్టు ఆనాడు ఆ కులగణన నివేదికలను పూర్తిగా తిరస్కరించింది. నేడు ప్రత్యేక కాలమ్ పేరుతో శాస్త్రీయత లేని విధానంలో జరుగుతున్న కులగణననూ పాత విధంగానే చేస్తున్నారని బీసీ సామాజికవేత్తలు, ఉద్యమ నేతలు, మేధావులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

ఈ మధ్యన బిహార్, తెలంగాణ రాష్ట్రాల్లో జరిగిన కులగణన ఒక శాస్త్రీయ నమూనా ప్రకారం చేసినట్టు ఉన్నట్టు తెలుస్తున్నది. ఈ పద్ధతిలో ఎందుకు కులగణన చేయడం లేదోనని మేధావుల అనుమానం. ప్రతి కులానికీ ఒక నెంబర్ కేటాయిస్తూ కులాల పట్టిక ముందే ఎన్యుమరేటర్‌కు అందిస్తే ప్రజా వ్యవహారంలో ఒక కులానికి ఉన్న అనేక మారుపేర్లన్నింటినీ కలిపి ఒకే నెంబర్ ఉంటుంది. ప్రజలు ఇచ్చే సమాచారాన్ని బట్టి ఎన్యుమరేటర్ సరైన నెంబర్‌ను కులం కాలమ్‌లో రాస్తారు. అలా చేయడం వల్ల సరైన శాస్త్రీయ పద్ధతిలో చేసినట్టు కనబడుతుంది. కానీ దానిని తిరస్కరించి ప్రత్యేక కాలమ్‌ను ఏర్పాటు చేసి నేడు బీసీ సామాజిక వర్గాల ప్రజల్లో పలు అనుమానాలు తలెత్తేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని ఆవేదన చెందుతున్నారు.

సామాజిక ఉద్యమకారుల ఆలోచన మేరకు మేధావుల సూచనలను పరిగణనలోకి తీసుకొని ప్రజాభిప్రాయాన్ని గౌరవిస్తూ 2027 జనగణనలో భాగంగా కులగణన చేపట్టాలి. బీసీలకు రావాల్సిన హక్కుల విషయంలో ఆలోచన చేయాలి. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి. కోర్టులు గుర్తించగలిగే ప్రామాణిక గణాంకాలను ఈ కులగణన సాధించి, ప్రజా సంక్షేమానికి బాటలు వేయాలని బీసీ సామాజిక వర్గాల ప్రజలు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. ప్రజాస్వామిక పాలన అంటే మెజారిటీ వర్గాల ఆకాంక్షలకు అండగా నిలబడడమేనని వారు అభిప్రాయపడుతున్నారు.

# విదేశీ వర్సిటీలు మనకెందుకు?



'హైదరాబాద్‌లోనే హార్వర్డ్, ఆక్స్‌ఫర్డ్, ఎంఐటీ వంటి ప్రపంచ స్థాయి సంస్థల విద్యను పొందేలా చేయాలన్నదే నా సంకల్పం. చాలామంది నేతలు తమ పిల్లలను విదేశాల్లో చదువు కోసం పంపాలని అనుకుంటారు. కానీ నేను ప్రపంచంలోని అత్యుత్తమ విద్యను తెలంగాణకు తీసుకురావాలని అనుకుంటున్నాను. యువత భవిష్యత్తు, దేశ నిర్మాణం అనేవి రాజకీయాలకు అతీతంగా ఉండాలి' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విదేశీ యూనివర్సిటీల సందర్శన సందర్భంగా వ్యాఖ్యానించారు.బోధనా సామగ్రి పొందండి విదేశీ విశ్వవిద్యాలయాలు మన దగ్గరకు వస్తే ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థుల సంఖ్య తగ్గుతుంది. తద్వారా బ్రెయిన్ డ్రెయిన్‌ను అరికట్టవచ్చునని ప్రభుత్వం చెప్తున్నది. విద్యార్థులు విదేశాలకు వెళ్లడానికి కారణం కేవ లం అక్కడి విశ్వవిద్యాలయాల్లో చదువు కోసమే కాదు. నాణ్యమైన ఉపాధి, పరిశోధన అవకాశాలు, కెరీర్ అభివృద్ధి, పరిశ్రమలతో అనుసంధానం అనే అంశాలతో ముడిపడి ఉన్నదనేది వాస్తవం. రాష్ట్రంలో వందేండ్లు పూర్తిచేసుకున్న ఘనమైన కీర్తి కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ ఉన్నది. తెలంగాణ సామాజిక, విద్య, సాంస్కృతిక, రాజకీయ చరిత్రలో ఈ వర్సిటీ కీలక పాత్ర పోషించింది. అనేకమంది మేధావులు, శాస్త్రవేత్తలు, క్రీడాకారులు, పరిపాలకులు, ప్రజాప్రతినిధులను ఈ విశ్వవిద్యాలయం తయారుచేసింది. దీనితోపాటు కాకతీయ యూనివర్సిటీ, జేఎన్‌టీయూలను బలోపేతం చేయకుండా విదేశీ విశ్వవిద్యాలయాలు అవసరమా? అనే మౌలిక ప్రశ్న ఇప్పుడు తలెత్తుతున్నది. ప్రపంచంలోని విదేశీ విద్య తెలంగాణకు వస్తే పేద, మధ్యతరగతి విద్యార్థులకు అందుబాటులో ఉంటుందా? లేదా భారీ ఫీజులు చెల్లించగలిగే కొద్దిమంది విద్యార్థులకు మాత్రమే పరిమితమవుతుందా? ప్రస్తుతం తెలంగాణలో 41 విశ్వవిద్యాలయ స్థాయి సంస్థలు ఉన్నాయి. వీటిలో 17 రాష్ట్ర ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు, 8 కేంద్ర విశ్వవిద్యాలయాలు లేదా జాతీయ ప్రాధాన్యతా సంస్థలు, 16 ప్రైవేట్, డీమ్డ్ విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. 2,198 కళాశాలలు కూడా ఉన్నాయి. ఇంత పెద్ద ఉన్నత విద్యావ్యవస్థ మన దగ్గర ఉన్నప్పుడు, దానిని మరింత బలోపేతం చేయడమా? లేదా ప్రపంచ ప్రఖ్యాత విదేశీ విశ్వవిద్యాలయాలను కొత్తగా తీసుకురావడమా?-ఈ రెండింటి మధ్య సమతుల్యతపై చర్చ జరుగాల్సిన అవసరం ఎంతో ఉన్నది. ఆక్స్‌ఫర్డ్, హార్వర్డ్, కేంబ్రిడ్జ్ వంటి ప్రపంచ ప్రఖ్యాత విదేశీ విశ్వవిద్యాలయాలను మన దేశంలోకి ఆహ్వానించాలన్న చర్చ ఎప్పటినుంచో ఉన్నది. నూతన జాతీయ విద్యావిధానం2020లో కూడా ఉన్నత విద్య అంతర్జాతీయాకరణకు ప్రాధాన్యత ఇచ్చింది. యూజీసీ 2023లో విదేశీ ఉన్నత విద్యాసంస్థలు భారత్‌లో క్యాంపస్‌లు ఏర్పాటు చేసుకొనేలా ప్రత్యేక నిబంధనలు తీసుకొచ్చింది. అయితే మన ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు నిధుల కొరత, అధ్యాపకుల కొరత, మౌలిక వసతుల లేమితో కుదేలవుతున్న తరుణంలో విదేశీ విశ్వవిద్యాలయాలకు స్వాగతం పలుకడం వల్ల అసలు ప్రయోజనం ఎవరికి? అనే ప్రశ్న కూడా ఉదయిస్తున్నది.

తెలంగాణలో ఇప్పటికే ఉన్న ప్రైవేటు, డీమ్డ్ విశ్వవిద్యాలయాలు కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చుకున్నాయి. అధిక ఫీజులు, డొనేషన్లు, వివిధ పేర్లతో వసూళ్లు సామాన్య కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారాన్ని మోపుతున్నాయి. ఈ పరిస్థితుల్లో మరో రూపంలో విదేశీ విశ్వవిద్యాలయాలు ప్రవేశిస్తే విద్య మరింత ఖరీదైన వస్తువుగా మారే ప్రమాదం ఉన్నదనే ఆందోళన సహజమే. ప్రభుత్వ విద్యాసంస్థలు బలహీనపడుతున్నకొద్దీ వాటిపై ఆధారపడే పేద, మధ్యతరగతి విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నది. గ్రామీణ ప్రాంతాలు, గిరిజన తండాలు, ఆదివాసీ గూడేలు, సంచార జాతులు, దళితులు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ప్రభుత్వ విశ్వవిద్యాలయాలే ప్రధాన ఆధారం. అయితే విదేశీ వర్సిటీలు తెలంగాణలో ఏర్పాటైతే వాటిలో ఈ వర్గాల విద్యార్థులకు ఏ రకంగా విద్యను అందిస్తారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో 25% సీట్లను పేదలకు ఇవ్వాలని ఉన్నా అమలు చేయలేని పాలకులు రేపు విదేశీ వర్సిటీల్లో ఈ వర్గాల విద్యార్థుల భవిష్యత్తు ఏమిటి? అనే ప్రశ్న మౌలికంగా ఎదురవుతున్నది.

భారత రాజ్యాంగం సామాజిక న్యాయానికి, సమాన అవకాశాలకు పునాది వేసింది. ప్రభుత్వ విద్యాసంస్థల్లో అమలవుతున్న రిజర్వేషన్ విధానం వెనుక చారిత్రక, సామాజిక అసమానతలను తగ్గించాలనే లక్ష్యం ఉన్నది. విదేశీ విశ్వవిద్యాలయాలు రాష్ట్రంలో కార్యకలాపాలు ప్రారంభిస్తే ఈ రాజ్యాంగ విలువలను అవి ఎలా అమలు చేస్తాయి. కేవలం విదేశీ బ్రాండ్ పేరుతో సంస్థలను తీసుకురావడం కాదు, అందరికీ అందుబాటులో ఉండే నాణ్యమైన విద్య, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కూడా నిర్ధారించాలి. విద్యను మార్కెట్‌కు అప్పగించి, పేద విద్యార్థులను బయట నిలబెట్టి ప్రపంచస్థాయి విద్యాసంస్థలు నిర్మించడం సామాజిక న్యాయం కాదు. విదేశీ విశ్వవిద్యాలయాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చి, ఫీజుల విషయంలో నియంత్రణ లేకుండా వదిలేస్తే విద్యారంగంలో వాణిజ్యీకరణ మరింత వేగం పుంజుకొనే ప్రమాదం ఉన్నది. మన దగ్గర ఉన్న విశ్వవిద్యాలయాలను ప్రపంచస్థాయికి తీసుకెళ్లకుండా, ప్రపంచస్థాయి విశ్వవిద్యాలయాలను బయట నుంచి దిగుమతి చేసుకోవడమే అభివృద్ధి నమూనా కాదనే విషయాన్ని పాలకులు గుర్తించాలి. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే స్కిల్ యూనివర్సిటీ వంటి వాటిని ముందుకు తీసుకువస్తున్నది. నైపుణ్యాభివృద్ధి అవసరమే. కానీ నైపుణ్యం నేర్చుకున్న తర్వాత విద్యార్థులకు ఉద్యోగాలు పరిశ్రమలతో అనుసంధానం ఎలా ఉంటుంది?

విదేశీ వర్సిటీల నుంచి మంచి పద్ధతులను నేర్చుకోవచ్చు. అంతర్జాతీయ సహకారాన్ని పెంచుకోవచ్చు. పరిశోధన భాగస్వామ్యాలు చేసుకోవచ్చు. ప్రపంచస్థాయి అధ్యాపకులను ఆహ్వానించవచ్చు. కానీ అదే సమయంలో మన ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను నిర్వీర్యం చేసి విదేశీ సంస్థలపై ఆధారపడటం మాత్రం సరైన విద్యావిధానం కాదు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను ప్రపంచస్థాయికి తీసుకెళ్లే సంకల్పమే అసలైన విద్యా సంస్కరణ. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను బలహీనపరిచి వాటికి ప్రత్యామ్నాయంగా విదేశీ విశ్వవిద్యాలయాలను నిలబెట్టడం మాత్రం విద్యలో సమానత్వానికి ప్రమాదకరం.

# జీఓ 22-ఏ.రద్దు చేయాలి..

**జనసేన నాయకులు మామిడి సాయిలు**




**లింగంపేట్,సెప్టెంబర్04(సూర్యరేఖ)** జీఓ 22-ఏను రద్దు చేయాలని జనసేన పార్టీ ఎల్లారెడ్డి నియోజకవర్గ నాయకులు మామిడి సాయిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జీఓ 22-ఏ కారణంగా రైతులు,సామాన్య ప్రజలు తమ భూములకు సంబంధించిన హక్కులు,లావాదేవీల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు .ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే జీఓ 22-ఏను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భూముల విషయంలో ప్రజలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని కోరారు.ప్రజలకు ఇబ్బందులు కలిగించే నిబంధనలను తొలగించి ,భూసమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని కోరారు.జీఓ 22-ఏ రద్దు చేసి ప్రజలకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో లింగంపేట మండలం పార్టీ నాయకులు ఎల్లమల భాస్కర్ తో పాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సునీల్ జాదవ్ కి5 సన్మానం..



**కామారెడ్డి,సెప్టెంబర్04(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రానికి వచ్చిన అబ్జర్వర్ సునీల్ జాదవ్ ని కామారెడ్డి డిసిసి ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రెడ్డినాయక్ ఘనంగా సన్మానం చేశారు.జిల్లాలో పార్టీ స్థితిగతులపై ఆయనతో మాట్లాడారు.అనంతరం సునీల్ జాదవ్ తో కలిసి నిరసన కార్యక్రమానికి ర్యాలీగా బయలుదేరి వెళ్లారు.రాహుల్ గాంధీపై చేసిన వ్యాఖ్యలకు బిజెపి నాయకులకు మరియు టిఆర్ఎస్ నాయకులకు కౌంటర్ ఇవ్వడం జరిగింది. అనంతరం నిజాంసాగర్ చౌరస్తా హాలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రనాయక్ తోపాటు ఎస్టీసెల్ నాయకులు పాల్గొన్నారు.

# రామంతాపూర్ జ్యోతిరావు పూలే సేవా సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ తొలి మేయర్ కృష్ణస్వామి133వ జయంతి వేడుకలు..







**రామంతాపూర్,సెప్టెంబర్04(సూర్యరేఖ)** హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తొలి మేయర్ కృష్ణస్వామి133వ జయంతి వేడుకలను రామంతాపూర్ జ్యోతిరావు పూలే సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని కృష్ణస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ జేఏసీ చైర్మన్ దీటీ మల్లయ్య ముదిరాజ్ మాట్లాడుతూ...సమాజ అభ్యున్నతి కోసం కృష్ణస్వామి చేసిన సేవలు ఆదర్శప్రాయమని అన్నారు.హైదరాబాద్ నగర అభివృద్ధికి,సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.బడుగు,బలహీన వర్గాల సంక్షేమం, సమసమాజ నిర్మాణం కోసం ఆయన చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు.జ్యోతిరావు పూలే సేవా సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ...కృష్ణస్వామి ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక సమానత్వం,బీసీ వర్గాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.ప్రజా సేవలో ఆయన అందించిన విలువలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మల్లేష్ యాదవ్,కే. లక్ష్మణ్, వినయ్,రాజగోపాల్, వెంకటేష్,శ్రీధర్,అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# చేపల సొసైటీ ప్రెసిడెంట్ గా లింగాల నారాయణ(మారేష్) ఎన్నిక..



**ఖమ్మం,సెప్టెంబర్04(సూర్యరేఖ)** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరాంపురంకు చెందిన చేపల సొసైటీ ప్రెసిడెంట్ గా లింగాల నారాయణ(మారేష్)ఉత్కంఠ భరితంగా సాగిన ఎన్నికల్లో జయ కేతనాన్ని ఎగురవేశారు.చేపల సొసైటీ సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# అంతర్గత రోడ్ల అభివృద్ధే లక్ష్యం..

**జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి**

**రూ.15లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన**



**మరిపెడ,సెప్టెంబర్ 04(సూర్యరేఖ)** గ్రామాల్లో అంతర్గత రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నామని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి అన్నారు.శుక్రవారం మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో బీసీ కాలనీ కామిండ్ల వెంకన్న బజార్‌లో రూ.15 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.సర్పంచ్ బోడ సోమన్న,ఉప సర్పంచ్ ఎస్కే షరీఫ్,పంచాయతీరాజ్ ఏఈ అజయ్‌తో కలిసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా యుగంధర్‌రెడ్డి మాట్లాడుతూ.. .కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు.అబ్బాయిపాలెం గ్రామంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.దర్గాల బజార్‌లో సీసీ రోడ్డు పనులను కూడా పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు.అనంతరం యుగంధర్‌రెడ్డి,సర్పంచ్ బోడ సోమన్న,లను స్థానికులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎస్కే షరీఫ్,వార్డు సభ్యులు జినక ఉపేందర్,నందిపాటి ఉప్పలమ్మ,ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి,గ్రామ నాయకులు అలవాల శ్రీనివాస్‌రావు,బెస్త సంజీవరావు,జినక రామ్మూర్తి,ఏకస్వామి,పరశురాములు,బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో గోపికల వేషధారణలో చిన్నారులు..







**కాప్రా,సెప్టెంబర్ 04(సూర్యరేఖ)**శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో ప్రత్యేక వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినులు సంప్రదాయ గోపికల వేషధారణలో అలరించారు.రంగురంగుల సంప్రదాయ వస్త్రాలు, ఆభరణాలతో చిన్నారులు ముస్తాబై సందడి చేశారు. శ్రీకృష్ణుడి బాల్యలీలలు,గోపికల పాత్రలను ప్రతిబింబించేలా విద్యార్థులు చేసిన వేషధారణ ఆకట్టుకుంది.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు జన్మాష్టమి విశిష్టతను విద్యార్థులకు వివరించారు. వేడుకల్లో విద్యార్థులు,ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# తాపీ కార్మిక సంఘం ఎన్నికల్లో పడవ,కొబ్బరికాయ గుర్తులకు ఓటేయాలి..



**బెల్లంపల్లి,సెప్టెంబర్04(సూర్యరేఖ)** బెల్లంపల్లి తాపీ కార్మిక సంఘం ఎన్నికలు ఈనెల 6న ఆదివారం నిర్వహించనున్నట్లు సంఘ మాజీ ఉపాధ్యక్షుడు ఆవుల కొమురయ్య,మేస్త్రీలు తెలిపారు.అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న సంకరీ కృష్ణ,కు పడవ గుర్తుపై,ప్రధాన కార్యదర్శి పదవికి పోటీ చేస్తున్న ఎలగం శ్రీనివాస్‌కు కొబ్బరికాయ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కార్మికులను కోరారు.తాపీ కార్మికుల సమస్యల పరిష్కారానికి, సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేసే అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని పడవ, కొబ్బరికాయ గుర్తులపై ఓటు వేసి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఎన్నికలు ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.అనంతరం సాయంత్రం ఎన్నికల ఫలితాలను ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు.

# జుక్కల్ సమీపంలో ఆర్టీసీ బస్సు ప్రమాదంపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి..

**క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం..**



**కామారెడ్డి,సెప్టెంబర్04(సూర్యరేఖ)** జుక్కల్ ఎక్స్ రోడ్ దాటి బిచ్కుంద సమీపంలో ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైన ఘటనపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.హైదరాబాద్-1డిపోకు చెందిన బస్సు నంబర్ టిఎస్ 34జెడ్0030(ఎక్స్‌ప్రెస్),సర్వీస్ నంబర్ బీసీకే3,హైదరాబాద్ నుంచి బిచ్కుంద వెళ్తుండగా మధ్యాహ్నం 12గంటల సమయంలో బిచ్కుంద సమీపంలో రోడ్డు పక్కన ఉన్న డివైడర్‌ను ఢీకొని బోల్తా పడింది.ప్రమాద ఘటనపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ ఎండీ,జిల్లా కలెక్టర్,ఎస్పీలతో ఫోన్‌లో మాట్లాడి ప్రమాదానికి గల కారణాలు,ప్రస్తుతం పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో బస్సు డ్రైవర్ అంజనేయులు బస్సు కింద చిక్కుకుని మృతి చెందడం తనను తీవ్రంగా కలిచివేసిందని మంత్రి పేర్కొన్నారు.మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.
బస్సులో మొత్తం 13మంది ప్రయాణికులు ఉన్నారని, వారందరూ సురక్షితంగా బయటపడ్డప్పటికీ కొంతమందికి స్వల్ప గాయాలయ్యాయని అధికారులు మంత్రికి వివరించారు.గాయపడిన ప్రయాణికులను అంబులెన్స్‌ల ద్వారా సమీపంలోని ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.
ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు నాణ్యమైన వైద్యం, మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు.అవసరమైన అన్ని వైద్య సహాయ చర్యలను తక్షణమే చేపట్టాలని సూచించారు. అలాగే,ఆర్ఎం నేతృత్వంలో అధికారులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించాలని, బాధితులకు అవసరమైన అన్ని విధాలుగా అండగా నిలవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.

# కల్లూరు మున్సిపాలిటీలో 9నెలల నుండి జీతాలు లేక మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు..

**నల్ల రిబ్బన్లతో విధుల్లో మున్సిపాలిటీ కార్మికులు;**

**ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేము రాంబాబు**




**ఖమ్మం,సెప్టెంబర్04 (సూర్యరేఖ)** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని పారిశుద్ధ కార్మికులు నేటి నుంచి నల్ల రిబ్బన్లతో విధుల్లో పాల్గొంటూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేమురాంబాబు తెలిపారు.దీనిలో భాగంగా ప్రతిరోజు పనిచేసే వీధులలో ఉన్న ప్రజలకు16వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేస్తున్నామని ఆయన వివరించారు.మాకు జీతాలు లేక తొమ్మిది నెలలు అవుతుందని,జీవన భారం ఎక్కువై కుటుంబం నడవడం కష్టంగా మారిందని పేర్కొన్నారు. పాలకులకు మీరైనా చెప్పండి అంటూ ప్రాధేయపడుతూ ఇంటింటికి ప్రచారం చేస్తామని వారు వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పజేర్మియా,చింతపల్లి శ్రీను,మనిరాజు, అర్జున్, అంజలి,జయమ్మ,సుజాత,మనోజ్,అంజలి,కృష్ణవేణి, యశోద, లతోపాటు దామల దయాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కొండా సురేఖ బర్తరఫ్‌ను ఖండిస్తూ కళ్లకు గంతలతో నిరసన..



**మంచిర్యాల,సెప్టెంబర్04(సూర్యరేఖ)** రాష్ట్ర దేవాదాయ,ధర్మాదాయశాఖ మంత్రి కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించడాన్ని ఖండిస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శుక్రవారం మంచి ర్యాల పట్టణంలోని ఐబీ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.నాయకులు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీలోని పలువురు అగ్రనేతలు పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించిన సందర్భాల్లో చర్యలు తీసుకోకుండా, బీసీ వర్గానికి చెందిన కొండా సురేఖపై సంబంధం లేని వ్యాఖ్యల విషయంలో చర్యలు తీసుకోవడం అన్యాయమని విమర్శించారు.రాష్ట్ర జనాభాలో56 శాతం ఉన్న బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. సామాజిక న్యాయం సాధిస్తామని,బీసీలకు కాంగ్రెస్ పార్టీలో అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పిన పార్టీ ప్రస్తుతం బీసీ సమాజానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.కొండా సురేఖపై తీసుకున్న బర్తరఫ్ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో కొండా సురేఖకు బాసటగా నిలిచి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్,కర్రే లచ్చన్న,రాష్ట్ర నాయకులు గజ్జల్లి వెంకటయ్య,తెలంగాణ బీసీ కులాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు మాచర్ల సదానందం,నాయకులు శాఖపురి భీమ్‌సేన్,వేముల అశోక్,వేముల కిరణ్, చంద్రగిరి చంద్రమౌళి,ఎండీ లతీఫ్,సురేంద్రచారి, చెలిమెల అంజయ్య,గగ్గూరి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ ఫలాలు..

సర్పంచ్ ఆంగోత్ రజిత రవీందర్

చింతలగడ్డ తండాలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ..



**మరిపెడ,సెప్టెంబర్04(సూర్యరేఖ)** అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని చింతలగడ్డ తండా సర్పంచ్ ఆంగోత్ రజిత రవీందర్ అన్నారు.శుక్రవారం మరిపెడ మండలం చింతలగడ్డ తండా గ్రామపంచాయతీలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ రజిత రవీందర్ మాట్లాడుతూ..ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.స్మార్ట్ రేషన్ కార్డులు పొందిన లబ్ధిదారులు రేషన్ సరుకులతో పాటు అర్హత మేరకు లభించే వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గ్రామంలో ప్రజలకు ఎదురయ్యే సమస్యలను పంచాయతీ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని సర్పంచ్ హామీ ఇచ్చారు.స్మార్ట్ రేషన్ కార్డులు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, గ్రామపంచాయతీకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు,నాయకులు,కార్యకర్తలు,మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు సొంతిళ్లు..

ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం ప్రారంభించిన యుగంధర్‌రెడ్డి

**మరిపెడ,సెప్టెంబర్04(సూర్యరేఖ)**



ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు సొంతింటి కల సాకారం అవుతోందని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి అన్నారు.శుక్రవారం ఆయన మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో గంధసిరి ఉమా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా యుగంధర్‌రెడ్డి మాట్లాడుతూ... పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయంతో ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకుని లబ్ధి పొందాలని కోరారు.అనంతరం యుగంధర్‌రెడ్డి,సర్పంచ్ బోడ సోమన్న లను స్థానికులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎస్‌కే షరీఫ్,మాజీ ఎంపీటీసీ జినక వీరయ్య,వార్డు సభ్యులు జినక ఉపేందర్,నందిపాటి ఉప్పలమ్మ,గ్రామ నాయకులు పరశు రాములు,రామ్మూర్తి,సంజీవరావు,ఏకస్వామి,బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకలకు బదులు సేవా కార్యక్రమం..

అనాథలైన చిన్నారుల కుటుంబానికి నిత్యావసర వస్తువుల పంపిణీ..




**మందమర్రి,సెప్టెంబర్04(సూర్యరేఖ)** పుట్టినరోజు వేడుకలను పక్కనపెట్టి నిరుపేద కుటుంబానికి మహమ్మద్ ఆబిద్ అండగా నిలిచారు ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆయన పుట్టినరోజు సందర్భంగా మందమర్రి పట్టణంలోని పాలచెట్టు ఏరియా డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో అనాథలైన ఇద్దరు చిన్నారుల కుటుంబానికి నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు.కాలనీకి చెందిన చంటి రమేష్,మల్లేశ్వరి దంపతులు ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందారు.వీరికి ఇద్దరు పిల్లలు ఉండగా,కుటుంబానికి ఆధారంగా ఉన్న తల్లిదండ్రులు ఇద్దరూ మృతి చెందడంతో చిన్నారులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.వృత్తిరీత్యా లేబర్ పనులు చేసుకుంటూ జీవనం సాగించిన ఈ కుటుంబ పరిస్థితిని స్థానికులు ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ సభ్యుల దృష్టికి తీసుకువచ్చారు.దీంతో సొసైటీ సభ్యులు స్పందించి మహమ్మద్ ఆబిద్‌ను సంప్రదించి కుటుంబ పరిస్థితిని వివరించారు.విషయం తెలుసుకున్న ఆయన తన పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమం చేపట్టేందుకు ముందుకు వచ్చి చిన్నారుల కుటుంబానికి నిత్యావసర సరుకులను అందజేశారు.ఈ సందర్భంగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నందిపాటి రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. చంటి రమేష్,మల్లేశ్వరి దంపతుల పిల్లలకు రానున్న రోజుల్లో చదువుతో పాటు ఇతర అవసరాల్లోనూ సొసైటీ అండగా ఉంటుందని తెలిపారు.పరిసర ప్రాంతాల్లో ఎవరైనా ఆపదలో ఉన్నా,సహాయం అవసరమైనా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.పుట్టినరోజును వేడుకలకు మాత్రమే పరిమితం చేయకుండా సేవా కార్యక్రమానికి అంకితం చేసి నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన మహమ్మద్ ఆబిద్‌కు ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పృథ్వి,మధు,ఎండి జావిద్ పాషా,శ్రీనివాస్,మామిడి అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడ గడిలో నేడు ఉట్ల పండుగ..

యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు..

ఏర్పాట్లను పరిశీలించిన 13వ వార్డు కౌన్సిలర్ గంట్ల సుజాత మహిపాల్‌రెడ్డి



**మరిపెడ,సెప్టెంబర్04(సూర్యరేఖ)**శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా మరిపెడ పట్టణంలోని 13వ వార్డు గడి ఆవరణలో శనివారం సాయంత్రం యాదవ సంఘం ఆధ్వర్యంలో ఉట్ల పండుగను ఘనంగా నిర్వహించనున్నారు.ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తవుతున్నాయి.పండుగ ఏర్పాట్లను 13వ వార్డు కౌన్సిలర్ గంట్ల సుజాత మహిపాల్‌రెడ్డి శుక్రవార పరిశీలించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ గంట్ల సుజాత మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ...శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా నిర్వహించే ఉట్ల పండుగను భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.పండుగకు చిన్నారులు,మహిళలు,యువతతో పాటు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు.ఉట్ల పండుగకు వార్డు ప్రజలతో పాటు మరిపెడ పట్టణ ప్రజలందరూ పెద్ద సంఖ్యలో హాజరై శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కౌన్సిలర్ గంట్ల సుజాత మహిపాల్‌రెడ్డి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో నాయకుడు ఖయ్యూం,మున్సిపాలిటీ సిబ్బంది ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ వేషధారణలో విద్యార్థుల సందడి..

శంకర హైస్కూల్,విజినరీ స్కూల్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు..

**నిజాంపేట,సెప్టెంబర్04 (సూర్యరేఖ)**




మండల కేంద్రంలోని శ్రీశంకర హైస్కూల్,విజినరీ స్కూల్,ల ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో ముస్తాబై గ్రామంలోని పురవీధుల్లో సందడి చేశారు.విద్యార్థులు వేషధారణలతో ఊరేగింపుగా తిరుగుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగ విశిష్టతను చాటారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజిత్,భాస్కర్ రెడ్డి,లు మాట్లాడుతూ...విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాలు,పండుగల విశిష్టతను తెలియజేయడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఇరు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అక్రమ పశువుల తరలింపుపై టాస్క్‌ఫోర్స్ కొరడా..

57పశువులు స్వాధీనం..11మంది అదుపులోకి..5 క్యాంపర్ వాహనాలు సీజ్




**మందమర్రి,సెప్టెంబర్04,(సూర్యరేఖ)** అక్రమంగా పశువులను తరలిస్తున్న ముఠాలపై రామగుండం పోలీస్ కమిషనరేట్ టాస్క్‌ఫోర్స్, నార్కోటిక్ టీమ్ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వరుస తనిఖీలు నిర్వహించింది.కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ రావు నేతృత్వంలో చేపట్టిన ఈ తనిఖీల్లో రెండు వేర్వేరు ఘటనల్లో భారీగా పశువులు పట్టుబడ్డాయి. మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని టోల్‌ప్లాజా వద్ద కౌటాల నుంచి జగిత్యాల జిల్లా రాజారాంపల్లి మార్కెట్‌కు పశువులను తరలిస్తున్న మూడు మహీంద్రా క్యాంపర్ వాహనాలను పోలీసులు అడ్డుకుని తనిఖీ చేశారు.అట్టి వాహనాల్లో 13 ఆవులు,17దూడలు కలిపి 30పశువులు ఉన్నట్లు గుర్తించారు.ఈ ఘటనలో ముగ్గురు డ్రైవర్లు, నలుగురు హెల్పర్లను కలిపి ఏడుగురిని అదుపులోకి తీసుకుని,మూడు వాహనాలు,నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.అదేవిధంగా తాళ్లగురిజాల పోలీస్ స్టేషన్ పరిధిలోని తాళ్లగురిజాల గ్రామంలో బెజ్జూర్ నుంచి రాజారాంపల్లి మార్కెట్‌కు పశువులను తరలిస్తున్న రెండు మహీంద్రా క్యాంపర్ వాహనాలను టాస్క్‌ఫోర్స్ బృందం పట్టుకుంది.వాటిలో 20ఆవులు,7దూడలు కలిపి 27పశువులు ఉన్నట్లు గుర్తించారు. ఈ ఘటనలో ఇద్దరు డ్రైవర్లు,ఇద్దరు హెల్పర్లను అదుపులోకి తీసుకుని, రెండు వాహనాలు,రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.రెండు ఘటనల్లో కలిపి 57పశువులు,ఐదు మహీంద్రా క్యాంపర్ వాహనాలు,ఆరు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని 11మందిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.పట్టుబడిన వారిపై సంబంధిత పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేసి,నిందితులు, వాహనాలు,మొబైల్ ఫోన్లు,పశువులను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం సంబంధిత ఎస్‌హెచ్‌ఓలకు అప్పగించినట్లు వెల్లడించారు.అక్రమ పశువుల తరలింపుపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని,నిబంధనలకు విరుద్ధంగా పశువులను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## ఉప్పల్ శ్రీసరస్వతీ శిశు మందిర్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు..







**ఉప్పల్,సెప్టెంబర్04 (సూర్యరేఖ)** ఉప్పల్ శ్రీసరస్వతీ శిశు మందిర్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల మాతాజీల ప్రత్యేక కృషితో చిన్నారులు శ్రీకృష్ణుడు,గోపికల వేషధారణలో పాల్గొని అలరించారు.విద్యార్థినీ, విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో ముస్తాబై, శ్రీకృష్ణుడి బాల్య లీలలను ప్రతిబింబించేలా ఆకట్టుకునే ప్రదర్శనలు ఇచ్చారు.ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన చక్కటి సంగీతం, నృత్యాలు,సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి.చిన్నారుల శ్రీకృష్ణ, గోపికల వేషధారణలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి .ముఖ్యంగా విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను అందంగా అలంకరించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.చిన్నారులతో కన్నుల పండుగగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహించడంపై తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. భారతీయ సంస్కృతి,సంప్రదాయాలు,పండుగల విశిష్టతను విద్యార్థులకు తెలియజేసే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పాఠశాల నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా ఉప్పల్ సరస్వతీ శిశుమందిర్ కోశాధికారి ఉప్పోజి బలవంతచారి మాట్లాడుతూ...మాతాజీల ప్రత్యేక కృషితో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్నారని తెలిపారు.తల్లిదండ్రులు కూడా తమ పిల్లల వేషధారణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో కార్యక్రమం మరింత ఆకర్షణీయంగా మారిందన్నారు.చిన్నారుల ప్రతిభను ప్రోత్సహించడంతో పాటు,మన సంస్కృతి, సంప్రదాయాలపై వారికి అవగాహన కల్పించేందుకు ఇలాంటి వేడుకలు ఎంతో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు.

# కాంగ్రెస్ సర్కార్ 1000రోజుల పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదు..




100రోజుల్లో హామీలు..1000 రోజులైనా అమలుకు నోచుకోలేదు..

హామీల అమలులో కాంగ్రెస్ పూర్తిగా విఫలం..

మాజీ మంత్రి డీఎస్ రెడ్యానాయక్

మరిపెడలో బీఆర్ఎస్ నిరసన,వంటావార్పు..

బాకీ కార్డుల పంపిణీ..

**మరిపెడ,సెప్టెంబర్04(సూర్యరేఖ)** కాంగ్రెస్ ప్రభుత్వం 1000రోజుల పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన 100రోజుల్లో అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్..వెయ్యి రోజులు గడిచినా వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని మాజీ మంత్రి,మాజీ డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలో నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా వంటావార్పు నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ బాకీ కార్డులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డీఎస్ రెడ్యానాయక్ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రకటించిన 420హామీలు, 13డిక్లరేషన్లు, ఆరు గ్యారంటీల అమలు పూర్తిస్థాయిలో జరగలేదని



ఆరోపించారు .రైతులు,మహిళలు, నిరుద్యోగులు, ఉద్యోగ వర్గాలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించిందన్నారు.రైతులకు ఎకరాకు రూ.15 వేల రైతు భరోసా,వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు,మహిళలకు నెలకు రూ.2,500,రూ.500కే గ్యాస్ సిలిండర్, వికలాంగులకు నెలకు రూ.6 వేల పింఛన్,పెన్షన్ల పెంపు,నిరుద్యోగ భృతి,రెండు లక్షల ఉద్యోగాలు,కల్యాణలక్ష్మి కింద తులం బంగారం,విద్యా భరోసా కార్డు వంటి హామీల అమలు పరిస్థితిపై ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఎరువుల కోసం తీసుకొచ్చిన యాప్ విధానం రైతులకు అదనపు ఇబ్బందులు తెచ్చిపెడుతోందని విమర్శించారు.ఈ నిరసనలో బీఆర్ఎస్ నాయకులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.హామీల అమలులో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశంతో బాకీ కార్డులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా లైబ్రరీ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు,డోర్నకల్ యువ నాయకుడు డీఎస్ రవిచంద్ర,మండల బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు, సర్పంచులు,ప్రజాప్రతినిధులు,సీనియర్ నాయకులు ,గ్రామ శాఖల నాయకులు, యువకులు, మహిళలు, వృద్ధులు,సోషల్ మీడియా వారియర్స్ తదితరులు పాల్గొన్నారు.

## నందిగామ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం.. ఇద్దరు మృతి..



**నిజాంపేట,సెప్టెంబర్04(సూర్యరేఖ)** నిజాంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని నందిగామ గ్రామ శివారులో సిద్ధిపేట--మెదక్ ప్రధాన రహదారిపై నిర్మాణంలో ఉన్న వంతెన సమీపంలో గురువారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు.ఈ మేరకు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...నాందేడ్ జిల్లాకు చెందిన గణేష్ మోటార్ సైకిల్ నంబర్ ఎం.హెచ్29 ఏక్యూ6433పై నిర్మల్‌కు చెందిన పవార్ అనిల్ అలియాస్ వినోద్‌ను వెనుక కూర్చోబెట్టుకుని నిర్మల్ నుంచి కొమురవెల్లి వైపు ప్రయాణిస్తున్నారు.నందిగామ గ్రామ శివారులో నిర్మాణంలో ఉన్న వంతెన సమీపంలో ఉన్న స్పీడ్ బ్రేకర్‌ను గమనించకుండా గణేష్ అధిక వేగంతో వాహనం నడపడంతో బైక్ అదుపుతప్పి వంతెనపై నుంచి కిందపడిపోయింది.ఈ ప్రమాదంలో గణేష్, పవార్ అనిల్ అలియాస్ వినోద్‌లకు తల భాగంలో తీవ్ర గాయాలు కావడంతో సంఘటనా స్థలంలోనే మృతి చెందారు.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి సంబంధించిన వివరాలను సేకరించారు.మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతుడు అనిల్ భార్య గీత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రంలో ఉచిత దుస్తుల పంపిణీ..



**నిజాంపేట,సెప్టెంబర్04(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని అంగన్వాడీ-2వ సెంటర్‌లో శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా చిన్నారులకు శ్రీకృష్ణుడు,గోపికల వేషధారణ వేయించి అలరించారు.అనంతరం అక్షరాభ్యాసం, అన్నప్రాశన కార్యక్రమాలను నిర్వహించారు. చిన్నారులకు ప్రభుత్వం అందించే ఉచిత దుస్తులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ ఎదుగని అరుణ మాట్లాడుతూ...కృష్ణాష్టమి సందర్భంగా చిన్నారులకు శ్రీకృష్ణుడు,గోపికల వేషధారణ వేయించామని తెలిపారు .అలాగే అక్షరాభ్యాసం,అన్నప్రాశన కార్యక్రమాలను నిర్వహించామని,ఈ కార్యక్రమాలను ప్రతినెలా చేపడతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు నజీమా బేగం,ఆయా,మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## చిలుకానగర్ డివిజన్ లో ఘనంగా ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు..

ముఖ్యఅతిథులుగా హాజరైన ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి మందమల పరమేశ్వర్ రెడ్డి,బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్




**చిలుకానగర్,సెప్టెంబర్04(సూర్యరేఖ)** చిలుకానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు మర్రిచెట్టు వద్ద ఘనంగా నిర్వహించారు.వేడుకలకు ముఖ్యఅతిథులుగా ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మందమల పరమేశ్వర్ రెడ్డి,మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్ కుమారుడు బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,బోడుప్పల్ మాజీ కార్పొరేటర్లు బింగి అంజయ్య యాదవ్,రాసాల వెంకటేష్ యాదవ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా రాజేష్ ముదిరాజ్ తో కేకును కట్ చేపించి, శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మర్రిచెట్టు వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం లో బస్తీకి చెందిన పెద్దలు,కుటుంబ సభ్యులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, యూత్ సభ్యులు,క్రైస్తవ మత పెద్దలు పాల్గొని రాజేష్ ముదిరాజును శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రాజేష్ ముదిరాజ్ మాట్లాడుతూ...తనపై ప్రేమ అభిమానంతో కార్యక్రమానికి వచ్చే శుభాకాంక్షలు తెలిపిన వివిధ పార్టీల నాయకులకు,కాలనీ పెద్దలకు, అన్నా తమ్ముళ్లకు,అక్క చెల్లెళ్లకు,యూత్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా రామంతాపూర్ లో "వంటా వార్పు"..



**రామంతాపూర్,సెప్టెంబర్04(సూర్యరేఖ)**కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన "వంటా వార్పు"నిరసన కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని రామంతాపూర్,హబ్సిగూడ,వెంకట్ రెడ్డినగర్ మూడు డివిషన్ల నేతల ఆధ్వర్యంలో నిర్వహించిన వంటా వార్పు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు.మహిళలకు నెలకు రూ2,500,కేసీఆర్ కిట్, కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాలలో తులం బంగారం,విద్యార్థినులకు స్కూటీలు అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ఎమ్మెల్యే విమర్శించారు.ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి,అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న నిరసన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్ గంథం జ్యోత్స్న నాగేశ్వరరావు,రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి,గంధం నాగేశ్వరరావు,బాబుయాదవ్,డాక్టర్ చారి,రజితారెడ్డి, కాలేరు జై నవీన్,వీరేందర్,సూరం శంకర్,చాంద్ పాషా కొప్పు నర్సింగ్ రావు,లక్ష్మి,దినేష్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, విద్యార్థులు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నెహ్రూనగర్‌లో మంచినీటి పైపులైన్ పనులను పరిశీలించిన


రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ రఫీక్



**రామంతాపూర్, సెప్టెంబర్04 (సూర్యరేఖ)** రామంతాపూర్ డివిజన్ నెహ్రూ నగర్‌లో ప్రజలకు మెరుగైన మంచినీటి సరఫరా అందించేందుకు చేపడుతున్న పైపులైన్ పనులను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ రఫీక్ శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా పైపులైన్ పనుల పురోగతిని ఆయన స్వయంగా పరిశీలించి, సంబంధిత వాటర్ వర్క్స్ సిబ్బందితో మాట్లాడారు. పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, వేగవంతంగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు.పైపులైన్ పనుల కారణంగా స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నెహ్రూనగర్ ప్రజలకు నిరంతరంగా, మెరుగైన మంచినీటి సరఫరా అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మహమ్మద్ రఫీక్ తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారంపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని,ప్రజలకు అవసరమై న మౌలిక వసతులు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో వాటర్ వర్క్స్ సిబ్బంది కేబుల్ అశోక్,వరలక్ష్మి,లావణ్యరెడ్డి, ఆదినారా యణ ,ఎం.డి. నయీమ్,ఎం.డి.షకీల్, స్వామి,సాయి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,తోకల శ్రీనివాస్ రెడ్డి





**రాజేంద్రనగర్,సెప్టెంబర్04(సూర్యరేఖ)** శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని అత్తాపూర్ ఇస్కాన్ దేవాలయంలో జన్మాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,కంటెస్టెడ్ ఎమ్మెల్యే కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని శ్రీకృష్ణుడికి అభిషేకాలు,పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు.ఆలయానికి చేరుకున్న నాయకులకు ఇస్కాన్ దేవాలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు.జన్మాష్టమి సందర్భంగా ఆలయాన్ని పుష్పాలతో అందంగా అలంకరించడంతో పాటు శ్రీకృష్ణుడికి ప్రత్యేక అలంకరణ చేశారు.ఆలయ ప్రాంగణంలో భక్తుల హరినామ సంకీర్తనలు,భజనలు,ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి,తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...శ్రీకృష్ణుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో,సకల శుభాలతో,ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు .ధర్మాన్ని,న్యాయాన్ని,మానవతా విలువలను ఆచరించాలనే శ్రీకృష్ణుడి సందేశాన్ని ప్రతి ఒక్కరూ జీవితంలో పాటించాలని కోరారు.శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం ప్రజల జీవితాల్లో ఆనందం,శాంతి,సంపదలను తీసుకురావాలని ఆకాంక్షిస్తూ నియోజకవర్గ ప్రజలకు,రాష్ట్ర ప్రజలకు జన్మాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు.అత్తాపూర్ ఇస్కాన్ దేవాలయంలో నిర్వహించిన వేడుకలకు రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొని శ్రీకృష్ణుడిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.జన్మాష్టమి సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఆలయ పరిసరాలు భక్తి వాతావరణాన్ని సంతరించుకున్నాయి.భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.వేడుకలు ప్రశాంతంగా జరిగేలా నిర్వాహకులు చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మల్లారెడ్డి,కొమరన్న,బొక్క బాల్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,తలారి చిన్న,అమరేందర్ రెడ్డి,విజయ్,జిత్తు సింగ్,జయానాథ్ రెడ్డి,రాజు పైలాన్,శశికాంత్ శర్మ,విజయ రాథోడ్,లకన్,బాలకృష్ణ, కిట్టు, సాయికుమార్,వెంకటరెడ్డి,మసూదన్ రెడ్డి,శంకర్ రెడ్డితో పాటు స్థానిక నాయకులు,యువకులు,భక్తులు,ఇస్కాన్ దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## హామీలు విస్మరించిన గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాలు..

**కార్మికుల హక్కుల కోసం టీబీజీకేఎస్ పోరాటం కొనసాగుతుంది..**

**కాసిపేట-2గనిపై కరపత్రాల పంపిణీ..**



**మందమర్రి,సెప్టెంబర్04(సూర్యరేఖ)** తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) పిలుపు మేరకు కాసిపేట-2గని ఆవరణలో శుక్రవారం కరపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కార్మికుల సమస్యలు,ఎన్నికల సమయంలో గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాలు ఇచ్చిన హామీలను ప్రస్తావిస్తూ టీబీజీకేఎస్ నాయకులు ఆ సంఘాలపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.ఈ సందర్భంగా కాసిపేట-2గని టీబీజీకేఎస్ నాయకులు సారంగపాణి మాట్లాడుతూ...కార్మికుల ఎన్నికల సమయంలో గుర్తింపుప్రాతి నిధ్య సంఘాల నాయకులు అనేక హామీలు ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన అనంతరం వాటిని విస్మరించారని ఆరోపించారు. ముఖ్యంగా కార్మికులకు సొంతింటి పథకం కింద రూ.20లక్షల వడ్డీలేని రుణం, 250 గజాల స్థలం కల్పిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.అలాగే కార్మికుల ఆదాయంపై ఇన్‌కమ్ ట్యాక్స్ మాఫీ,హైదరాబాద్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు వంటి హామీలను కూడా ఇచ్చారని,ప్రస్తుతం వాటి అమలుపై పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో సింగరేణిలో రాజకీయ జోక్యాన్ని అడ్డుకుంటామని చెప్పిన నాయకులే.. ఇప్పుడు సింగరేణిలో మితిమీరిన రాజకీయ జోక్యానికి పాల్పడుతున్నారని సారంగపాణి ప్రశ్నించారు. కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్‌లో మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు.కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం టీబీజీకేఎస్ నిరంతరం పోరాడుతుందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మస్కా రమేష్,ఇందూరు శ్రీను, ఆయిల్ రవి,మీసా రాజేష్,కొమురెల్లి,అపరాధ సతీష్,సుమన్,పోషం,వెంకటేష్ తదితర టీబీజీకేఎస్ నాయకులు,కార్మికులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి 1000రోజుల పాలనలో ప్రజలకు ఒరిగిందేమిటి.?

**ఆరు గ్యారెంటీలు..420 హామీలు..ప్రజలకు నరకం చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం:**

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**




**నాచారం,సెప్టెంబర్04(సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం 1000రోజుల పాలనలో తెలంగాణ ప్రజలను మోసం చేసిందని ఆరోపిస్తూ భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో చేపడుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం నాచారం,హెచ్ఎంటినగర్ డివిజన్ల బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్,మేడల మల్లికార్జున్ గౌడ్ ఆధ్వర్యంలో యూకే సినీప్లెక్స్ వద్ద రోడ్డుపై వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి హాజరై రోడ్డుపై వంటావార్పు కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలు,420 హామీల పేరుతో అధికారంలోకి వచ్చి, ప్రస్తుతం రాష్ట్ర ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని విమర్శించారు.ఒకవైపు హైడ్రా పేరుతో పేద,మధ్యతరగతి ప్రజల నివాసాలను కూల్చివేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.మరోవైపు 22-ఏ నిషేధిత జాబితా పేరుతో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న ఇళ్లను సైతం నిషేధిత జాబితాలో చేర్చి ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నారని అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే తగిన గుణపాఠం చెబుతారని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్,శ్రీనివాస్ రెడ్డి తదితర బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కుంకుమార్చన కార్యక్రమం..



**నిజాంపేట,సెప్టెంబర్04(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని పెద్దమ్మ దేవాలయంలో శ్రావణ శుక్రవారం,శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో గ్రామ మహిళలచే కుంకుమార్చన కార్యక్రమాన్ని శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.గ్రామ పురోహితులు వేలేటి లక్ష్మణ శాస్త్రి ఆధ్వర్యంలో మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కుంకుమార్చన చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ కులస్తులు మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో గ్రామ పురోహితులు వేలేటి లక్ష్మణ శాస్త్రి ఆధ్వర్యంలో గ్రామ మహిళలచే కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.అమ్మవారి దయతో గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని,పాడిపంటలు సుభిక్షంగా పండాలని అమ్మవారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు.అనంతరం గ్రామస్తులకు అన్నదాన ప్రసాదాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు,ముదిరాజ్ కులస్తులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అత్తాపూర్ ఇస్కాన్‌లో వైభవంగా కృష్ణ జన్మాష్టమి వేడుకలు..



**రాజేంద్రనగర్,సెప్టెంబర్04(సూర్యరేఖ)** అత్తాపూర్ ఇస్కాన్ ఆలయంలో కృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో వైభవంగా జరుగుతున్నాయి.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు,అభిషేకాలు,భక్తి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.కృష్ణుడికి 1,000కిలోల పుష్పాలతో మహాభిషేకం నిర్వహించడంతో పాటు,ఆలయ ప్రాంగణాన్ని సుమారు10,000 కిలోల పుష్పాలతో సుందరంగా అలంకరించారు.వృందావనం నుంచి ప్రత్యేకంగా తీసుకువచ్చిన శృంగార వస్త్రాలతో స్వామివారికి విశేష అలంకరణ చేశారు.దేశంలోని వివిధ ప్రాంతాలతో పాటు ఆస్ట్రేలియా,మాయాపూర్ నుంచి కూడా భక్తులు వేడుకలకు తరలివచ్చారు.సుమారు లక్ష మంది భక్తులకు దర్శన అవకాశం కల్పించడంతో పాటు,దాదాపు లక్ష మందికి మహా అన్నదానం నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,పొన్నం ప్రభాకర్,శ్రీహరి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.పలువురు మంత్రులు,ఎంపీలు,ఎమ్మెల్యేలు, ప్రభుత్వ అధికారులు,ప్రముఖులు వేడుకలకు హాజరుకానున్నారు.భక్తుల హరినామ సంకీర్తనలు,ప్రత్యేక పూజలు,పుష్పాలంకరణలతో అత్తాపూర్ ఇస్కాన్ ఆలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

## కృష్ణష్టామి వేడుకల్లో మురిపించిన కావియన్,అన్విక చిన్నారులు..



**నాంపల్లి,హైద్రాబాద్ ,సెప్టెంబర్04(సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ డివిజన్ పరిధి బాలాజీనగర్ ప్రాంతంలో గల మాస్టర్ కిడ్స్ అకాడమీ స్కూల్ లో కృష్ణష్టామి వేడుకలు అట్టహాసంగా నిర్వహిం చారు.ఈ కార్యక్రమ ంలో విజయ్ కుమార్,మౌనిక దంపతుల పిల్లలు కావియన్, అన్విక బుడిబుడి నడకల చిన్నారులు పాఠశాలలో ప్రదర్శనల్లో వేడుకల్లో శ్రీకృష్ణుడు,ఎ రాధాదేవి వేషధారణలో అలరించారు. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శన లు ,నృత్యాలు,భక్తిగీతాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని శ్రీకృష్ణుడి బాల్యలీలలను ప్రదర్శించారు.ఈ వేడుకలతొ పాఠశాల ఆవరణం పండుగ వాతావరణం నెలకొంది. ఉపాధ్యాయులు విద్యార్థులకు శ్రీకృష్ణాష్టమి విశిష్టతను వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23, Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713

# బీసీ మహిళా మంత్రిని పదవి నుంచి తొలగించడం తీవ్రంగా ఖండిస్తున్నాం..

**కాంగ్రెస్‌లో బీసీలకు ఒక న్యాయం..రెడ్లకు మరో న్యాయమా.?**

**బీసీలను అణగదొక్కే రాజకీయ కుట్రలను సహించం..**

**నరెడ్ల శ్రీనివాస్**




**మంచిర్యాల,సెప్టెంబర్04(సూర్యరేఖ)** బీసీ సామాజిక వర్గానికి చెందిన తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించడాన్ని బీసీ సమాజ్ తీవ్రంగా ఖండిస్తోందని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ అన్నారు.ఆమె కుమార్తె కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలకు బాధ్యురాలిని చేస్తూ మంత్రి పదవి నుంచి తొలగించడం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.శుక్రవారం మంచిర్యాలలో నిర్వహించిన కార్యక్రమంలో నరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీలో బీసీలకు ఒక విధానం,రెడ్డి సామాజిక వర్గానికి మరో విధానం అమలవుతోందని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు గతంలో పలు సందర్భాల్లో బహిరంగంగా పార్టీపై విమర్శలు చేసినప్పటికీ, వారిపై ఇదే స్థాయిలో కఠిన చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు.కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీపై బహిరంగంగా విమర్శలు చేసిన సందర్భాలు ఉన్నప్పటికీ, ఆయన విషయంలో ఒక విధంగా,బీసీ నాయకుల విషయంలో మరో విధంగా వ్యవహరించడం ఏమిటని నిలదీశారు."బీసీ మహిళా మంత్రికి ఒక న్యాయం.. రెడ్డి నాయకులకు మరో న్యాయమా?"అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో రెడ్డి సామాజిక వర్గానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ,బీసీలను రాజకీయంగా అణగదొక్కే ప్రయత్నాలు జరుగుతున్నాయని నరెడ్ల శ్రీనివాస్ విమర్శించారు.బీసీలకు రాజకీయంగా ఎదిగే అవకాశం వచ్చిన ప్రతిసారీ వారిని బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. బీసీలను కేవలం ఓట్ల కోసం ఉపయోగించుకుని, అధికారం విషయంలో మాత్రం అణగదొక్కే రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీ స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు.అన్ని సామాజిక వర్గాలకు సమాన న్యాయం చేయాలని కోరారు.తెలంగాణలోని బీసీ మంత్రులు, ప్రజాప్రతినిధులు,నాయకులు కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలను గమనించి బీసీల ఆత్మగౌరవ పరిరక్షణకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఎలాంటి రాజకీయ నిర్ణయాన్నైనా బీసీ సమాజ్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, బీసీలకు న్యాయం జరిగే వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం కొనసాగిస్తామని నరెడ్ల శ్రీనివాస్ స్పష్టం చేశారు. బీసీలను అణగదొక్కే రాజకీయాలకు తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని,బీసీల రాజకీయ చైతన్యాన్ని ఇక అడ్డుకోలేరని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ జిల్లా ఉపాధ్యక్షులు వైద్య భాస్కర్,బొలిశెట్టి లక్ష్మణ్, జిల్లా నాయకులు బియ్యాల సత్తయ్య,జక్కం రవీందర్,పట్టణ నాయకులు వెన్నంపల్లి మురళి,గుండ్ల లక్ష్మణ్,ఎండి షఫీ,కొడుకా మోహన్,పల్లపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జియాగూడలో తెలంగాణ ఉద్యమనేత శ్రీనివాస్ గుప్తా నేతృత్వంలో కాంగ్రెస్ వైఫల్యాలపై బీఆర్ఎస్ వంట వార్పు ..




**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్04(సూర్యరేఖ)** కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ జియాగూడ డివిజన్ పరిధిలోని గోపి హోటల్ సర్కిల్ లో తెలంగాణ ఉద్యమనేత శ్రీనివాస్ గుప్తా నేతృత్వంలో బీఆర్ఎస్ శ్రేణులు వంట వార్పు కార్యక్రమం నిర్వహించి నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వంపూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వంటావార్పు కార్యక్రమం నిర్వహించి అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రంగాపరంధాములు,నరహరి చారి,మంతటి నర్సిములు,సి. బాబు,కిశోర్,దేవేందర్ సాగర్,వినోద్,హేమంత్,అనిత,సంగీత తదితర నాయకులు,కార్యకర్తలు,స్థానికులు పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై నిరసనను వ్యక్తం చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పరశురామ సేవా మండల్ అధ్యక్షుడు నవరతన్ నవరత్న ఇండోరియా బృందం..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్04(సూర్యరేఖ)** హైదరాబాద్ లోని కిషన్ బాగ్ మూసీనది తీరాన ఉన్న ప్రసిద్ధ చారిత్రక శివాలయమే కాశీ బుగ్గ దేవాలయంలో బజరంగ్ దళ్ లక్ష్మణ్ యాదవ్ సోదరి వివాహం శాస్త్రోక్తన్గా ఘనంగా నిర్వహించారు.ఈ వివాహ వేడుకల్లో శ్రీపరశురామ సేవా మండల్ వ్యవస్థాపక అధ్యక్షుడు నవరతన్ ఇండోరియా వారి బృందంతో పాల్గొని నూతన వధూవరులకు వస్త్రాలు,పండ్లు తదితర సుగన్ధ ద్రవ్యాలను సమర్పించి,పెళ్లి శుభాకాంక్షలు తెలుపుతూ ఆశీర్వదించారు.వధూవరులను ఆశీర్వదించిన వారిలో కాశీపూర్ ఆలయ ప్రధాన సేవకుడు విజయ్ మహరాజ్,బీజేపీ నాయకులు గణేష్ యాదవ్,శ్రీకాంత్ యాదవ్,లక్ష్మణ్ యాదవ్,కార్తీక్ శ్రీనివాస్ యాదవ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు

## కల్వకుంట్ల కవితకు ఘన ఆహ్వానం..మారుతీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం





**సికింద్రాబాద్,సెప్టెంబర్04 (సూర్యరేఖ)** భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)నాయకురాలు కల్వకుంట్ల కవితను,అలాగే సీఐ రాజేందర్ గౌడ్ను మారుతీ యూత్ అసోసియేషన్(ఎం.వై.ఏ) ఆర్గనైజర్ కర్నాటి ఆనంద్ కుమార్ మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు.రాబోయే కార్యక్రమానికి హాజరుకావాలని కోరుతూ వారికి ఆహ్వానం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,ఉద్యమకారులు,మాజీ వార్డు సభ్యులు మంద జగన్,చింతకింది మల్లేష్,శివ,తిరుమల రవి, తిరుమల సంతోష్,దిండిగల్ శ్రీకాంత్,తౌటం సతీష్, ఆనందాస్ కరుణాకర్,మధు,శెట్టి సాయికృష్ణ, మనోజ్, సాయి కిరణ్,ఆదిత్య,నిఖిల్,అఖిల్, అవినాష్,శ్యామల,శివకుమార్, బంటి ,రోహిత్, శ్రీనాథ్,శ్రీకాంత్,కందకట్ల రోహిత్,సంతోష్,దీపక్,పులి శివకు మార్, ఆశిష్,వినీత్,ఆమంచ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు యువత, బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులు హాజరుకానుండటంతో ఏర్పాట్లను ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి పుట్టినరోజు సందర్భంగా ఆశీర్వాదం తీసుకున్న పంగా మహేందర్ రెడ్డి






**ఉప్పల్,సెప్టెంబర్04(సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పంగా మహేందర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి పంగా మహేందర్‌రెడ్డి ఆరోగ్యం, ఆయు రారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయనను సత్కరించిజన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి,భవిష్యత్‌లో మరింత ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కోల రవి గౌడ్,పల్లె రాజ్‌కుమార్ గౌడ్,కృష్ణమనచారి, జ్ఞానేశ్వర్, పంగ యాదగిరిరెడ్డి, భాష,యువరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. నాయకులు, కార్యకర్తలు పంగా మహేందర్‌రెడ్డికి పుష్పగుచ్ఛాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## గుడిమల్కాపూర్ గోల్డెన్ ప్యాలెస్ సర్కిల్ వద్ద బీఆర్ఎస్ పార్టీ వంటావార్పు..

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని పాలించే నైతికతను కోల్పోయారు.**






**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్04(సూర్యరేఖ)** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు గుడిమల్కాపూర్ డివిజన్ పరిధి గోల్డెన్ ప్యాలెస్ సర్కిల్ వద్ద కాంగ్రెస్ పాలనలో ఆరు గ్యారెంటీలను 420హామీలను నీరుగార్చిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నిరసన వ్యక్తం చేస్తూ వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కార్వాన్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఠాగూర్ జీవన్ సింగ్ పాల్గొని మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 100రోజుల్లో నెరవేరుస్థాన్న ఆరు గ్యారెంటీలను 420 హామీలను వెయ్యి రోజులైనా నీరుగార్చి ఒక గ్యారెంటీ,ఒక హామీని కూడా పూర్తి చేయలేక పోయినటువంటి రేవంత్ రెడ్డికి పదవిలో కొనసాగే హక్కు లేదన్నారు .అదేవిధంగా 22ఏ అని హైదరాబాద్ నగరం చుట్టుపక్కల ఉన్నటువంటి అనేక భూములను నిషేధిత జాబితా పొందుపరచడం వల్ల చాలామంది బడుగు బలహీన వర్గానికి చెందిన పాతపట్నం ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆరు గ్యారెంటీలు 420హామీలు పూర్తిగా విఫలమైనటువంటి కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పాల్సినటువంటి సమయం ఆసన్నమైనదని ప్రజలకు పిలుపునిచ్చారు.తెలంగాణ ప్రజలు మరోసారి కేసీఆర్ కి పట్టం కట్టాలని నిర్ణయించుకున్నారని తెలియజేశారు.ఈ వంటా వార్పు కార్యక్రమంలో నియోజకవర్గ వివిధ డివిజన్ల నాయకులు అంబటి శ్రీనివాస్,ఆదిత్య యాదవ్,రాములు,గున్నాల రంగారెడ్డి,సత్యనారాయణ గౌడ్,బంటి యాదవ్, తిరుమలేష్, బిరాదర్ చంద్రశేఖర్,కార్మిక సంఘం నేత రామారావు, నరసింహచారి,శ్రీకాంత్ సాగర్,రాకేష్ బిరాదర్,శ్రీనివాస్, సోమాచారి,నరేష్,ముత్యాల భాస్కర్,దుర్గారాజ్,జగదీష్ యాదవ్,కృష్ణ దాస్,కార్తీక్,పట్లురీ రఘు,జగ్జీవన్,మైనారిటీ సెల్ కన్వీనర్ సుమేర్, తిరుపతి, మహిళా విభాగం సీనియర్ నాయకురాండ్లు,పార్టీ అనుబంధ సంఘాల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలీసులకు నిత్య స్ఫూర్తి ఉమేశ్చంద్ర.. ఉమేశ్చంద్ర వర్ధంతి సందర్భంగా నగర సీపీ సజ్జనర్ ఘన నివాళి..




**నాంపల్లి, హైద్రాబాద్, సెప్టెంబర్04 (సూర్యరేఖ)** నీతి, నిజాయితీ ,ధైర్యసాహసాలకు మారుపేరుగా నిలిచిన దివంగత ఐపీఎస్ అధికారి ఉమేశ్చంద్ర ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పాటు యావత్ దేశం గర్వించదగ్గ గొప్ప పోలీసు అధికారి యని,పోలీసులకు ఉమేశ్చంద్ర నిత్య స్ఫూర్తి అని హైదరాబాద్ నగర కమిషనర్ వీసీ సజ్జనర్ కోనియాడారు.దివంగత ఐపీఎస్ అధికారి ఉమేశ్ చంద్ర 27వ వర్ధంతి సందర్భంగా ఎస్ఆర్ నగర్ చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన విగ్రహానికి సీపీ వీసీ సజ్జనర్,డీజీపీ ఆపరేషన్స్, గ్రేహౌండ్స్,ఆక్టోపస్ డాక్టర్ అనిల్ కుమార్తో పాటు ఉమేశ్ చంద్ర కుటుంబ సభ్యులు పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు.అయన మాట్లాడుతూ..పోలీసు వ్యవస్థకు,సమాజానికి ఆయన చేసిన విశిష్ట సేవలను,త్యాగాన్ని స్మరించుకున్నారు.సీపీ శ్రీవీసీ సజ్జనర్ మాట్లాడుతూ...ఉమేశ్చంద్రతో కలిసి స్వల్పకాలం పనిచేసే అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు.ఉమేశ్చంద్ర బాధ్యతలు నిర్వర్తించిన వరంగల్,కడప,పులివెందుల తదితర ప్రాంతాల్లో తాను పనిచేశానని,అక్కడి ప్రజలు ఇప్పటికీ ఆయన నిజాయితీని,సమర్థ పాలనను గుర్తుచేసుకుంటూ గుండెల్లో పెట్టుకున్నారని తెలిపారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించిన ఒక గొప్ప అధికారిని కోల్పోవడం అత్యంత బాధాకరమన్నారు.ప్రస్తుతం సమాజంలో ప్రశాంత వాతావరణం,శాంతిభద్రతలు నెలకొన్నాయంటే ఉమేశ్చంద్ర వంటి ఎందరో అమరవీరుల ప్రాణత్యాగాలే కారణమని స్పష్టం చేశారు.ఆయన చూపిన కర్తవ్యనిష్ఠ బాటలో పయనిస్తూ, ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపు నిచ్చారు.

## కరుణించవా...వెయి కళ్లతో ఎదురుచూస్తున్న రైతులు



నారాయణపేట,సెప్టెంబర్04 (సూర్యరేఖ) నారాయణపేట జిల్లాలోని మృగశిర కార్తీ ఆరుద్ర కార్తీ ముగిసిన పుబ్బ కుడా దగ్గర పడుతున్న కానరాని వాన జాడ,మ బ్బులు లేవు తొలకరి వర్షంతో పులకరించిన,రైతన్న వానకాలం సాగుపై సంధిగ్గం ప్రభుత్వం ఎలాగో రైతులకు సహకరించలేదని, పకృతి కుడా రైతులపై కక్ష గట్టిందని రైతులు వాపోతున్నారు.ఈ ఏడాది వర్షలు సమృద్ధిగా కురిస్తే పంటలు బాగా పండి అప్పుల ఊబిసుంచి బయట పడదమని సాగుకు సిద్ధమైన వరుణుడు మాత్రం రైతులపై కరుణించడంలేదు బోరు బావులు ఉన్న రైతులు నారుమడులకె పరుమితం కాగా మరికొన్ని అక్కడ అక్కడ నాటు వేసుకున్నారు.వర్షాలు కురువక పోవడంతో బోరు బావులో నీళ్లు తగ్గిపోవడంతో నాట్లు వేసినవీ దానిని కాపాడుకోవడానికి అష్టకష్టాలు పడుతున్నరు.ఈ వానకాలంలో రైతులు జిల్లా లో 3,45 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేస్తారని వ్య వసాయశాఖ అధికారులు అంచనా వేశారు 2,93ఎకరాలు అగ్రికల్చర్ హార్టికల్చర్ ఎల్నినో శాపంతో నైరుతి రుతుపవనాలు ముఖం చాటు వెయ్యడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.గతేదాది వానకాలంలో జూరాలకు ముందస్తు వరదలు రావడంతో రైతులు సంతోషంతో సాగుకు సిద్ధమై వర్షాలపై ఆధారపడకుండా పంటలు సాగు చేశారు, అయితే ఈ ఏడాది వానకాలం ప్రారంభమైన పూర్తి స్థాయిలో వరద రాకపోవడం నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ప్రారంభంలోనే కరువుఛాయలు కనిపిస్తున్నాయి,ఎల్ నినో ప్రభావం కారణంగా ఈ ఏడాది వర్షాలు తక్కువగా కురుస్తుయని,తొలకరి వర్షానికి రైతులు ఎవ్వరు పంటలు సాగు చేయవద్దని వ్యవసాయశాఖ అధికారులు చూచించి నప్పటికి రైతులు అక్కడ దక్కడ పావుల వంత భూమిలో విత్తనాలు విత్తులు రైతులు ఏండిపోతున్నవని ఆందోళన చెందుతుంన్నారు విత్తన రైతులు సాగు కోసం ఖర్చు చేసిన పెట్టుబడులు బూడిదలో పోసిన పన్నీరేనా అని లోలో మదనపడుతున్నారు. ప్రధానంగా వరి 1లక్షల పత్తి 1,14ఎకరాలు కంది 23,339,వేరుశెనగ 6396,ఇతర పంటలు సాగు చేస్తారని అంచనా వేశారు.వరుణుడు మొఖం చేయడం వాగులు నిండక పోవడంతో వేసినవీ కుడా వరుణుడు కరుణించి వర్షాలు కురువాలని రైతులు నిత్యం ఆకాశంవైపు చూస్తున్నారు..

## మహిళల హక్కుల కోసం బీఆర్ఎస్ పోరాట..



బెల్లంపల్లి,సెప్టెంబర్04(సూర్యరేఖ) కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్‌రావు ఆరోపించారు.బీఆర్ఎస్ పోరుబాట కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అధ్యక్షతన బెల్లంపల్లి మున్సిపాలిటీ 13వ వార్డులో శుక్రవారం మహిళలు ,వృద్ధులు, వికలాంగులతో సదస్సు నిర్వహించారు.అనంతరం హామీల అమలును డిమాండ్ చేస్తూ వంటా వార్పు చేపట్టారు.ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ...మహిళలకు నెలకు రూ.2,500 చొప్పున 33నెలలకు రూ.82,500 బకాయి ఉందన్నారు.వృద్ధులు,ఒంటరి మహిళలు, వికలాంగులకు చేయూత పింఛన్ల రూపంలో బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కళ్యాణల క్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు,రూ.500కే వంటగ్యాస్ వంటి హామీలను అమలు చేయాలని కోరారు.ప్రభుత్వం వెంటనే బకాయిలను చెల్లించాలని, లేనిపక్షంలో మహిళలు,వృద్ధులు, వికలాంగుల తరపున బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, మహిళలు,వృద్ధులు, వికలాంగులు ,ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు, పార్టీ శ్రేణులు,ప్రజలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖులు



మెదక్ జిల్లా,పాపన్నపేట ,సెప్టెంబర్04 (సూర్యరేఖ) నూతనంగా వివాహ బంధంలోకి అడుగుపెట్టిన వధూవరులను కంట తిరుపతిరెడ్డి,గ్రామ సర్పంచ్ ధారబోయిన మల్లేశం,మెదక్ జిల్లా మోడ్రన్ కబడ్డీ సెక్రటరీ గజేంద్రుల నర్సింలు,నార్సింగి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గాండ్ల నర్సింలు ఆశీర్వదించారు.ఈ సందర్భంగా నూతన దంపతులకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.వారి దాంపత్య జీవితం సుఖసం తోషాలతో ,ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు.తమను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన కంట తిరుపతిరెడ్డి,సర్పంచ్ ధారబోయిన మల్లేశం,గజేంద్రుల నర్సింలు,బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గాండ్ల నర్సింలుకు నూతన వధూవరులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు,మాజీ సర్పంచ్ నీలగిరి కిష్టయ్య,వార్డు సభ్యులు గుమ్మడి నారాయణ,గాండ్ల గణేష్,మాజీ సర్పంచు గురుమూర్తిగౌడ్ ఒకుర్తివడ్డ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ సూర్య రేఖ మెదక్ జిల్లా ప్రతినిధి కుంటికూర దుర్గేష్ గౌడ్,బంధుమిత్రులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## బీసీ,మహిళలపై కాంగ్రెస్ వివక్ష..

కొండా సురేఖను క్యాబినెట్ నుంచి తొలగించడం దారుణం..

పద్మశాలీల ఆడబిడ్డను అవమానిస్తే ఊరుకోం: సంఘం నేతలు



మేడ్చల్,సెప్టెంబర్04(సూర్యరేఖ) కాంగ్రెస్ పార్టీ మరోసారి బీసీ,మహిళా వ్యతిరేక పార్టీ అని నిరూపించుకుందని మునీరాబాద్ మాజీ సర్పంచులు గణేష్ నేత చిట్టిమిల్ల,రాగజ్యోతి నేత చిట్టిమిల్ల ఆరోపించారు.బీసీ మహిళ అయిన కొండా సురేఖను క్యాబినెట్ ర్యాంకు నుంచి తొలగించడం అత్యంత దుర్మార్గమైన చర్య అని వారు మండిపడ్డారు.కూతురు ఏదో మాట్లాడిందన్న కారణంతో తల్లిని శిక్షించడం అన్యాయమని పేర్కొన్నారు.గతంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వంపై పలుమార్లు విమర్శలు చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి,కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తూర్పు జయప్రకాశ్‌రెడ్డిలపై ఎలాంటి క్రమశిక్షణ చర్యలు తీసుకోలేదని వారు అన్నారు.అయితే కొండా సురేఖ విషయంలో మాత్రమే కఠిన చర్యలు తీసుకోవడం కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ అగ్రవర్ణాల పార్టీగా మారిపోయిందని,బీసీలు,మహిళల పట్ల ఆ పార్టీకి చిత్తశుద్ధి లేదని ఆరోపించారు.రాబోయే ఎన్నికల్లో బీసీలు,మహిళలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.పద్మశాలీల ఆడబిడ్డను అవమానించిన కాంగ్రెస్ పార్టీ ఓటమి కోసం పద్మశాలీలంతా ఐక్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మునీరాబాద్ మాజీ ఉపసర్పంచ్ గుండ్రోళ్ల నర్సింగరావు,మునీరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు కైరంకొండ సత్యనారాయణ నేత,గుర్రం దేవేందర్ నేత, కైరంకొండ నరేందర్ నేత,గుర్రం జనార్దన్ నేత, కైరంకొండ రవీందర్ నేత,చిట్టిమిల్ల అరుణ నేత, చిట్టిమిల్ల భవాని నేత తదితరులు పాల్గొన్నారు.

## కాటేదాన్ హర్ష్ బేకర్స్‌లో భారీ చోరీ

## రూ.24.49 లక్షల నగదు,సెల్‌ఫోన్ స్వాధీనం..

సీసీటీవీ,సాంకేతిక ఆధారాలతో నిందితుడి అరెస్ట్..




రాజేంద్రనగర్,సెప్టెంబర్04(సూర్యరేఖ) మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కాటేదాన్ హర్ష్ బేకర్స్ సంస్థ కార్యాలయంలో జరిగిన భారీ చోరీ కేసును పోలీసులు ఛేదించారు.సంస్థ కార్యాలయంలో భద్రపరిచిన సుమారు రూ.24లక్షల25వేల నగదు చోరీకి గురైనట్లు పోలీసులు తెలిపారు.చోరీ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు సీసీటీవీ ఫుటేజీలు,సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో సంస్థలో గతంలో పనిచేసిన అనిల్ నాగ్రావు కాంబ్లేను నిందితుడిగా గుర్తించారు.అనంతరం అతడిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి రూ.24లక్షల49వేల500 నగదు,ఒక రెడ్‌మీ సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.సీసీటీవీ ఫుటేజీలు,సాంకేతిక ఆధారాల ఆధారంగా నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు.డీసీపీ రాజేంద్రనగర్,ఏసీపీ చాంద్రాయణగుట్ట ఆదేశాల మేరకు మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు.చోరీ కేసును వేగంగా ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసు బృందాన్ని ఉన్నతాధికారులు అభినందించారు.

## శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలు బీజేపీ నాయకుల వినతికి స్పందించిన విద్యుత్ అధికారులు



రాజేంద్రనగర్,సెప్టెంబర్04(సూర్యరేఖ) నంది ముసలాయిగూడ మారుతినగర్ కాలనీలో గత కొంతకాలంగా శిథిలావస్థలో ఉండి ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాలను మార్చి వాటి స్థానంలో కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడం పట్ల బీజేపీ చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను మార్చాలని కోరుతూ బీజేపీ నాయకులు విద్యుత్ అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.వారి విజ్ఞప్తికి స్పందించిన విద్యుత్ అధికారులు కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నారగూడెం మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి కొత్త స్తంభాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటు పనులను ఆయన దగ్గరుండి పర్యవేక్షించారు.ప్రజల సమస్యపై స్పందించి వెంటనే చర్యలు తీసుకున్న ఏఈ సత్యనారాయణగౌడ్‌తో పాటు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సాభాద విజయ్‌కుమార్,గోరిటె రాజుతో పాటు స్థానిక నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సర్కార్ వెయ్యి రోజుల ప్రజాపాలన విజయోత్సవ ర్యాలీని విజయవంతం చేయాలి..

మరిపెడలో నేడు భారీ ర్యాలీ..గాంధీ విగ్రహం నుంచి ప్రారంభం..

ముఖ్యఅతిథిగా హాజరుకానున్న ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రనాయక్

మరిపెడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుగులోత్ రవి నాయక్



మరిపెడ,సెప్టెంబర్04 (సూర్యరేఖ) కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రజాపాలన పూర్తిచేసుకున్న సందర్భంగా మరిపెడ మండల కేంద్రంలో శనివారం నిర్వహించనున్న విజయోత్సవ ర్యాలీని విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుగులోత్ రవినాయక్ పిలుపునిచ్చారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. . శనివారం ఉదయం 8:30గంటలకు ఆర్అండ్‌బీ అతిథి గృహం ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం నుంచి విజయోత్సవ ర్యాలీ ప్రారంభమవుతుందని తెలిపారు.ర్యాలీకి ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్ర నాయక్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని తెలిపారు.టీపీసీసీ నియోజకవర్గ కోఆర్డినేటర్ అవేజుద్దీన్ కూడా కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజాసంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే లక్ష్యంతో విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు రవి నాయక్ తెలిపారు .ప్రజాపాలనలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొనాలని కోరారు.జిల్లా,మండల స్థాయి నాయకులు,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు,సర్పంచులు,మున్సిపల్ కౌన్సిలర్లు,వార్డు అధ్యక్షులు,మహిళా, యువజన నాయకులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు,కాంగ్రెస్ కార్యకర్తలు,పార్టీ అభిమానులు సకాలంలో హాజరై విజయోత్సవ ర్యాలీని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి డాక్టర్ బాలు ఎంపిక..



కామారెడ్డి,సెప్టెంబర్04(సూర్యరేఖ) డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో శనివారం రోజున నిర్వహించనున్న రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి డాక్టర్ బాలు ఎంపిక కావడం జరిగింది.2008 నుండి అధ్యాపకుడిగా పనిచేస్తూనే వేలాదిమంది విద్యార్థులను సామాజిక సేవలో భాగస్వాములుగా చేస్తూ,ఉత్తమ బోధన పద్ధతులను అవలంబించడమే కాకుండా అర్థశాస్త్రంలో డాక్టరేట్ ను సాధించడం,రక్తదాన సామాజిక సేవా కార్యక్రమాల్లో చేస్తున్న సేవలను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేయడం జరిగింది.ఈ అవార్డు ఎంపికకు సహకరించిన కార్యక్రమ సమన్వయకర్త ఎంవిపి రమేష్ బాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సీఎంఆర్ఎఫ్ ద్వారా 84 కుటుంబాలకు రూ.53.24 లక్షల ఆర్థిక సాయం



శేరిలింగంపల్లి,సెప్టెంబర్04(సూర్యరేఖ): ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.53,24,150 ఆర్థిక సహాయాన్ని శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని 84 మంది బాధిత కుటుంబాలకు పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అందజేశారు.అత్యవసర వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న పలువురు బాధితులకు మంజూరైన చెక్కులను తాజా మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్‌గౌడ్,ఉప్పలపాటి శ్రీకాంత్‌లతో కలిసి గాంధీ అందజేశారు.పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి గొప్ప వరమని ఈ సందర్భంగా గాంధీ పేర్కొన్నారు.ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తోందని,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేదల పక్షపాతిగా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని అన్నారు.ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఆపన్నహస్తంలా నిలుస్తోందని, అనారోగ్యానికి గురై ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేదలు,ఆర్థిక స్తోమత లేని కుటుంబాలకు వైద్య ఖర్చుల విషయంలో ఆర్థిక భరోసా కల్పిస్తోందని తెలిపారు.అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న పేద,మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థికంగా అండగా నిలుస్తుందని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని గాంధీ స్పష్టం చేశారు.వైద్య చికిత్సకు ఆర్థిక సహాయం అందించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి,పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీకి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవరెడ్డి,నాయినేని చంద్రకాంత్‌రావు,ఉరిటి వెంకట్‌రావు,డీఎస్ఆర్‌కే ప్రసాద్,ఎండీ ఇబ్రహీం,జిల్లా గణేష్,మారెళ్ల శ్రీనివాస్, చంద్రమోహన్ సాగర్, అష్రఫ్,భాషా తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్..





### 180 కేసులు ఉన్న నిందితుడే ప్రధాన సూత్రధారి..

**రాజేంద్రనగర్,సెప్టెంబర్04(సూర్యరేఖ)** ఆలీనగర్‌లో సెప్టెంబర్2వ తేదీ అర్ధరాత్రి జరిగిన మహ్మద్ అబ్దుల్ రౌఫ్ హత్య కేసును రాజేంద్రనగర్‌జోన్ పోలీసులు ఛేదించారు.హత్యకు పాల్పడిన మహ్మద్ జావీద్ అలియాస్ హెక్లా జావీద్,మహ్మద్ అబ్దుల్లా,షేక్ ఆరిఫ్‌లను పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఝుంగీర్‌బాద్,బండ్లగూడకు చెందిన సయ్యదా యూసుఫున్నీసా ఇచ్చిన ఫిర్యాదు మేరకు మహ్మద్ అబ్దుల్ రౌఫ్ హత్యపై కేసు నమోదు చేశారు.విచారణలో ప్రధాన నిందితుడు మహ్మద్ జావీద్ తెలిపిన వివరాల ప్రకారం..మృతుడు మహ్మద్ అబ్దుల్ రౌఫ్ తన తమ్ముడు సాజిద్ మృతికి కారణమని అనుమానిస్తూ గత కొంతకాలంగా అతనిపై జావీద్ కక్ష పెంచుకున్నాడు.అంతేకాకుండా మృతుడు తనను,తన తమ్ముడి స్నేహితులను బెదిరిస్తూ ఎగతాళి చేస్తున్నాడని భావించిన జావీద్ అతడిని హత్య చేయాలని నిర్ణయించుకున్నాడు.ఈ క్రమంలో మహ్మద్ అబ్దుల్లా,షేక్ ఆరిఫ్‌లతో కలిసి హత్యకు పథకం రూపొందించాడు.పథకం ప్రకారం సెప్టెంబర్2వ తేదీ రాత్రి సుమారు 11 గంటల సమయంలో మహ్మద్ అబ్దుల్ రౌఫ్ ఆటోలో వెళ్తుండగా ముగ్గురు నిందితులు అతడిని అడ్డగించారు.అనంతరం పెప్పర్ స్ప్రే ఉపయోగించి కత్తులతో దాడి చేశారు.ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన అబ్దుల్ రౌఫ్ అక్కడికక్కడే మృతి చెందాడు.హత్య అనంతరం నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు.నేరానికి ఉపయోగించిన కత్తులు,పెప్పర్ స్ప్రేలు,రక్తపు మరకలు ఉన్న దుస్తులను పల్లె చెరువు సమీపంలోని పొదల్లో పడేసినట్లు విచారణలో వెల్లడైంది.నిందితులు కర్ణాటకలోని భసవకల్యాణ్ వైపు పారిపోవడానికి ప్రయత్నిస్తున్న సమయంలో పోలీసులు వారిని పట్టుకున్నారు.సెప్టెంబర్4వ తేదీ ఉదయం సుమారు 6 గంటలకు ఆరాంఘర్ సమీపంలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.ప్రధాన నిందితుడు జావీద్ వద్ద నుంచి మృతుడికి చెందిన సెల్‌ఫోన్,నిందితుల రెండు సెల్‌ఫోన్లు,నేరానికి ఉపయోగించిన వాహనం,మూడు కత్తులు,రెండు పెప్పర్ స్ప్రే బాటిళు ,,నిందితులు ధరించిన దుస్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.విచారణలో ప్రధాన నిందితుడు మహ్మద్ జావీద్‌పై హైదరాబాద్‌తో పాటు చుట్టుపక్కల జిల్లాలు,కర్ణాటకలో కలిపి సుమారు 180 కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.మహ్మద్ ఆరిఫ్‌పై మూడు కేసులు,మహ్మద్ అబ్దుల్లాపై ఒక కేసు ఉన్నట్లు విచారణలో వెల్లడైంది.రాజేంద్రనగర్ డీసీపీ పర్యవేక్షణలో చాంద్రాయణగుట్ట ఏసీపీ,పోలీసులు కేసును దర్యాప్తు చేసి నిందితులను అరెస్ట్ చేశారు.హత్యకు సంబంధించిన మరిన్ని వివరాలపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పింఛన్లు కూడా అందించడంలేదు..

### ప్రభుత్వ వైఫల్యాలపై

### బీఆర్ఎస్ శ్రేణుల భారీ ఆందోళన అడ్డగుట్టలో వంటా వార్పు కార్యక్రమం..



**సికింద్రాబాద్,సెప్టెంబర్04(సూర్యరేఖ)** వికలాంగులు, వితంతువులు, వృద్ధులకు పింఛన్లు కూడా అందించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సికింద్రాబాద్ శాసనసభ్యులు,మాజీ ఉపసభాపతి తీగుళ్ల పద్మారావుగౌడ్ ధ్వజమెత్తారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిందని,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.ప్రభుత్వ గ్యారెంటీల అమలులో వైఫల్యాలను నిరసిస్తూ శుక్రవారం సికింద్రాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ శ్రేణులు భారీ ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించాయి.అడ్డగుట్టలో పెద్ద ఎత్తున వంటా వార్పు కార్యక్రమాన్ని చేపట్టగా పద్మారావుగౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2,500 చెల్లిస్తామని,కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ పథకాల కింద నగదుతో పాటు తులం బంగారం అందజేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు.పింఛన్లను రెట్టింపు చేస్తామని ప్రజలను నమ్మించి ఇప్పుడు ఉన్న పింఛన్లను కూడా సక్రమంగా అందించడం లేదని మండిపడ్డారు.గత వెయ్యి రోజులుగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన ప్రయోజనం శూన్యమని విమర్శించారు.ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ప్రభుత్వంపై తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను మరింత ముమ్మరం చేస్తామని పద్మారావుగౌడ్ హెచ్చరించారు.బీఆర్ఎస్ సికింద్రాబాద్ యువనేత రామేశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై విసుగు చెందారని అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు.ఈ సందర్భంగా ఆరు గ్యారెంటీలు,420 హామీలపై బాకీ కార్డులను ప్రజలకు పంపిణీ చేశారు.ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో అడ్డగుట్ట ప్రాంతం మార్మోగింది.భారీ బ్యానర్‌ను ప్రదర్శిస్తూ బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు లింగాని ప్రసన్నలక్ష్మీ శ్రీనివాస్,సామల హేమ,కంది శైలజ,రాసురి సునీత,విజయకుమారి,అలకుంట సరస్వతితో పాటు పెద్ద సంఖ్యలో ఉద్యమకారులు,అడ్డగుట్ట, తార్నాక, మెట్టుగూడ ,సీతాఫలమండి,బౌద్ధనగర్,నార్త్‌లాలాగూడ,లాలాపేట,చిలకలగూడ మున్సిపల్ డివిజన్లకు చెందిన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన వైఫల్యాలపై బీఆర్ఎస్ వంటావార్పు..



**మేడ్చల్,సెప్టెంబర్04(సూర్యరేఖ)**కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు.మేడ్చల్ సర్కిల్ పరిధిలోని మేడ్చల్ డివిజన్ జాతీయ రహదారి పక్కన పూడూర్--కిష్టాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అకిటి నవీన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్‌చార్జి చామకూర మహేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నిరసనలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా విస్మరిస్తోందని విమర్శించారు.ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. రైతులు, మహిళలు,నిరుద్యోగులు,పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ప్రజా సమస్యలపై ప్రభుత్వం స్పందించే వరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో దశలవారీగా నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు. వంటావార్పు కార్యక్రమం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## అధికారుల నిర్లక్ష్యం...మూగజీవి బలి





**మేడ్చల్,సెప్టెంబర్04(సూర్యరేఖ)** అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఓ మూగజీవి ప్రాణాలు కోల్పోయిన ఘటన ఎల్లంపేట పురపాలక సంఘం పరిధిలోని లింగాపూర్‌లో చోటుచేసుకుంది. 15వ వార్డులో డ్రైనేజీ మరమ్మతుల కోసం గత రెండు నెలల క్రితం గుంత తవ్వి,పనులు పూర్తి చేయకుండా అలాగే వదిలేశారు.దీంతో ప్రమాదకరంగా మారిన ఆ గుంతలో శుక్రవారం ఓ దూడ ప్రమాదవశాత్తు పడిపోయి మృతి చెందింది. డ్రైనేజీ పనుల కోసం తవ్విన గుంతను చుట్టూ ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టకపోవడంతో ప్రజలు, మూగజీవులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది. రెండు నెలలుగా గుంతను అలాగే వదిలేయడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా పురపాలక అధికారులు స్పందించి డ్రైనేజీ మరమ్మతు పనులను వెంటనే పూర్తి చేయడంతో పాటు ప్రమాదకరంగా ఉన్న గుంతలను పూడ్చి,ప్రజలు,మూగజీవులకు రక్షణ కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రమాదాల నివారణకు కన్నాల వద్ద బారికేడ్లు.



**బెల్లంపల్లి,సెప్టెంబర్04(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని కన్నాల జాతీయ రహదారిపై శివాంజ.నేయ హనుమాన్ విగ్రహం వద్ద పోలీసులు భారీ బారికేడ్లు ఏర్పాటు చేశారు.ఇటీవల ఈ ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో ప్రమాదాల నివారణకు ఈ చర్యలు చేపట్టారు. వన్డేన్ జాతీయ రహదారుల సంస్థ సీఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బారికేడ్లను ఏర్పాటు చేశారు.జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రారంభం కావడంతో ఈ మార్గంలో వాహనాల రాకపోకలు, ప్రజల సంచారం పెరిగిందని పోలీసులు తెలిపారు. వాహనదారులు అప్రమత్తంగా వ్యవహరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

## బీసీ మహిళా నాయకురాలిపై వివక్షను తీవ్రంగా ఖండిస్తున్నాం



**నారాయణపేట,సెప్టెంబర్04(సూర్యరేఖ)** :కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పట్ల వివక్ష చూపుతోందని తెలంగాణ బీసీ కులాల కార్యదర్శి పల్లెబండ నరసింహులు తీవ్రంగా ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో దేవాదాయ శాఖ మంత్రిగా పనిచేసిన బీసీ మహిళా నాయకురాలిని పదవి నుంచి తొలగించడం తీవ్రంగా బాధాకరమని,ఇది రాష్ట్రంలోని బీసీ వర్గాలను అవమానపరిచే చర్యగా భావిస్తున్నామని అన్నారు.బీసీ మహిళా నాయకురాలు తప్పు చేసి ఉంటే విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవడంలో తమకు అభ్యంతరం లేదని,అయితే నిర్ణయాలు తీసుకునే కమిటీల్లో ఉన్న ప్రతి ఒక్కరూ తప్పులు చేయరనే గ్యారంటీ ఏమిటని ప్రశ్నించారు.కమిటీల్లో లోపాలు ఉన్నాయా లేదా అన్నది కూడా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు.ఒక బీసీ మహిళను మాత్రమే లక్ష్యంగా చేసుకొని పదవి నుంచి తొలగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల ఓట్లు మాత్రమే అవసరమా,బీసీలకు రాజకీయ పదవులు,అధికారంలో భాగస్వామ్యం అవసరం లేదా అని నిలదీశారు.బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చి బీసీలకు అన్యాయం చేయడం నమ్మకద్రోహానికి నిదర్శనమని విమర్శించారు.రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీ అమలు విషయంలో కూడా అన్యాయం జరుగుతోందని ఆరోపించారు.బీసీల ఓట్లు కావాలని,కానీ బీసీలకు పదవులు,అధికారంలో సముచిత భాగస్వామ్యం మాత్రం ఇవ్వకపోవడం పట్ల బీసీ సమాజం ఆలోచించాల్సిన సమయం వచ్చిందన్నారు.బీసీలకు జరుగుతున్న అన్యాయంపై తెలంగాణ రాష్ట్రంలోని అన్ని బీసీ సంఘాలు,బీసీ నాయకులు,బీసీ ప్రజలు ఐక్యంగా స్పందించాలని పిలుపునిచ్చారు.ఒక బీసీ ఆడబిడ్డకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోరాదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను చులకనగా చూస్తే రాబోయే ఎన్నికల్లో బీసీల సత్తా ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు.బీసీల పట్ల వివక్ష కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని,ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని తెలిపారు.బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని, అవసరమైతే ప్రభుత్వంపై రాజకీయ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని పల్లెబండ నరసింహులు స్పష్టం చేశారు.బీసీలకు జరిగిన ఈ అవమానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని,బీసీల హక్కులు,ఆత్మగౌరవం, రాజకీయ ప్రాతినిధ్యం కోసం నిరంతరం పోరాడుతామని తెలిపారు.

## ప్రజా పాలన వెయ్యి రోజులు పూర్తి సందర్భంగా అమరచింతలో భారీ బైక్ ర్యాలీ



**నారాయణపేట,సెప్టెంబర్04(సూర్యరేఖ):** కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన వెయ్యి రోజులు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా అమరచింత మండలంలో శుక్రవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ,పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ,మత్స్యశాఖ,క్రీడలు,యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు,వనపర్తి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు,జిల్లా ఇన్‌చార్జి క్రీడల చైర్మన్ శివసేన రెడ్డి పిలుపు మేరకు,తెలంగాణ టాడీ టాపర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఉపాధ్యక్షుడు కేశం నాగరాజు గౌడ్ సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.మక్తల్ నియోజకవర్గంలోని అమరచింత మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమైన భారీ బైక్ ర్యాలీ అదే ప్రాంతంలో ముగిసింది.కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో ద్విచక్ర వాహనాలతో ర్యాలీలో పాల్గొని ప్రజా పాలన వెయ్యి రోజుల విజయోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందన్నారు.ప్రజా పాలన వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న విజయోత్సవాల్లో భాగంగా అమరచింతలో కూడా భారీగా కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు.మండల,పట్టణ కాంగ్రెస్ నాయకులతో పాటు మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్,కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులు ,ప్రజాప్రతినిధులు ,సర్పంచులు,ఉపసర్పంచులు,వార్డు సభ్యులు,గ్రామ కాంగ్రెస్ నాయకులు,బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ విభాగాల నాయకులు ,యువజన కాంగ్రెస్,విద్యార్థి కాంగ్రెస్,కార్మిక విభాగం నాయకులు, కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు.అమరచింత మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి,అమరచింత పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టి.రవికాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు హాజరైన మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,సెప్టెంబర్04(సూర్యరేఖ)** ఉప్పల్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఉప్పల్‌కు చెందిన బిక్కుమల్ల అంజయ్య గుప్తా నివాసంలో శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు చేసి,స్వామివారి ఆశీస్సులు పొందారు.అనంతరం భక్తులతో కలిసి జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్నారు.శ్రీకృష్ణుడి జన్మదినాన్ని పురస్కరించుకుని భక్తులు ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించి స్వామివారిని భక్తిశ్రద్ధలతో కొలిచారు.ఈ కార్యక్రమంలో బిక్కుమల్ల అంజయ్య గుప్తా,బిక్కుమల్ల రమేష్,చెన్‌రెడ్డి రఘుపతిరెడ్డి, ఈగ ఆంజనేయులు,మోహన్,లింగంపల్లి రామకృష్ణ, జనగాం రామకృష్ణ,అనిల్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా నిర్వహించిన ఈ వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగాయి.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణుని దర్శించుకుని పూజలు చేశారు.

# కాలనీ వాసుల భాగస్వామ్యంతో వివాదాలకు తెర.. ఆలయ నిర్వహణకు కొత్త రూపం

నిధుల వినియోగంపై జవాబుదారీతనానికి పెద్దపీట..

చట్టబద్ధమైన కమిటీ ఆధ్వర్యంలోనే ఇకపై ఉత్సవాలు,కార్యక్రమాలు

రిజిస్టర్డ్ కమిటీ చేతుల్లోకి శ్రీ సిద్ధి వినాయక ఆలయ నిర్వహణ

ఇకపై ఉత్సవాలు, విరాళాలు, ఖర్చులన్నీ కమిటీ పర్యవేక్షణలోనే









**మందమర్రి,సెప్టెంబర్04(సూర్యరేఖ)** పట్టణంలోని ప్రాణహిత కాలనీ (షిర్కే)లోని శ్రీశ్రీశ్రీ సిద్ధి వినాయక గణేష్ మండలి ఆలయ నిర్వహణకు సంబంధించి కొంతకాలంగా నెలకొన్న వివాదాలు, నిధుల వ్యవహారాలపై వ్యక్తమవుతున్న అనుమానాలకు తెరదించేందుకు కీలక నిర్ణయం తీసుకున్నారు.ఆలయ నిర్వహణను వ్యక్తిగత ఆధిపత్యాలకు దూరంగా ఉంచుతూ చట్టబద్ధమైన రిజిస్టర్డ్ కమిటీ ఆధ్వర్యంలో కొనసాగించేలా నూతన కమిటీని ఏర్పాటు చేశారు.ఈ మేరకు ఆలయ నిర్వహణ కోసం సొసైటీగా రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసినట్లు కమిటీ అధ్యక్షుడు మంద వేణుగోపాల్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాలనీవాసుల అభిప్రాయాలు, సంపూర్ణ సహకారంతోనే ఈ ప్రక్రియను చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.

**నిధుల లెక్కలు ఇక స్పష్టం..**

ఆలయానికి వచ్చే విరాళాలు,నిధుల లెక్కింపు,వాటి వినియోగం, ఉత్సవాల ఖర్చులు తదితర ఆర్థిక వ్యవహారాలను ఇకపై రిజిస్టర్డ్ కమిటీ పర్యవేక్షిస్తుందని తెలిపారు.ప్రతి రూపాయి వినియోగంలో జవాబుదారీతనం ఉండేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.గతంలో ఆలయ నిధులు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించి కాలనీవాసుల దృష్టికి పలు ఆరోపణలు, అనుమానాలు వచ్చిన నేపథ్యంలో నిర్వహణలో పారదర్శకత తీసుకురావాల్సిన అవసరం ఏర్పడిందని మంద వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

**ఇక వ్యక్తుల నిర్ణయాలకు చెక్.?**

ఆలయానికి సంబంధించిన కార్యక్రమాలు, ఉత్సవాలు, ఆర్థిక లావాదేవీలు ఇకపై చట్టబద్ధంగా రిజిస్టర్ అయిన కమిటీ ఆధ్వర్యంలోనే కొనసాగుతాయని స్పష్టం చేశారు. దీంతో ఆలయ నిర్వహణలో వ్యక్తిగత నిర్ణయాలకు అవకాశం లేకుండా సమష్టి పర్యవేక్షణకు మార్గం సుగమమైందని తెలిపారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా మంద వేణుగోపాల్ రెడ్డి, సభ్యులుగా పున్నాపు శ్రీనివాస్, చెట్టి వీరన్న, సోనవేన ఐలయ్య, పోతారవేన రమేశ్లు ఉన్నారు.

**గణేష్..దేవీ నవరాత్రులకు కొత్త వ్యవస్థ**

ఈ సంవత్సరం గణేష్ నవరాత్రి ఉత్సవాలు, ఇతర ధార్మిక, సామాజిక కార్యక్రమాలను నూతన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉత్సవాల ఏర్పాట్ల నుంచి విరాళాల స్వీకరణ, నిధుల లెక్కింపు,ఖర్చుల నిర్వహణ వరకు కమిటీ పర్యవేక్షణ ఉంటుందని పేర్కొన్నారు.

**ప్రభుత్వ గుర్తింపుతో సొసైటీ రిజిస్ట్రేషన్**

శ్రీశ్రీశ్రీ సిద్ధివినాయక గణేష్ మండలి,ప్రాణహిత కాలనీ,మందమర్రి సంస్థను తెలంగాణ సొసైటీల రిజిస్ట్రేషన్ చట్టం--2001ప్రకారం నమోదు చేసినట్లు తెలిపారు.సంస్థ చిరునామా ఇంటి నం.59-6/12/1, ప్రాణహిత కాలనీ,దోరల బంగ్లా,మందమర్రి, మంచిర్యాల జిల్లాగా పేర్కొన్నారు.ఆలయ నిర్వహణలో భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు తావులేకుండా చట్టబద్ధమైన విధానాలను పాటిస్తామని,నిధుల వినియోగంలో పూర్తి పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తామని మంద వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.ఆలయ అభివృద్ధి, ఉత్సవాల నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు కాలనీవాసుల సహకారం ఎంతో అవసరమని,అందరూ నూతన కమిటీకి సహకరించాలని ఆయన కోరారు.

# ధూల్పేట్ ప్రాంతం నుండి వినాయక విగ్రహాల విక్రయాలు,కొనుగోలు దారులకు సూచనలు..

ఆంక్షలు నేటి ఉదయం7గంటల నుండి14వ తేదీ రాత్రి 10గంటల వరకు ట్రాఫిక్ మళ్లింపులు అమల్లో ఉంటాయి..






**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్04(సూర్యరేఖ)** ధూల్పేట్ ప్రాంతం నుండి వినాయక విగ్రహాల విక్రయాలు,కొనుగోలు,రవాణాను దృష్టిలో ఉంచుకుని 5ఉదయం7గంటల నుండి14వ తేదీ రాత్రి 10గంటల వరకు ట్రాఫిక్ మళ్లింపులు అమల్లో ఉంటాయని హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ డి.జోయల్ డేవిస్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.బోయిగూడ కమాన్ నుండి గాంధీ విగ్రహం వరకు,గాంధీ విగ్రహం నుండి బోయిగూడ కమాన్ వైపు సాధారణ వాహనాల రాకపోకలను అనుమతించరు.వినాయక విగ్రహాల రవాణా కోసం వచ్చే వాహనాలు పూరానాపూల్, గాంధీ విగ్రహం మార్గం నుండి ప్రవేశించి భోయిగూడ కమాన్ ఎక్స్ రోడ్స్ ద్వారా బయటకు వెళ్లాలి. మంగళ్హాట్ వైపు వెళ్లడానికి పూరానాపూల్,గాంధీ విగ్రహం మార్గాల ద్వారా వచ్చే సాధారణ లారీలు ఇతర సాధారణ వాహనాలను టక్కర్వాడి టి జంక్షన్,జిన్సీ చౌరాహి,ఘోడే కీ ఖబర్ వైపు మళ్లిస్తారు. సీతారాంబాగ్ వైపు నుండి మంగళ్హాట్, పూరానాపూల్ వైపు వెళ్లే సాధారణ వాహనాలను భోయిగూడ కమాన్ వద్ద అఘాపురా,ఘోడేకి ఖబర్,జిన్సీచౌరాహి,టక్కర్వాడి టిజంక్షన్, జుమేరాత్బజార్,పూరానాపూల్ వైపు మళ్లిస్తారు. దారుస్సలామ్ వైపు నుండి మంగళ్హాట్ మీదుగా పూరానాపూల్ వెళ్లే సాధారణ వాహనాలను అఘాపురా వద్ద మహాలక్ష్మి టిఫిన్ సెంటర్,ఘోడేకే ఖబర్,టక్కర్వాడి టిజంక్షన్ వైపు మళ్లిస్తారు. వినాయక విగ్రహాల రవాణా కోసం వచ్చే లారీలు,డిసిఎంలను జుమేరాత్ బజార్ గ్రౌండ్లో పార్క్ చేయాలి.విగ్రహాలను తీసుకెళ్లడానికి వీటికి రాత్రి 10గంటల తర్వాత మాత్రమే అనుమతి ఇస్తారు. విగ్రహాల రవాణా కోసం వచ్చే లారీలు/డీసీఎంలను పూరానాపూల్ 100ఫీట్ల రోడ్డులో పార్క్ చేయాలి. ఒకవేళ భారీ వర్షాలు కురిస్తే,ఎంజె బ్రిడ్జి నుండి జుమేరాత్ బజార్ రోడ్డు వరకు ఉన్న రహదారిపై జుమేరాత్ బజార్ పార్కింగ్ ప్రాంతం వరకు ఒకే వరుసలో (సింగిల్ లైన్)పార్క్ చేయాల్సి ఉంటుంది. నగర పౌరులు ఈ ట్రాఫిక్ మళ్లింపులను గమనించి, తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేసారు.తాజా ట్రాఫిక్ సమాచారం కోసం మా సోషల్ మీడియా వేదికలైన హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ ఫేస్బుక్ పేజీ మరియు ట్విట్టర్ ఖాతా(ఎన్ఖా)లను అనుసరించవలసిందిగా ప్రయాణంలో ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే సహాయం కోసం మా ట్రాఫిక్ హెల్ప్లైన్ నంబర్ 9010203626 ను సంప్రదించాలని సూచించారు.

## ఆరోగ్య వాహిని సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**దామరగిద్ద,సెప్టెంబర్04(సూర్యరేఖ):** గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో గత రెండేళ్లుగా ప్రతి శుక్రవారం ఉద్మల్‌గిద్ద గ్రామానికి వస్తున్న ఆరోగ్య వాహిని వైద్య సేవలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్య వాహిని జనరల్ మేనేజర్ నర్సిములు,గ్రామ సర్పంచ్ సత్యమ్మ,సీపీఎం పార్టీ జిల్లా నాయకులు గోపాల్,సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ జిల్లా నాయకులు రామకృష్ణ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందుబాటులో లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో ఆరోగ్య వాహిని ద్వారా గ్రామంలోనే వైద్య పరీక్షలు,ఆరోగ్య సలహాలు,అందుబాటులో ఉన్న ఇతర వైద్య సేవలను పొందే అవకాశం కలుగుతోందన్నారు.ప్రతి శుక్రవారం ఉద్మల్‌గిద్ద గ్రామానికి ఆరోగ్య వాహిని వస్తుందని,గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా అవసరమైన వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ముఖ్యంగా వృద్ధులు,మహిళలు,చిన్నారులు, ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఆరోగ్య వాహిని సేవలను వినియోగించుకోవాలని కోరారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలను మరింత చేరువ చేయడంలో ఆరోగ్య వాహిని కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు.ప్రజలకు అవసరమైన వైద్య సేవలు సకాలంలో అందేలా ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.భవిష్యత్తులో కూడా గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా సంబంధిత సంస్థలు,ప్రజాప్రతినిధులు,ప్రజా సంఘాలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మధు,హన్మంతు,లక్ష్మి నర్సింహా,మహేష్,డి.భీంశప్ప, మల్లేష్,యం.అంజి, తలారి వెంకటేష్,అశోక్,లక్ష్మణ్,పి.మోనేష్ తదితరులు పాల్గొన్నారు.ఖ

# మందమర్రికి పారిశ్రామిక మహా ప్రణాళిక.!






**రూ.21వేల కోట్లతో భారీ పరిశ్రమలు**

**వేలాది ఉద్యోగాలు..యువతకు కొత్త ఉపాధి అవకాశాలు**

**సీఎంతో చర్చించాం..ప్రాజెక్టులను వేగంగా కార్యరూపంలోకి తెస్తాం**

**మంత్రి వివేక్ వెంకటస్వామి**

**మందమర్రి,సెప్టెంబర్04(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసి స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. మందమర్రి పరిసర ప్రాంతాల్లో సుమారు రూ.21వేల కోట్ల అంచనా వ్యయంతో భారీ పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోందని వెల్లడించారు.ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఇప్పటికే సమగ్రంగా చర్చించినట్లు తెలిపారు.శుక్రవారం మందమర్రిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు.పరిశ్రమలు అందుబాటులోకి వస్తే స్థానిక యువతకు వేలాది ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ప్రతిపాదిత ప్రాజెక్టులను త్వరితగతిన కార్యరూపంలోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.

**రూ.21వేల కోట్ల పెట్టుబడులు..వేలాది ఉద్యోగాలు**

మందమర్రి ప్రాంతానికి భారీ పెట్టుబడులు రావడం ద్వారా స్థానికంగా ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయని మంత్రి పేర్కొన్నారు.పరిశ్రమల ఏర్పాటుతో ప్రత్యక్షంగా,పరోక్షంగా వేలాది మందికి ఉపాధి లభించే అవకాశముందని తెలిపారు. ముఖ్యంగా స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. పారిశ్రామిక అభివృద్ధి..యువతకు ఉపాధి.. మందమర్రి ప్రాంతానికి కొత్త ఆర్థిక ఊపు అనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు.

**డీఎంఎఫ్‌టీ నిధులపై హరీష్‌రావుకు ప్రశ్నలు..**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంచిర్యాల జిల్లాకు చెందిన డీఎంఎఫ్‌టీ నిధులను ఇతర ప్రాంతాలకు మళ్లించారని మంత్రి ఆరోపించారు. సిరిసిల్ల,గజ్వేల్,సిద్ధిపేట ప్రాంతాలకు నిధులను తరలించి జిల్లా అభివృద్ధికి నష్టం కలిగించారని విమర్శించారు.మాజీ మంత్రి హరీష్‌రావు మంచిర్యాల జిల్లాలో పర్యటించే ముందు గతంలో జరిగిన నిధుల మళ్లింపుపై సమాధానం చెప్పాలని, మంచిర్యాల ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం డీఎంఎఫ్‌టీ నిధులను జిల్లాలోనే అభివృద్ధి పనులకు వినియోగిస్తున్నామని స్పష్టం చేశారు.

**గాంధేయ మార్గంలో పోరాడాలి..**

ప్రతిపక్షాలు అధికారంలో లేకపోవడంతో నిరాశకు గురై రెచ్చగొట్టే వ్యాఖ్యలు,చర్యలకు పాల్పడటం సరికాదని మంత్రి అన్నారు.ప్రజా సమస్యలు, యువత భవిష్యత్తు,ఉపాధి అవకాశాలపై దృష్టి పెట్టాలని సూచించారు.ప్రతిపక్ష నాయకులు హింసాత్మక వైఖరిని విడనాడి గాంధేయ మార్గంలో అహింసాయుతంగా ప్రజా సమస్యలపై పోరాడాలని కోరారు.

**సంక్షేమ పథకాలతో ప్రజలకు అండ..**

కాంగ్రెస్ ప్రభుత్వం 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10లక్షల వరకు ఉచిత వైద్యం, రూ.500కే గ్యాస్ సిలిండర్,ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పంపిణీ,విద్యార్థులకు ఉచిత టిఫిన్ వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు.

**ఓటర్ల నోటీసులపై సమయం ఇవ్వాలి..**

మందమర్రి సమీపంలో ఓటర్ల జాబితాకు సంబంధించి జారీ చేసిన నోటీసులపైనా మంత్రి స్పందించారు.బీఎల్ఓల ద్వారా సమాచార సేకరణ లేదా ఫీడింగ్‌లో జరిగిన పొరపాట్ల కారణంగా కొన్ని వ్యత్యాసాలు ఏర్పడి ఉండవచ్చన్నారు.నోటీసులు అందుకున్న ఓటర్లు తమ వివరణ ఇచ్చేందుకు తగిన సమయం ఇవ్వాలని,వారి సమాధానాలు స్వీకరించకుండానే ప్రక్రియను ముగించవద్దని ఎన్నికల కమిషన్‌ను కోరినట్లు మంత్రి తెలిపారు. మొత్తంగా..రూ.21వేల కోట్ల భారీ పరిశ్రమల ప్రతిపాదనలు కార్యరూపం దాలిస్తే మందమర్రి ప్రాంతం పారిశ్రామికంగా కీలక కేంద్రంగా ఎదిగే అవకాశాలపై స్థానికంగా ఆసక్తి నెలకొంది.

# పెన్షన్‌దారుల ఆగ్రహం.. యూనియన్లకు హెచ్చరిక

**సమస్యలు పట్టించుకోని సంఘాలను చిత్తుగా ఓడిస్తాం..**

**12వ వేజ్ బోర్డు డిమాండ్లలో 50శాతం పెన్షన్ పెంపు చేర్చాలని డిమాండ్**




**మందమర్రి,సెప్టెంబర్04(సూర్యరేఖ)** సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై జాతీయ, ప్రాంతీయ కార్మిక సంఘాలు నిర్లక్ష్యం వహిస్తే రాబోయే యూనియన్ ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించక తప్పదని సింగరేణి విశ్రాంత ఉద్యోగులు హెచ్చరించారు.25 ఏళ్లుగా పెంపునకు నోచుకోని కోల్ మైన్స్ పెన్షన్‌ను కరువు భత్యంతో కూడిన 50 శాతం పెంచే డిమాండ్‌ను12వ వేజ్ బోర్డు వేతన సవరణ డిమాండ్లలో చేర్చాలని జాతీయ కార్మిక సంఘాలను వారు డిమాండ్ చేశారు.శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రామ్‌నగర్,ఎల్ఐసీకాలనీ,ఐబీ ఏరియాల్లో నిర్వహించిన సమావేశాల్లో విశ్రాంత ఉద్యోగులు తమ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకెళ్లారు.తక్కువ పెన్షన్‌తో ఇబ్బందులు పడుతున్న బొగ్గు పెన్షన్‌దారులకు కనీస పెన్షన్ రూ.15 వేలు అందేలా వేజ్ బోర్డు చర్చల్లో డిమాండ్ చేయాలని కోరారు.అదేవిధంగా సీపీఆర్ఎంఎస్ వైద్య సౌకర్యాల పరిమితిని ప్రస్తుత రూ.8 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచాలని,పెరిగిన గ్రాట్యుటీ సీలింగ్‌ను అధికారులతో సమానంగా విశ్రాంత ఉద్యోగులకు కూడా 2017నుంచే వర్తింపజేసేలా చర్యలు తీసుకోవాలని జాతీయ కార్మిక సంఘాలను కోరారు.

**ఓటు హక్కు లేకపోవడంతోనే నిర్లక్ష్యమా.?**

సింగరేణి యూనియన్ ఎన్నికల్లో విశ్రాంత ఉద్యోగులకు ఓటు హక్కు లేదనే కారణంతోనే తమ సమస్యలను కార్మిక సంఘాల నాయకులు పట్టించుకోవడం లేదని పలువురు విశ్రాంత ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు.అయితే కారుణ్య నియామకాల ద్వారా సింగరేణిలో పనిచేస్తున్న తమ కుమారులు, కుమార్తెలు,అల్లుళ్లు కలిపి సుమారు15 నుంచి 16వేల మంది ఉన్నారని గుర్తు చేశారు.ఈ వాస్తవాన్ని కార్మిక సంఘాలు విస్మరించకూడదన్నారు. విశ్రాంత ఉద్యోగులు,బొగ్గు పెన్షన్‌దారుల సమస్యల పరిష్కారానికి కృషి చేయని జాతీయ,ప్రాంతీయ కార్మిక సంఘాలను రాబోయే సింగరేణి యూనియన్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని సమావేశంలో తీర్మానించారు. దీంతో పెన్షన్‌దారుల సమస్యలు రాబోయే యూనియన్ ఎన్నికల్లో ప్రభావం చూపే అంశంగా మారే అవకాశం ఉందనే చర్చ ప్రారంభమైంది.

**9న నస్పూర్‌లో మహాసమ్మేళనం..**

ఈ నెల 9న నస్పూర్‌లోని సింగరేణి ఫంక్షన్ హాల్‌లో ఉదయం 9 గంటలకు విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ మహాసమ్మేళనం నిర్వహించనున్నట్లు సంఘం నాయకులు తెలిపారు.సమావేశంలో బొగ్గు పెన్షన్‌దారుల సమస్యలపై సమగ్రంగా చర్చించి, పరిష్కారం కోసం పలు తీర్మానాలు చేయడంతో పాటు భవిష్యత్ పోరాట కార్యాచరణను రూపొందిస్తామని వెల్లడించారు. విశ్రాంత ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై మహాసమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశాల్లో సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, గౌరవ అధ్యక్షుడు రాళ్లబండి రాజన్న, ఉపాధ్యక్షుడు ఎన్.సదాశివచారి,ప్రధాన కార్యదర్శి పుదారి నర్సయ్య,సలహాదారు హనుమంతరావు, నాయకులు ఇరుకుళ్ల జనార్దన్, సంగెం రాంచందర్, బి.జ్ఞాని,ఆర్.పర్వతాలు తదితరులతో పాటు ఎల్ఐసీకాలనీ,రామ్‌నగర్ ప్రాంతాలకు చెందిన విశ్రాంత ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రహదారి మరమత్తు చేయండి..

**జేఎస్పి నాయకులు మామిడి సాయిలు..**



**లింగంపేట్,సెప్టెంబర్04(సూర్యరేఖ)** లింగంపేటమండలం నుండి ఐలాపూర్ గ్రామానికి వెళ్లడానికి ఒకే ఒక రహదారి వర్షానికి రోడ్డు కాస్త గుంతల మయంగా మారి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని జనసేన పార్టీ ఎల్లారెడ్డి నియోజకవర్గ నాయకులు మామిడి సాయిలు, లింగంపేట మండల జనసేన పార్టీ నాయకులు ఎల్లమ్మల భాస్కర్ అన్నారు.ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని రోడ్డు మరమ్మత్తులు చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యం కల్పించాలని వారు స్థానిక ఎమ్మెల్యేను కోరారు.లింగంపేట అలుగులు కట్టమీద నుంచి వెళ్ళే దారిలో ఐలాపూర్ గ్రామ ప్రజలు చాలా ఇబ్బందులు ఇబ్బంది పడుతున్నారని, చెరువు కట్ట మీద రోడ్డు పూర్తిగా అద్వాన్నంగా మారిందని ఈ రోడ్డు మీద వెళ్లడానికి గ్రామ ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు.దీనిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వెంటనే రోడ్డు మరమ్మతులు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.జనసేన పార్టీ ఎల్లారెడ్డి నియోజకవర్గం నాయకులు మామిడి సాయిలు,లింగంపేట్ మండల నాయకులు భాస్కర్ ప్రభుత్వాన్ని కోరారు.

## ఇంటింటా హరిత హారం...గాదేపాడు గ్రామమే మనకు ప్రాణాధారం.!"

**గ్రామ అభివృద్ధిలో మరో అడుగు..**

**ఇంటింటికీ పూల,గానుగ మొక్కల పంపిణీ చేసిన సర్పంచ్ రంజిత్ కుమార్.!**



**కారేపల్లి,సెప్టెంబర్04(సూర్యరేఖ)** గాదేపాడు గ్రామపంచాయతీని పచ్చదనంతో నింపేందుకు గ్రామ యంత్రాంగం నడుం బిగించింది. ఇందులో భాగంగా నేడు గ్రామంలోని ప్రతి ఇంటికీ ఒక పూల మొక్క,ఒక గానుగ మొక్కను పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టారు.కేవలం మొక్కలు నాటడమే కాదు...వాటిని ప్రాణప్రదంగా కాపాడుకోవాలి, గాదేపాడు గ్రామపంచాయతీని పచ్చదనానికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చి,అభివృద్ధిలో ముందంజలో నిలపాలి"అని సర్పంచ్ రంజిత్ కుమార్ గ్రామ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్,ఫీల్డ్ అసిస్టెంట్ కె.కెవ్వులియా,గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు

## వైద్య విద్యలో సత్తా చాటిన భాగ్యనగర్ తండా యువకుడు...

**ఎంబిబిఎస్ లో సీటు సాధించిన గుగులోత్ కిషోర్ నాయక్‌కు అభినందనలు..**




**కారేపల్లి,సెప్టెంబర్04 (సూర్యరేఖ)** భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ 10వ వార్డు సభ్యురాలు గుగులోత్ జ్యోతిరాములు కుమారుడు గుగులోత్ కిషోర్ నాయక్ వైద్య విద్యలో ప్రతిభ చాటుతూ నిర్మల్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్,కోర్సులో ప్రవేశం పొందడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా లియువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుగులోత్ హర్షనాయక్ గుగులోత్ కిషోర్ నాయక్‌ను ఆయన తల్లిదండ్రులు గుగులోత్ జ్యోతిరాములు దంపతులను హృదయపూర్వకంగా అభినందించారు.తల్లిదండ్రుల కష్టాన్ని,ఆశయాలను అర్థం చేసుకుని గుగులోత్ కిషోర్ నాయక్ పట్టుదలతో చదివి వైద్య విద్యలో సీటు సాధించడం అభినందనీయమని గుగులోత్ హర్ష నాయక్ అన్నారు.కష్టపడి చదివే విద్యార్థులకు తల్లిదండ్రుల ప్రోత్సాహం,పట్టుదల,క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.గుగులోత్ కిషోర్ నాయక్ భవిష్యత్తులో కూడా ఇదే పట్టుదలతో వైద్య విద్యను విజయవంతంగా పూర్తి చేసి,ప్రజలకు సేవ చేసే మంచి వైద్యుడిగా ఎదిగి తన కుటుంబంతో పాటు భాగ్యనగర్ తండాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# రామాలయంలో వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు..





**రాధాకృష్ణ వేషధారణతో అలరించిన చిన్నారులు..**

**ఘనంగా ఉట్టి కొట్టే కార్యక్రమం,భక్తిశ్రద్ధలతో పల్లకి సేవ..**

**వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రగతి శ్రీపాల్‌రెడ్డి**

**మరిపెడ,సెప్టెంబర్04(సూర్యరేఖ)** శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని మరిపెడ పట్టణంలోని శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయం (రామాలయం బంగ్లా)లో శుక్రవారం పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయంలో రాధాకృష్ణ వేషధారణ,ఉట్టి కొట్టే కార్యక్రమంతో పాటు పల్లకి సేవను వైభవంగా నిర్వహించారు.ఈ వేడుకలతో ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో కళకళలాడింది.శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా చిన్నారులకు రాధాకృష్ణ వేషధారణ కార్యక్రమాన్ని నిర్వహించగా,చిన్నారులు శ్రీకృష్ణుడు,రాధమ్మ వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.భక్తులు చిన్నారుల వేషధారణను ఆసక్తిగా తిలకించి అభినందించారు.అనంతరం సంప్రదాయబద్ధంగా ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించడంతో ఆలయ ప్రాంగణంలో సందడి నెలకొంది.ఉట్టి కొట్టే కార్యక్రమం అనంతరం స్వామివారి పల్లకి సేవను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ అర్చకుడు సుదర్శన్ భట్టాచార్య ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు.శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆమె మాట్లాడుతూ..శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో,ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కాలం సునీత రవీందర్‌రెడ్డి,కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు పానుగోతు రాంలాల్,గంట్ల రంగారెడ్డి,గంట్ల మహిపాల్‌రెడ్డి,ఉల్లి శ్రీనివాసరావు,బోడ రూప్‌లాల్,బూరుగు దిలీప్ కుమార్,యాదవులు,ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు,స్థానిక నాయకులు,మహిళలు,యువత,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మైలార్ దేవుపల్లి,కిస్మత్ పూర్ లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం..



**రాజేంద్రనగర్/బండ్లగూడ,సెప్టెంబర్04(సూర్యరేఖ)** మైలార్ దేవ్ పల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు.ఈ సెక్షన్ పరిధిలో మైలార్ దేవ్ పల్లి గ్రామ ఫీడర్ పరిధిలో లైన్‌ను ఇంటర్‌లైనింగ్ చేయడం కోసం మధ్యాహ్నం 2గంటల నుండి 3గంటల వరకు మొఘల్ కాలనీ,మైలార్ దేవ్ పల్లి గ్రామం,ప్రగతి కాలనీ,బృహదావన్ కాలనీ,టాటానగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ఈ రాష్ట్రంలో దొంగల రాజ్యం నడుస్తోంది..

**హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం**

**అన్ని వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ ..**

**ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు..**

**దుర్గానగర్ చౌరస్తాలో బీఆర్ఎస్ వంటావార్పు..**


**రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి**





**రాజేంద్రనగర్,సెప్టెంబర్04(సూర్యరేఖ)**రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు గడుస్తున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హామీల వైఫల్యాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వృద్ధులు, వికలాంగులు, మహిళలతో కలిసి 'పోరుబాట' కార్యక్రమం నిర్వహించారు. దుర్గానగర్ చౌరస్తాలో చేపట్టిన వంటావార్పు కార్యక్రమానికి కార్తీక్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు..ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని,అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని కార్తీక్‌రెడ్డి విమర్శించారు.ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి ఆరోపించారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే వరకు బీఆర్ఎస్ ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తుందని కార్తీక్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందుకు తీసుకెళ్లడంతో పాటు, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాన్ని ప్రజలు ఇప్పటికే గుర్తించారని, రానున్న రోజుల్లో ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని కార్తీక్‌రెడ్డి అన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు గుమ్మడి కుమార్, డి.రమేష్ ముదిరాజ్, కొలన్ సుభాష్‌రెడ్డి, రాజేష్ యాదవ్, అప్పారెడ్డి, ముఖేష్, పుప్పాల లక్ష్మణ్, రాము గౌడ్, రాము యాదవ్, మల్లేశ్వ, ముక్రం ఖాన్, జహీరుద్దీన్, సదాల వెంకటరెడ్డి, ఆనంద్ రెడ్డి, శివ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈఓఎస్ శాటిలైట్ సక్సెస్



**హైదరాబాద్ :** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మరో విజయాన్ని అందుకుంది. రక్షణ, విపత్తు నిర్వహణ రరంగాల్లో అత్యంత కీలకమైన ఈఓఎస్-05 (జీశాట్ 1ఏ) శాటిలైట్‌ను విజయవంతంగా ప్రయోగించింది సత్తా చాటింది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం (షార్) రెండవ ప్రయోగ వేదిక నుంచి శుక్రవారం (సెప్టెంబర్ 4) తెల్లవారుజామున 2:55 గంటలకు జీఎస్ఎల్వీ-ఎఫ్17 వాహకనౌక నింగిలోకి దూసుకెళ్ళింది. సరిగ్గా 18 నిమిషాల వ్యవధిలో అంటే 3 గంటల 13 నిమిషాలకు 2,367 కేజీల బరువున్న జీశాట్ 1ఏ ఉపగ్రహాన్ని రాకెట్ అత్యంత కచ్చితత్వంతో సబ్-జియో సింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టింది. 51.7 మీటర్ల ఎత్తు, 420.5 టన్నుల బరువు కలిగిన ఈ రాకెట్‌తో చేపట్టిన ఇస్రో శాస్త్రవేత్తలు జీఎస్ఎల్వీ సిరీస్‌లో చేసిన 19వ ప్రయోగం ఇది అని తెలిపారు. ఈఓఎస్-05 ఉపగ్రహం భూస్థిర కక్ష్యలో ఉంటూనే మొత్తం దక్షిణాసియాను ఒకే ఫ్రేమ్‌లో, ప్రతి 10 నిమిషాలకు ఒకసారి భారత ఉపఖండాన్ని మొత్తం ఫొటో తీయగల సామర్థ్యాన్ని కలిగి ఉంది. సాధారణంగా సన్ సింక్రోనస్ ఆర్బిట్, లో ఎర్త్ ఆర్బిట్‌లో ఉండే ఉపగ్రహాలు ఒక ఏరియాను ఫొటో తీసేందుకు రోజుల నుంచి వారాలపాటు టైమ్ తీసుకుంటాయి. లేటెస్ట్ శాటిలైట్ మాత్రం నిమిషాల వ్యవధిలో అద్భుతమైన ఫొటోలు తీయగలదు. ఇందులో అమర్చిన ఎంఎక్స్-వీఎన్ఆర్ పేలోడ్ ఒక పిక్సెల్‌కు 42 మీటర్ల స్పేషియల్ రిజల్యూషన్‌ను అందిస్తుంది. భూస్థిర కక్ష్యలో ఇంతటి అత్యుత్తమ రిజల్యూషన్ కలిగిన కెమెరాను కలిగిన ప్రపంచంలోనే తొలి ఉపగ్రహంగా ఈఓఎస్ 05 శాటిలైట్ నిలిచింది. ప్రస్తుతం ఉన్న ఇస్రో సామర్థ్యం కంటే దీని పిక్సెల్ డెన్సిటీ 567 రెట్లు మెరుగ్గా ఉంటుంది. ఇస్రో చేసిన ఈ తాజా ప్రయోగం దేశ భద్రత, విపత్తుల నిర్వహణలో గేమ్ ఛేంజర్‌గా మారనుందని చెప్పవచ్చు. సరిహద్దుల్లో శత్రు దేశాల సైనిక స్థావరాలను అత్యంత సులువుగా పసిగట్టడంతో పాటు, వరదలు, తుపాన్లు, కార్చిచ్చుల వంటి విపత్తుల తీవ్రతను రియల్- టైమ్‌లో అంచనా వేయడానికి శాటిలైట్ తోడ్పడుతుంది. అలాగే పంటల ఆరోగ్యం, అటవీ ప్రాంతాలు, నీటి వనరులలో కాలుష్యం, ఖనిజ సంపద వివరాలను దీనిలోని హైపర్, మల్టీ స్పెక్ట్రల్ కెమెరాలు గుర్తించి వివరాలు అందిస్తాయని ఇస్రో శాస్త్రవేత్తలు చెబుతున్నారు.2021 ఆగస్టులో చేసినా ప్రయోగం సక్సెస్ కాలేదు. కానీ ఇస్రో శాస్త్రవేత్తలు పట్టు విడవకుండా ప్రయత్నించి విజయం సాధించి దేశం గర్వించేలా చేశారు. గతంలో జీఎస్ఎల్వీ-ఎఫ్10 వైఫల్యం వల్ల జీశాట్-1 శాటిలైట్ కక్ష్యను చేరుకోలేకపోయింది. ఇస్రో మరింత మెరుగైన టెక్నాలజీతో ఈఓఎస్-05ను ప్రయోగించి విజయాన్ని అందుకుని సత్తా చాటింది. కాగా, ఈ ప్రయోగం చేస్తున్న సమయానికి కుండపోత వర్షం కురుస్తోంది. అయినప్పటికీ లాంచ్ వ్యూ గ్యాలరీకి 1,500 మంది వరకు వచ్చిన సందర్శకులు వానలో తడుస్తూనే ఈ అద్భుత ఘట్టాన్ని తిలకించి ఇస్రో శాస్త్రవేత్తలను ఉత్సాహపరిచారు. దేశాన్ని గర్వించేలా చేసిన ప్రయోగాన్ని వీక్షిస్తూ చప్పట్లతో ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు.

## స్వదేశీ 'కామికేజ్'కు మరో బలం

**మ్యూనిషన్స్ ఇండియా?డ్రోగో ఏరోస్పేస్ మధ్య కీలక ఒప్పందం**

**లోయిటరింగ్ మ్యూనిషన్, యూఏవీ వ్యవస్థల అభివృద్ధికి ఎంవోయూవార్‌హెడ్ సాంకేతికతలో ఎంఐఎల్ నైపుణ్యం..**

**యూఏవీ రూపకల్పనలో డ్రోగో ఏరోస్పేస్ సామర్థ్యం**

**హైదరాబాద్ :** భారత రక్షణ రంగంలో స్వదేశీ సాంకేతికతకు మరింత ఊతమిచ్చే కీలక పరిణామం చోటుచేసుకుంది. రక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని డిఫెన్స్ పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్ (డీపీఎస్‌యూ) అయిన ×మ్యూనిషన్స్ ఇండియా లిమిటెడ్ (ఎంఐఎల్)×తో డ్రోగో ఏరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్ అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. దేశీయంగా అభివృద్ధి చేసే మానవరహిత వైమానిక వాహనాలు (యూఏవీలు), లోయిటరింగ్ మ్యూనిషన్ వ్యవస్థల రూపకల్పన, అభివృద్ధి, సమీకరణపై రెండు సంస్థలు ఇక నుంచి కలిసి పనిచేయనున్నాయి. ఈ ఒప్పందంపై డ్రోగో ఏరోస్పేస్ నుంచి డ్రోగో ఏరోస్పేస్ వ్యవస్థాపకుడు, సీఈఓ యశ్వంత్ బొంతు ,ఎం ఐ ఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కుమార్ వైభవ్ గౌర్ పూణే లో శుక్రవారం సంతకాలు చేశారు. రెండు సంస్థల నైపుణ్యాలు ఒక్కటిగా..ఈ భాగస్వామ్యంలో డ్రోగో ఏరోస్పేస్ యూఏవీ ప్లాట్‌ఫామ్ రూపకల్పన, అభివృద్ధి, తయారీతో పాటు సంబంధిత ఖాళీ పేలోడ్ హార్డ్‌వేర్ అభివృద్ధిపై ప్రధానంగా దృష్టి సారించనుంది. మరోవైపు ఎంఐఎల్ తనకు ఉన్న రక్షణ మందుగుండు సామగ్రి, వార్‌హెడ్ సాంకేతికతలోని నైపుణ్యాన్ని అందించనుంది.ఎంఐఎల్ భారత ప్రభుత్వ యాజమాన్యంలోని రక్షణ రంగ తయారీ సంస్థ. దీని ప్రధాన కార్యాలయం పూణేలో ఉంది. 2021 లో ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ బోర్డ్‌ను ఏడు వేర్వేరు ప్రభుత్వ రంగ సంస్థలుగా పునర్నిర్మించినపుడు దీన్ని స్థాపించారు. భారత సాయుధ దళాలు, విదేశీ మిలిటరీలు, దేశీయ పౌర అవసరాల కోసం ఇక్కడ మందుగుండు సామగ్రి, పేలుడు పదార్థాలు, రాకెట్లు, బాంబులను తయారు చేస్తారు. మ్యూనిషన్స్ డిజైన్, పేలుడు పదార్థ వ్యవస్థలు, పేలోడ్ ఫిల్లింగ్, ఫ్యూజింగ్, మాడ్యులర్ మ్యూనిషన్ అభివృద్ధి వంటి విభాగాల్లో ఎంఐఎల్ తన సాంకేతిక సామర్థ్యాన్ని ఒప్పందంలో భాగంగా వినియోగించనుంది.

## ప్రజలే తగిన గుణపాఠం చెపుతారు

**కరీంనగర్‌లో బీఆర్ఎస్ 'వంటా వార్పు' నిరసన..**

**మాజీ మంత్రి గంగుల కమలాకర్ ధ్వజం**

**కరీంనగర్ :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయినా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట శుక్రవారం 'వంటా వార్పు' నిరసన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు, గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ మహిళలకు రూ.2,500 ఆర్థిక సాయం, కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం, విద్యార్థినులకు ఉచిత స్కూటీలు వంటి హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. మహిళలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే వరకు మహిళల పక్షాన పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని, ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ పోరాటాలను మరింత ఉధృతం చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23,
Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713